# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, జూలై 12, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- IV నంబరు -- 3

శక సంవత్సరము - 1926, ఆషాఢం - 21

**MONDAY, THE 12th JULY, 2004**

**12 L.A. I (II) S. VOL-- IV No. - 3**

**21 - Ashada , 1926 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)
## ( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు పదిహేనవ రోజు )

# సోమవారము, జూలై 12, 2004

## సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**12-7-2004**

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. సభా సమక్షములో ఉంచబడిన పత్రములు
6. ప్రభుత్వ తీర్మానము

దక్షిణ మధ్య రైల్వే మరియు దక్షిణ రైల్వే మొదలైన రైల్వేకు సంబంధించిన వినియోగదారుల సంప్రదింపుల కమిటీల పునర్నిర్మాణము గురించి

7. ప్రకటన

దక్షిణ మధ్య రైల్వే మరియు దక్షిణ రైల్వే మరియు ఇతర రైల్వేకు సంబంధించిన వినియోగదారుల సంప్రదింపుల కమిటీల యొక్క ఎన్నికల కార్యక్రమము గురించి

8. 2004– 2005 సంవత్సరమునకు ఆదాయ, వ్యయ (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . XVIII (18) – గృహ నిర్మాణం
అభ్యర్థన నెం . XXII (22) – గిరిజన సంక్షేమం
అభ్యర్థన నెం . XXV (25) – మహిళా, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమం
అభ్యర్థన నెం . XXIV (24) – అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం
అభ్యర్థన నెం . XXI (21) – సాంఘిక సంక్షేమం
అభ్యర్థన నెం . XXIII (23) – వెనుకబడిన సంక్షేమం

( ప్రతిపాదించబడినవి)

9. డిమాండ్సుపై చర్చ

10. సభా కార్యక్రమము

----------

## సభా కార్యక్రమము

శ్రీ నోముల నర్సింహయ్య(నవక్రికల్): కోరం తక్కువగా ఉంది. మీరు డైరెక్షన్ ఇవ్వాలి.

శ్రీ పి. కేశవ్(ఉరవకొండ): స్పీకర్ సర్, ...

MR. SPEAKER : Let me first read out the adjournment motions. I have received notices for three adjournment motions.

1) First Adjournment Motion given notice of by Sri K. Balaram Murthy and others regarding " Alternate arrangements taken up by the Government to overcome the prevailing drought situation due to shortfall of rains."

2) Second Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and others regarding " innumerable hardships faced by farmers and forcing them to suicides due to enter of BT seeds through back door as there is no regulation of law for supply of seeds and also as it is under the purview of Central Government."

3) Third Adjournment Motion given notice of by Sri G, Kishan Reddy and others regarding " Agitation among farmers due to non-release of 20 TMC of water for Almatti dam without heeding to the State Government's request."

All the three notices have been Disallowed.

శ్రీ టి. దేవేందర్ గౌడ్(మేడ్చల్)ః డ్రౌట్ సిట్యుయేషన్ చాలా ఉంది. వేరే ఫార్మ్‌లో రమ్మంటే ఇచ్చాము. పోస్టింగ్ కాలేదు. ఇబ్బందిగా ఉంది. దయచేసి ఖచ్చితంగా ఎలవ్ చెయ్యండి.

MR. SPEAKER: You have many others options. Today discussion is there on Agricultural Demand. You can speak on that.

( ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ సిహెచ్. వెంకట రెడ్డి(ఇందుర్తి)ః ఒక్క డిమాండ్ కూడా చర్చకి రాలేదు.

మిస్టర్ స్పీకర్ః అందరూ సహకరిస్తే అవుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్యః వ్యవసాయ శాఖ మంత్రిగారు చెప్పాలి. మేము అడిగింది, దేవేందర్ గౌడ్‌గారు చెప్పిన దాని గురించి చెప్పాలి. రైతులకు సంబంధించి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నకిలీ విత్తనాలు అరికట్టే ప్రయత్నం చెయ్యాలి.

మిస్టర్ స్పీకర్ః ఈ రోజు అగ్రికల్చర్ డిమాండ్ ఉంది. We will take up.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః నేను సబ్జెక్ట్‌కు పోను. ఛైర్‌ను రిక్వెస్ట్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః రూల్స్, ప్రొసీజర్స్ ఉన్నాయి. ఇతర ఫార్మ్స్ ఉన్నాయి. ప్లీజ్ కూర్చోండి. క్వశ్చన్ అవర్ తీసుకుందాము. తప్పకుండా అగ్రికల్చర్ డిమాండ్ తీసుకునే ప్రయత్నం చేస్తాము. ఈ రోజు వ్యవసాయ శాఖ డిమాండ్ ఉంది. టేకప్ చేద్దాము.

శ్రీ నోముల నర్సింహయ్యః మినిస్టర్ గారు సైలెంట్ గా ఉండడం కాకుండా ఏదో ఒక మాట చెప్పాలి. చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ః ఆల్‌రెడీ నేను చెప్పాను. వ్యవసాయ శాఖ డిమాండ్ ఉంది. ఈ విషయాలన్నీ కవర్ చెయ్యవచ్చును. ప్లీజ్ కూర్చోండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః వారం రోజులవుతోంది. డిమాండ్స్ లేవు. చాలా సార్లు అడిగాము.

శ్రీ పి. కేశవ్: డ్రౌట్ మీద డిస్కషన్ సెపరేట్‌గా కావాలి. అగ్రికల్చర్ డిమాండ్‌లో కాదు.

( ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఈ రోజు బి.ఎ.సి ఉంది. మాట్లాడుకుందాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అరగంట చర్చకు ఇవ్వండి.

శ్రీ సిహెచ్. వెంకట రెడ్డి: అరగంట చాలు. ఎలవ్ చెయ్యండి.

మిస్టర్ స్పీకర్: ఈ రోజు బి.ఎ.సి పిలుస్తాను. మీరు రండి. ప్లీజ్ కూర్చోండి. క్వశ్చన్ అవర్ తీసుకుందాము.

(ఇంటరప్షన్)

డా. ఎన్. జనార్ధన రెడ్డి: మంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్: బి.ఎ.సి ఉంది. రమ్మనండి. We will sort out. ప్లీజ్.

శ్రీ పి. కేశవ్: గవర్నమెంట్ మీద చాలా రెస్పాన్సిబిలిటీ ఉంది. చాలా ముఖ్యమైన ఇష్యూ.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మీతో కోఆపరేట్ చేస్తాము. ప్లీజ్ ఎలవ్.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్‌కు పోదాము. బి.ఎ.సిలో మాట్లాడుకుందాము. Please take your seats.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: చెప్పడానికి కూడా అవకాశం ఇవ్వక పోతే ఎట్లా? సొల్యూషన్ చెబుతాము.

శ్రీ పి. కేశవ్: మొత్తం రాష్ట్రంలో కరవు ఉంది. ఈ శాసన సభ వైపు రైతాంగం చూస్తోంది. దయచేసి చర్చకు అనుమతించండి.

డా. ఎన్. జనార్ధన రెడ్డి: మంత్రిగారిని చెప్పమనండి. వారు రెడీగా ఉన్నారు చెప్పడానికి.

మిస్టర్ స్పీకర్: కూర్చోండి. ప్లీజ్.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: మేము ఏం చెప్పదలుచుకున్నామో ప్రజలకు ఎట్లా తెలియాలి? He has to answer to the State not to me.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, అపోజిషన్ పార్టీస్ అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చాయి. ప్రభుత్వానికి దాని గురించి కన్‌సర్న్ ఉంది. కాకపోతే ఈ రోజు డిమాండ్ ఉంది. ఖచ్చితంగా తీసుకుంటామని చెప్పారు.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఒకసారి తమరు రూలింగ్ ఇచ్చిన తరువాత, మళ్లీ మళ్లీ అడగడం ఏమిటి? ఇప్పటికే పది నిమిషాలయింది. ముఖ్యమైన ప్రశ్నలున్నాయి.

ఉ.8.40

అవన్నీ కూడా ప్రజా సమస్యలకు సంబంధించినవి. ఈ రోజు డిమాండ్స్ మీద చర్చ జరుగుతుంది. దానికి సరైనటువంటి సమాధానం చెప్పవలసి ఉంది. ఈ రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం ఏ విధంగా చర్యలు తీసుకోబోతున్నదో ఖచ్చితంగా మేము డిమాండ్స్ మీద సమాధానం ఇస్తాము.

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ పి. కేశవ్ : మినిస్టర్‌గారు కూడా concern గా ఉన్నారంటున్నారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, ఈ రోజున రాష్ట్రంలో అతి కీలకమైన సమస్య ఉంది. 18 జిల్లాల్లో సరిగా వర్షాలు పడకపోవడం, విత్తనాలు సరిగా వేయలేని పరిస్థితి ఉంది. కృష్ణా డెల్టాలో చుక్క నీరు లేదు. మిగతా ప్రాంతాల్లో కూడా అదే విధంగా ఉంది. దీని మీద చర్చించుకోవలసిన అవసరం ఉంది . ఈ విషయంలో ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది, ఏ విధమైన ఆల్టర్‌నేటివ్ ప్రోగ్రామ్ తయారుచేస్తున్నది అనే విషయాల మీద ఇంతవరకు స్పష్టత లేదు ప్రభుత్వానికి. నేను రిక్వెస్టు చేస్తున్నాను--దీనిపైన మీరు ఖచ్చితంగా డిస్‌కషన్‌కు అలౌ చేయండి. Kindly allow us. మీరు డిమాండ్స్ వస్తున్నాయంటున్నారు. అగ్రికల్చర్ డిమాండ్‌లో అనేక సబ్జెక్టులున్నాయి. ఇంతవరకు ఒక్క డిమాండ్‌ను కూడా తీసుకోలేకపోతున్నాము for various reasons. డిమాండ్స్ మీద చెపుతామంటున్నారు. ఈ రోజున మాకు స్పెసిఫిక్‌గా సమాధానం రావాలి. Let the Government answer it. ఈ రోజున రాష్ట్రంలో ఉన్న కరవు పరిస్థితిని ఏ విధంగా ప్రభుత్వం ఎదుర్కొనబోతున్నది, విత్తనాలను ఏ విధంగా సరఫరా చేయబోతున్నది, కంటింజెన్స్ ప్లాన్ ఏమైనా తయారుచేశారా అనే విషయాలన్నీ మీరు చెప్పాలి. ఆల్మట్టి నుండి నీటిని విడుదల చేయిస్తామని చెప్పారు. ఇంతవరకు అక్కడి నుండి చుక్క నీరు రాలేదు. దాని పరిస్థితి ఏమిటి? ఈ రోజున అగ్రికల్చర్ యాక్టివిటీస్ గురించి రైతులు చాలా ఆందోళనగా ఉన్నారు. ఒక వైపు విత్తనాలు దొరక్క, మరొక వైపు ఋణాలు దొరక్క రైతాంగం చాలా ఆందోళనగా ఉంది. డిమాండ్స్ సందర్భంగా జవాబు ఇస్తామని మీరు క్యాజువల్‌గా తీసుకోవద్దు. దయచేసి ఈ రోజు half-an-hour డిస్‌కషన్ పెట్టండి. దానిపైన మేము మాట్లాడుతాం .

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితి ఉందన్న విషయం వాస్తవము. దాని వల్ల అనేక ఇబ్బందులు ఉన్న మాట వాస్తవము. రెండవ అంశం ఏమిటంటే, రైతులు ఆత్మహత్య చేసుకోవడానికి ప్రధాన కారణం కల్తీ విత్తనాలు. ఆ విత్తనాలు మొలకెత్తలేదు. కాబట్టి రైతులు మళ్లీ విత్తనాలు కావాలంటున్నారు. మంత్రిగారు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. అనేక కారణాల వల్ల డిమాండ్స్ చర్చకు రావడం లేదు. విత్తనాలకు సంబంధించి బోల్‌గార్డ్ విత్తనాలు నిషేధించాలని పార్లమెంట్‌తో సహా, మన రాష్ట్ర శాసనసభ కూడా తీర్మానం పాస్ చేసింది, ఒక డైరక్షన్ ఉంది. అట్లా రాకుండా ఉండటానికి ఇందులో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యొక్కఅంశం కూడా ఇమిడి ఉంది కాబట్టి మనం దానిని లిబరలైజ్ చేసి, స్టేట్ గవర్నమెంట్ అప్రాప్రియేట్ బిల్లును ప్రవేశపెట్టవలసిన అవసరం ఉంది. కాబట్టి ఇవన్నీ డిస్కస్ చేసుకోవలసి ఉంది. డిమాండ్స్‌తో దీనికి న్యాయం జరగదు. half-an-hour డిస్‌కషన్ పెట్టండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, మన రాష్ట్ర ప్రభుత్వం ఆల్మట్టి నుండి 20 టి.ఎం .సి.ల నీటిని విడుదల చేయమని కర్ణాటక ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఆల్మట్టి నుండి ఆ విధంగా విడుదలయ్యే నీటిని కృష్ణా డెల్టాకు ఇస్తామన్నారు. ఈనాడు కృష్ణా డెలా రైతాంగం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఈనాడు కనీసం పది, పన్నెండు జిల్లాల్లో తీవ్ర కరవు నెలకొని ఉంది. కాబట్టి ఈ విషయం మీద ప్రభుత్వం క్లారిఫికేషన్ ఇవ్వవలసిన అవసరం ఉంది.

స్పీకర్ : I have called for BAC meeting. ఇప్పుడు మెంబర్స్ ఏవయితే చెప్పారో, we will sort it out in that meeting.

డా.ఎన్. జనార్దన రెడ్డి : బి.ఎ.సి.లో ఈ రోజున ఈ ఇష్యూ చర్చకు వచ్చేటట్లు చేయండి సార్.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టులు

ప్రశ్న నెం. 121(293)

సర్వశ్రీ డి. శ్రీధర్‌బాబు(మథని), గాదె వెంకటరెడ్డి (బాపట్ల), ఎన్.వరదరాజులు రెడ్డి(ప్రొద్దుటూరు),బి.నారాయణరెడ్డి (అనంతపూర్) – గౌ. ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) అనంతపురం, కడప, గుంటూరు, కరీంనగర్ జిల్లాల్లో బిందు సేద్య ప్రాజెక్టులను చేపట్టిన విషయం వాస్తవమేనా?
ఆ)అయితే, ప్రభుత్వం, నాబార్డు కేటాయించిన మొత్తాలతో పాటు వాటి వివరాలేమిటి?

**ముఖ్యమంత్రి తరపున వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎన్.రఘువీరారెడ్డి):**

అ) అవునండీ. అనంతపురం, కడప, గుంటూరు, కరీంనగర్ జిల్లాలతోపాటు రాష్ట్రమంతటా ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సాగునీటి ప్రాజెక్టును అమలుపరచడం జరుగుతున్నది.

ఆ) (రూ. కోట్లలో )

| వరుస సంఖ్య | జిల్లా | నాబార్డు ఆమోదించిన ప్రాజెక్టు నివేదిక ప్రకారం సబ్సిడీ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నాబార్డు ఋణం | ప్రభుత్వం కేటాయించిన మొత్తం 2003-04 | 2004-05 |
|---|---|---|---|---|
| 1. | అనంతపురం | 70.59 | 6.00 | 32.26 |
| 2. | కడప | 23.67 | 1.75 | 12.31 |
| 3. | గుంటూరు | 17.53 | 1.50 | 4.69 |
| 4. | కరీంనగరు | 12.05 | 2.00 | 5.86 |

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, ప్రభుత్వం పూర్తి స్థాయిలో మైక్రో ఇరిగేషన్ చేపట్టాలనే సంకల్పంతో 5 లక్షల హెక్టార్లను డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సాగు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. మరి ఇప్పుడు ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కూడా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైన నిర్ణయమని చాలా మంది రైతులు, రైతు సంఘాలు హర్షిస్తున్నాయి. అయితే మంత్రిగారు చెప్పిన సమాధానంలో కొన్నింటికి క్లారిఫికేషన్స్ కూడా రావలసిన అవసరం ఉంది. ఈ అయిదు లక్షల హెక్టార్ల కొరకు మీరు మైక్రో ఇరిగేషన్ ప్లాన్ సంకల్పించారు. అయితే దీనికి గాను ప్రభుత్వ పరంగా మార్కెటింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయవలసిన అవసరం ఉంది. ఇంత పెద్ద స్థాయిలో ప్రాజెక్టును సంకల్పం చేసి, సబ్సిడీలు కూడా ఇస్తామని ప్రభుత్వం ముందుకు వచ్చిన సందర్భంలో మార్కెటింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మీరు ప్రజల ముందు పెట్టాలని కోరుతున్నాను. అదే విధంగా ఇన్‌పుట్స్ అగ్రికల్చర్ ప్రొడ్యూస్ చేసే విధంగా రైతుల ముందు ఏ విధంగా పెడతారు? మైక్రో ఇరిగేషన్ ప్లాన్‌లో డ్రిప్ ఇరిగేషన్ కంపెనీలకు పెద్ద పీట వేయడం జరిగింది. గవర్నమెంట్ ఏ క్రైటేరియా అడాప్ట్ చేసింది ఈ డ్రిప్ ఇరిగేషన్ కంపెనీలను సెలక్టు చేసేందుకు? ఎందుకు అడుగుతున్నాను అంటే రేపొద్దున పొరపాట్లు చేసినా కాని, డ్రిప్ ఇరిగేషన్ కంపెనీలు కంట్రాక్టు తీసుకున్న తరువాత రైతులను విస్మరిస్తే, డిఫాల్ట్ చేస్తే, అగ్రిమెంట్ ప్రకారం వారి మీద చర్యలు తీసుకోవడం, లేని పక్షంలో రైతాంగానికి ప్రభుత్వం ఏ విధమైన సౌకర్యం కల్పిస్తుంది?

అధ్యక్షా, ఈనాడు మన రాష్ట్రంలో కాని, దేశంలో గాని రైతులు వరి పంటలకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నారు. కాబట్టి మనం రీసెర్చ్ ప్రోగ్రామ్స్ చేసి, వరిని కూడా ఈ డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పండించేందుకు ప్రయత్నాలు చేస్తారా? అదే పరంగా, ఇంకొక విషయం ప్రస్తావిస్తున్నాను. ఫ్లడ్ ఇరిగేషన్ ద్వారానూ, డ్రిప్ ఇరిగేషన్ ద్వారానూ పంటలు పండించి, వాటి యొక్క ఉత్పత్తులను కంపేర్ చేస్తూ, స్టాటిస్టిక్స్ రిపోర్టులను రైతుల ముందు పెట్టినట్లయితే వారిని కన్విన్స్ చేయడానికి అవకాశం ఉంటుంది. అదే విధంగా ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ వంటి ఇన్‌పుట్స్‌ను రైతులకు పూర్తి స్థాయిలో రైతుల పరంగా లభ్యమయ్యేటట్లు సంబంధిత అగ్రికల్చర్ డిపార్టుమెంట్‌కో, హార్టికల్చర్ డిపార్టుమెంట్‌కో బాధ్యతలు అప్పగించే ప్రయత్నం ఏదైనా చేస్తున్నారా?

అదే విధంగా ఈనాడు చాలా ముఖ్యమైన విషయం ఏమిటంటే, గత ప్రభుత్వం కూడా ఈ డ్రిప్ ఇరిగేషన్ పరంగా సంకల్పం చేసిన ప్రాజెక్టులున్నాయి. అయితే ఇందులో రైతులు ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య ఏమిటంటే, బ్యాంకులు 50 శాతం ఋణం ఇవ్వాలి. అయితే బ్యాంకర్స్ అందుకు ముందుకు రాకపోవడం వల్ల రైతులు టెక్నికల్‌గా చాలా ఇబ్బందులు పడుతున్నారు. చిన్న, సన్నకారు రైతులను దృష్టిలో పెట్టుకుని బ్యాంకర్ల పరంగానూ, ప్రభుత్వ పరంగానూ కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రిగారు చెప్పారు. ఈనాడు ప్రభుత్వం 316 కోట్ల రూ.లకు సబ్సిడీ ఇన్‌క్రీజ్ చేస్తున్నది. Quantity of increased subsidy గురించి మంత్రిగారుచెప్పారు. అదే పరంగా గత ప్రభుత్వం ఇంటర్‌డ్యూస్ చేసిన ఎం.ఎన్.పి. ప్రోగ్రామ్‌లో స్ట్రక్చరల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి.
ఉ. 8.50

ఏవైతే స్ట్రక్చరల్ ప్రాబ్లెమ్సు ఉన్నాయో వాటిని అధిగమించి, 5 లక్షల హెక్టార్సుని పూర్తి స్థాయిలో ప్రభుత్వం సక్సెస్‌ఫుల్‌గా ముందుకు తీసుకుపోయిన పరిస్థితిలో మార్కెటింగ్ స్ట్రక్చరల్ విషయంలో గాని, ఖచ్చితంగా ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లమని కోరుతున్నాను. కరీం నగరు జిల్లాలో చాలా వరకు బ్యాంకర్సు పరంగా చూస్తే, లీడ్‌బ్యాంకు మేనేజరుతో చాలా డిస్కస్ చేయడం జరిగింది. అయినప్పటికి ముందుకు పోనీయకుండా ప్రాజెక్టు పరంగా ఇబ్బంది పడుతున్నాము. దీనిని గురించి మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకట రెడ్డి : అధ్యక్షా, ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్కీము. 90 శాతం డ్రిప్ ఇరిగేషనుకి సబ్సిడీ ఇచ్చేవారు. తర్వాత క్రమేణా దాదాపు 50 శాతానికి రెడ్యూస్ చేశారు. ఎలక్షన్ మేనిఫెస్టోలో 90 శాతానికి పెంచుతామని వాగ్దానం చేశాము. దీనిని అమలు చేయడానికి ప్రయత్నం చేస్తారా? ఎప్పటి నుంచి చేస్తారు?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీధరబాబు గారు చెప్పినట్లు ఇది ఒరిజినల్‌గా 2.47 లక్షల హెక్టార్లకు ప్లాను చేయబడింది. వారు స్పెసిఫిక్‌గా రెండు, మూడు విషయాలు అడిగేరు.

ఈ డ్రిప్ ఇరిగేషను ఎక్విప్‌మెంటు మాన్యుఫేక్చరింగ్ మరియు సప్లయి చేసే వాళ్ల మీద బాధ్యత లేదని అన్నారు. ప్రస్తుతానికి వాళ్లకి 10 శాతం ఎడ్వాన్సు ఇవ్వాలి. 85 శాతం ఇన్‌స్టలేషను చేశాక ఇవ్వాలి. వారు మెయిన్‌టెయిన్ చేస్తూవుండగా రెండు సంవత్సరాల తర్వాత మరో 5 శాతం వారికి ఇవ్వాలని ఉంది. మళ్లీ పునరాలోచన చేస్తున్నాము. కంపెనీలు ఇంకా బాధ్యత వహించేలా చేయడానికి రైతులను దృష్టిలో పెట్టుకుని, వారి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పునరాలోచన చేయాలి.

అదే విధంగా నీరు ఎంత వరకూ సేవ్ అవుతుందని స్టాటిస్టిక్సు అడిగేరు. స్టాటిస్టిక్సు ఇప్పటికైతే ఈ టెక్నాలజీని ఉపయోగించుకుని, 70 శాతం వాటర్ని మనం సేవ్ చేయవచ్చు.

బ్యాంకర్సు విషయం అడిగేరు. ఇది వాస్తవమే. గతంలోనే ప్రభుత్వం రూ.50 వేల వరకూ సీలింగు పెట్టడం జరిగింది. అది కాకుండా రూ.50 వేల వరకూ ఏ విధమైన గ్యారంటీ అడగాల్సిన అవసరం లేకుండా చూడమని బ్యాంకర్సుకి చెప్పడం జరిగింది. అయినా వాళ్లు సతాయిస్తున్నారు. ఇంకా పకడ్బందీగా చేయాల్సిన అవసరం ఉంది.

ప్యాడీ గురించి, దానికి డ్రిప్ ఇరిగేషను గురించి అడిగేరు. మెయిన్‌గా ప్రాజెక్టు ఇంప్లిమెంటేషను చేసిన ఉద్దేశం సహజమైన పంటలు కాకుండా తోటల పెంపకానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని. మొదటి దశగా ఈ తోటల పెంపకానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని. ఇప్పటికైతే మా వద్ద ఉన్న రిపోర్ట్సు ప్రకారం ఒరిజినల్ ప్రాజెక్టులో 85 శాతం డ్రిప్ ఇరిగేషను తోటలు పెంపకానికి, మరో 15 శాతం స్ప్రింక్లర్స్ ఇతర క్రాప్సుకి అని ఉంది. కాని ఇంప్లిమెంటేషనులో తద్విరుద్ధంగా జరిగింది. 42 వేల హెక్టార్సులో ఇంతవరకూ ఇంప్లిమెంటేషను జరిగితే అందులో 36 వేల హెక్టార్సులో కేవలం స్ప్రింక్లర్స్‌కి పోయింది. కేవలం 6 వేల హెక్టార్సులో మాత్రమే డ్రిప్‌కి పోయింది. దీనిలో ఏదైతే భావన, స్పిరిట్ ఉందో అది డీవియేట్ అయింది. అందువల్ల ఎక్కువగా డ్రిప్ ఇరిగేషను ద్వారా తోటల పెంపకానికి ఇవ్వాలని, దీర్ఘ కాలికంగా ఇవ్వాలని ప్రభుత్వ ఆలోచన. మొత్తం రీస్ట్రక్చరు చేయడానికి అధికారులకు అప్పుడే ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అధికారులు వర్కవుట్ చేస్తున్నారు.

గౌరవ సభ్యులు గాదె వెంకట రెడ్డి గారు 90 శాతం సబ్సిడీ ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. దీనిని గురించి, ప్రభుత్వం నుంచి సమాధానం ఇవ్వాలని అన్నారు. 90 శాతం సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయం. మరి ఎక్కడ ఇవ్వాలి, ఏ పంటలకు ఇవ్వాలని అనేది రీస్ట్రక్చరింగ్‌లో వర్కవుట్ చేస్తుంది. Shortly we wil come out with a policy.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, చాలా ముఖ్యమైన సబ్జెక్ట్ ఇది. ఈ రోజు ప్రభుత్వం నుంచి ముందు మాట్లాడిన దానికి, ఇప్పుడు మాట్లాడిన దానికి చూస్తే, ప్రభుత్వం కొంచెం డోలాయమాన పరిస్థితిలో ఉన్నట్టుంది. 90 శాతం సబ్సిడీ రాష్ట్రం అంతటా ఇస్తామని స్పష్టంగా ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. ఇప్పుడు లేటెస్టుగా ఒక జీవో ఇష్యూ అయిందని అంటున్నారు. కేవలం వర్షాభావ ప్రాంతాలకు మాత్రమే దీనిని వర్తింప జేస్తామంటున్నారు. ఇది వాస్తవమా? అట్లా అయితే కేవలం 7 జిల్లాలకు మాత్రమే వస్తాయి.

రెండవది, ఏ పంటలకు ఇస్తారని అంటే, ఈ మధ్య బయో డీజిల్ ఏదైతే ప్రవేశపెడుతున్నారో కేవలం దానికి మాత్రమే ఇస్తామని ఒక భావన పోయింది. కేవలం వాటికి మాత్రమే పరిమితం చేస్తారా? అన్ని పండ్ల తోటల పెంపకానికి పరిమితం చేస్తారా?

అధ్యక్షా, లక్షలాది దరఖాస్తులు వచ్చాయి. ఒక వైపు యంత్రాంగం ఆగిపోయి ఎక్కడా క్లియర్ కాలేదని, జిల్లాలో ఉన్న ప్రతి శాసన సభ్యునికి తెలుసు. ఎప్పుడు పూర్తి చేస్తారు? ఒకవైపు రూ.279 కోట్లు నాబార్డు ఈ పథకానికి కేటాయించింది. దీనిలో రూ.29 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. రూ.229 కోట్లు వృధాగా పడి ఉందని అంటే ప్రభుత్వం చెబుతున్న మాటలకు, ఆచరణకు తేడా ఉంది. వీటిని ఎప్పటిలోగా ఖర్చు చేస్తారు? ఎన్ని కంపెనీలు ఈ పథకం అమలు చేయడానికి ముందుకు వచ్చాయి? మంత్రి గారిని అడిగితే, స్ప్రింక్లర్‌కు ఇవ్వడం తప్పు అనే భావన ఉందని చెప్పారు. మంత్రి గారు దయచేసి చెప్పాలి. అనంతపురం వంటి వర్షాభావ పరిస్థితులలో డ్రిప్‌కి ఎంత ప్రాముఖ్యత ఉందో స్ప్రింక్లర్‌కు కూడా అంతే ప్రాముఖ్యం ఉంది. అందువల్ల స్ప్రింక్లర్‌కి ఎక్కువ మొత్తం కేటాయిస్తున్నారా అని అడుగుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, మంత్రి గారిని ఒక్క క్లారిఫికేషన్ అడుగుతున్నాను. డ్రిప్‌కి సంబంధించి కృష్ణా జిల్లా, గుంటూరు జిల్లా డెల్టాలకు సంబంధించిన మండలాలను తీసుకున్నారు. నా నియోజకవర్గానికి సంబంధించి ఒక రిప్రజెంటేషను ఇచ్చాను. వేమరపల్లి మండలంలో 3 గ్రామాలు మొత్తం మెట్ట మీద ఉన్నాయి. ఇవి ఎప్పటికీ కరువుతో అల్లాడిపోతున్నాయి. వాటిని కరువులో చేర్చలేదు. పర్టిక్యులర్‌గా ఈ స్కీము కింద చేర్చలేదు. దీనికి సంబంధించి ఏ ప్రాతిపదిక మీద చేశారు? వర్షాలు బాగా వచ్చే డెల్టాలో అన్ని మండలాలను డ్రిప్ కోసం పరిగణన లోకి తీసుకుని, ఈ మండలాలను ఒమిట్ చేయడానికి అధికారులు ఏ ప్రాతిపదిక మీద తీసుకున్నారు?

ఇప్పటికైనా బ్యాంకులు హర్డిల్స్ పెడుతున్నారని మంత్రి గారు ఒప్పుకున్నారు. సంతోషం. ఎన్ని రోజులలో ఈ కాగితాల మీద ఉన్న వాటిని అమలు చేస్తారు?

శ్రీమతి కె. ప్రభావతమ్మ (రాజంపేట): అధ్యక్షా, ఈ డ్రిప్ ఇరిగేషను జీవో రాలేదని కింద ఆందోళనగా ఉంది. అది త్వరగా ఇప్పించండి. రెండవ విషయం, కడప జిల్లాకు ఏదైతే వాళ్లు ఇచ్చామని చెబుతున్నారో ఆ ఎమౌంటు చాలకపోవచ్చు. ఇప్పటికే అరటి, నిమ్మ, బొప్పాయి వంటి వాటికి రైతులు డ్రిప్ వేసుకుంటున్నారు. ఇంకా చాలా మంది వేసుకుంటున్నారు. అందుకని దానిని ఇంకా పెంచాల్సిన అవసరం ఉంది. అలాగే, మీరు చెప్పిన కంపెనీ కాక బయట నుంచి రైతు ఇంకో మేలైన సామగ్రితో ఇంప్లిమెంటు చేసుకుంటే మీరు కన్సిడర్ చేస్తారా?

ఉ 9 . 00

శ్రీ బి నారాయణ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా వాటర్ సేవింగ్స్, 70 శాతం వరకు వస్తుందని అంటున్నారు . ముఖ్యంగా మహబూబ్ నగర్, అనంతపూర్ లాంటి వర్షపాతం తక్కువగా ఉన్న జిల్లాలలో 90 శాతం సబ్సిడీ ఇచ్చి ఏదైతే ఇరిగేషన్ డెవలప్ చేయడానికి ప్రభుత్వం సహకరిస్తున్నదో, వాటిపై రైతు, ఈ రోజు, పోయిన సంవత్సరం ఉన్న పరిస్థితులను ఆలోచన చేస్తే 7 కంపెనీలనే సెలక్ట్ చేశారని తెలుస్తున్నది . ఈ రోజు వాటర్ లేనందువలన రైతుకు కూడా టెక్నికల్‌గా బాగా నాలెడ్జి ఉంది . ప్రతి రైతు ఏ కంపెనీ ద్వారా తీసుకోవాలని తెలుసుకుని వేసుకోడానికి ప్రయత్నం చేస్తున్నాడు . ప్రస్తుతం ఉన్న 85 శాతం, అంతకుముందు ఇచ్చిన 10 శాతం కలుపుకుని ఇంకా మిగిలిన 5 శాతంతో కంపెనిలు మెయిన్‌టెయిన్ చేసే పరిస్థితి లేదు . దయచేసి నేను ప్రభుత్వాన్ని కోరేది రైతుకు తెలిసిన ఏ కంపెనీ అయితే బాగా యుటిలైజ్ అవుతుందో, ఏ కంపెని పైప్ అయితే బాగుందో తెలిసిన రైతులు ఉన్నారు . డ్రిప్ వేసుకున్నప్పుడు పేమెంట్ బ్యాంకుల ద్వారా కంపెనీకి ఇవ్వకుండా నేరుగా రైతుకే పేమెంట్ ఇవ్వండి . నేరుగా బ్యాంకులకు, కంపెనీలకు ఇచ్చే విధానం ఆపేయాలి . మీరు

ఇచ్చే సబ్సిడీ ఏ విధంగా చేసుకున్నా పేమెంట్ మాత్రం నేరుగా రైతుకే ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది . రైతుకు ఉన్న పరిస్థితిలో కంపెని సెలక్ట్ చేసే పరిస్థితి వద్దు . మండలానికి రెండు మూడు సెలక్ట్ చేస్తున్నారు . అందువలన రైతు ఇన్‌విటబుల్‌గా ఆ రెండు మూడు మాత్రమే సెలక్ట్ చేసుకోవలసి వస్తుంది . కాబట్టి ఈపరిస్థితి కలుగజేయవద్దు . దీనివలన రైతు తన అనుభవానికి తోచిన విధంగా ఉన్న పరిస్థితిలో సక్రమంగా చేసుకోడానికి వీలుంటుంది . దానికి నేరుగా రైతుకు పేమెంట్ ఇచ్చే పరిస్థితి కలుగజేసేదానికి ప్రయత్నం చేయాలి .

శ్రీ ఎన్ కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు): అధ్యక్షా, చిత్తూరు జిల్లాకు ఈ సబ్సిడీ వర్తిస్తుందా ? చిత్తూరు జిల్లా అంటే కుప్పం నియోజకవర్గం ఒక్కటే కాదు . 61 మండలాల్లోని ఏ ఒక్క గ్రామానికైనా మీరు సబ్సిడీ ఇచ్చారా ? రీ స్ట్రక్చర్ జరుగుతుంది అంటున్నారు కాబట్టి ఒక సూచన చేస్తున్నాను . బ్యాంకర్స్ వారి వద్ద లోన్ తీసుకునేప్పుడు బ్యాకెన్ సిస్టం అమలుచేస్తున్నారు . అంటే రు 50 వేలు ఖర్చయితే ఒక లక్ష కు గ్యారంటీ తీసుకుంటున్నారు . దీనివలన రైతు డెత్‌ట్రాప్‌లోకి ఈ బ్యాంకర్లు తీసుకుని పోతున్నారు . పది శాతం సబ్సిడీ కాక మీరు ఇస్తున్నది ఇదివరకే కన్‌ఫైన్ చేసేవిధంగా బ్యాంకరు చేస్తారు . కన్సల్టెన్సీ చార్జెస్ క్రింద ఎంత పే చేస్తున్నారు . ఈ చార్జీలు రైతు నెత్తిన రుద్దేదానికి ప్రభుత్వం చూస్తున్నదా ? కంపెనీలు పూర్తిగా ఫ్రీ కన్సల్టెన్సీ ఇస్తే ప్రభుత్వానికి గానీ, రైతులకు గానీమేలు చేసేదానికి ఎటువంటి చర్యలు తీసుకున్నారు ?

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): స్పీకర్ సర్, కరీంనగర్ జిల్లాకు రు 12 కోట్లు మాత్రమే ఇచ్చారు .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : అధ్యక్షా, కేశవ్‌గారు, నోముల నర్సింహయ్యగారు, ప్రభావతమ్మగారు, కిరణ్‌కుమార్ రెడ్డిగారు, .....రాములుగారు ఇంకా చెప్పబోతున్నారు . ఇందాక కేశవ్‌గారు ఒక పర్టినెంట్ క్వశ్చన్ అడిగారు . ఎన్నికల ముందు 90 శాతం అన్నారు, ఆ మాట మారుస్తున్నారు అన్నారు . గౌరవసభ్యులు అర్థం చేసుకోవలసింది దీని స్పిరిట్ ఏమిటంటే, ఎక్కడయితే గ్రౌండ్‌వాటర్ బాగా అడుగంటి పోతుందో, ఎక్కడయితే, నీళ్లకు అభావం ఉందో అక్కడ ప్రయారిటీ ఇవ్వాలనేది ప్రభుత్వం ఆలోచన . బాగా నీరు, నది నీరు ఉన్నచోట ఎప్పటికప్పుడు దాని గురించి ఆలోచించుతూ, ఇప్పుడే ఇంప్లిమెంట్ చేయాల్సినంత ప్రాధాన్యత కాదు అనేది ప్రభుత్వ ఆలోచన . రెండవది రు 279 కోట్లు శాంక్షన్ వస్తే కేవలం రు 29 కోట్లకు మాత్రమే ఖర్చుచేశారు అన్నారు . ఇది రు 50 కోట్లు ఇంతవరకు ఖర్చుచేయడం జరిగింది . ఇది ఇంప్లిమెంట్ చేయడం ప్రారంభించింది నవంబరులో మాత్రమే . ఎన్నికల తరువాత దీని రీ స్ట్రక్చర్ కోసం 45, 40 రోజులుగా అధికారులతో మాట్లాడుతున్నాము, అనేక సూచనలు, సలహాలు మీరు ఇప్పుడు ఇస్తున్నారు . ఇవన్నీ కో ఆర్డినేట్ చేసుకోవడం జరుగుతుంది . నోముల నర్సింహయ్యగారు కొన్ని మండలాల్లో లేవు, మీ సమాధానం ఏమిటి అన్నారు . ఒరిజినల్‌గా ఇది ఫార్ములేట్ చేసేప్పుడు 879 మండలాలను ఈ పరిధిలోకి తీసుకున్నారు . ఇప్పుడు దీనిని 916 మండలాల్లో ఇంప్లిమెంట్ చేయాలనే ఆలోచనతో ఉన్నాము . ప్రభావతమ్మగారు ఈ జివో వలన ఆలస్యం అవుతున్నది, దానివలన రైతులలో ఉత్కంఠ పెరుగుతోంది అంటున్నారు . రైతులకు అనుకూలమైన పాలసీ తేవాలనే ఉద్దేశ్యంతో , దీనికి ఇంప్లిమెంటేషన్ సమస్య ఉండవద్దని ఆలోచన చేస్తున్నాము . వీలయినంత త్వరగా ఒక విధానంతో ఇది ఇంప్లిమెంట్ చేస్తాము . ఎక్కువ మొత్తం జిల్లాలకు కావాలని అన్నారు . ఖచ్చితంగా వర్షాభావ ప్రాంతాలలో దీనిని వీలున్నంత ఎక్కువగా ఇంప్లిమెంట్ చేయడానికి చర్యలు తీసుకుంటాము . నారాయణ రెడ్డిగారు మాట్లాడుతూ, చాలా కంపెనీలు ఉండగా కేవలం 7 కంపెనీలకే ఎందుకు కన్‌ఫైన్ చేస్తున్నారు అని అడిగారు . వాస్తవమే, 36 కంపెనీలు ఈ మ్యాన్యుఫ్యాక్చర్ చేసేవారు ఉన్నారు . 7 కంపెనీలు పెట్టడానికి కారణం ఏమిటంటే ఇందులో ఆన్‌లైన్, ఇన్ లైన్ అని రెండు రకాలు ఉన్నాయి . ఇన్‌లైన్ చేసేవి 7 మన ఆంధ్ర రాష్ట్రంలో వున్నాయి . మిగిలినవి వివిధ భాగాలలో వున్నాయి . మేము దీనిని లోతుగా పరిశీలించిన తరువాత ఇన్‌లైన్ 6000 హెక్టార్లలో చేయవలసి ఉండగా కేవలం 15 శాతం అంటే 900 హెక్టార్లలో అమర్చారు . 5100 హెక్టార్లలో ఆన్‌లైన్ అమర్చారు . రైతులలో ఆన్‌లైన్ కావాలని ఉన్నట్లు ఉంది. దానికి, దీనికి ధరలో 30, 40 శాతం వరకు తేడా ఉంది . దీనిని పునరాలోచించి, ఆన్‌లైన్

రైతులకు ఎక్కువ లాభసాటి అనుకుంటే మిగిలిన తయారు చేసే కంపెనీలను ఎంకరేజ్ చేయడానికి చర్యలు తీసుకుంటాము . ఈ మండలంలో ఈ కంపెనీ ద్వారానే కొనాలని నిర్దేశించవద్దు, ఆ అవకాశం, ఆప్షన్ రైతులకు వదలడం మంచిదని సలహా ఇచ్చారు . తప్పకుండా అటువైపు ఆలోచన చేస్తాము . పేమెంట్ నేరుగా కంపెనీలకు ఇవ్వకుండా, రైతుకు ఇవ్వండి అన్నారు . ఇది కూడా చాలా సూచనలు వచ్చాయి . రీ స్ట్రక్చర్ చేసేప్పుడు ఇవన్నీ ఆలోచన చేస్తాము . కిరణ్‌కుమార్ రెడ్డిగారు చిత్తూరు జిల్లాకు ఎంత ఖర్చుపెట్టారు అని అడిగారు . చిత్తూరు జిల్లాకు సంబంధించి రు 5కోట్ల 50 లక్షలు ఇంతవరకు ఖర్చుచేశాము . కన్సల్టెన్సీ కోసం ఎంత ఇస్తున్నారు అంటున్నారు .

శ్రీ ఎన్ కిరణ్‌కుమార్ రెడ్డి : సర్, నా ప్రశ్నను వారు సరిగా అర్థం చేసుకోలేదు . కుప్పం తప్ప మిగిలిన ఏరియాల గురించి అడిగాను .

మిస్టర్ స్పీకర్ : మిగిలిన ఏరియాలకు కూడా ఎక్స్‌టెండ్ చేస్తున్నామని చెప్పారు .

ఉ.9.10

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి :ప్లీజ్ లెట్ మి కంప్లీట్. ఈ ఆగ్రోనామిక్ సర్వీసెస్ కాస్ట్ క్రింద ఒక్కొక్క హెక్టార్‌కు రు.1250 ఇస్తున్నారు. దీనిని కూడా మేము లోతుగా పరిశీలించి, ఇది ఎంతవరకూ అవసరం అనేది ఆలోచించి ఒక పాలసీ విధానాన్ని రూపొందించి మేము ఆ దిశగా వెళ్లడం జరుగుతుంది.

## ఎ.పి.పిఎస్.సి. గ్రూపు-1 సర్వీసులకు వయో పరిమితి

ప్రశ్న నెం.122(240)

సర్వశ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూలు), నోముల నర్సింహయ్య, కె.లక్ష్మణమూర్తి (నాగూర్), టి.వీరభద్రం(ఖమ్మం), పాటూరు రామయ్య(గిద్దలూరు), సున్నం రాజయ్య(భద్రాచలం), ఎం.నరసింహ(ఇబ్రహీంపట్నం), జె.రంగారెడ్డి(మిర్యాలగుడ), కె.వెంకట నరసయ్య(మధిర). – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా :

ఎ) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నోటిఫికేషన్ జారీలో దీర్ఘకాల గ్యాప్‌ను దృష్టిలో వుంచుకొని, విద్యావంతులైన నిరుద్యోగ యువత పదవుల కోసం పోటీ పడటంలో దోహదపడేందుకు గ్రూప్-1 సర్వీస్ రిక్రూట్‌మెంట్, తదితర రిక్రూట్‌మెంట్ల వయోపరిమితిని పొడిగించాలన్న ప్రతిపాదన ఏదైనా వుందా ?

బి) అయితే, దాని వివరాలేమిటి ?

**రెవిన్యూ శాఖా మంత్రి, (గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి తరపున) (శ్రీ ధర్మాన ప్రసాదరావు):**

ఎ మరియు బి) రిక్రూట్‌మెంట్‌కు నోటిఫికేషన్‌ను జారీ చేయడంలో దీర్ఘకాల గ్యాప్ వున్న దృష్ట్యా, ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ 21-11-2003వ తేదీన జారీ చేసిన ప్రకటన నెం.21/2003లో గ్రూప్-1 సర్వీసుల రిక్రూట్‌మెంట్ కోసం

నియమావళిలో నిర్దిష్టపరిచిన వయో పరిమితులకు 4 సంవత్సరాల సడలింపును అనుమతిస్తూ 6-7-2004 తేదీ నాటి ప్రధాన పరిపాలన (సర్వీసులు-ఎ) శాఖ ఎంఎస్. నెం.164 జి.ఒ.లో ఉత్తర్వులను జారీ చేయడమైనది.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : అధ్యక్షా, ప్రభుత్వానికి అభినందనలు, ఒక మంచి పనిచేసారు. మేము ప్రశ్న వేసేసరికి చాలా ఆందోళనగా వుంది. ఆ తరువాత ప్రభుత్వం మారింది. రాష్ట్రంలో అసలు పట్టభద్రులైన నిరుద్యోగులు ఎంతమంది వున్నారు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వం యొక్క వివిధ డిపార్ట్‌మెంట్స్ అన్నిటిలోనూ ఎన్ని ఖాళీలు వున్నాయి ? నిరుద్యోగులుగా వుండేవారు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. ఆ ఖాళీలను ఏ రూపంలో భర్తీ చేస్తారు ? ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా భర్తీ చేస్తారా, లేక డిఫరెంట్ రిక్రూట్‌మెంట్ ఏజన్సీలు వున్నాయి కాబట్టి వాటినన్నిటినీ సమన్వయం చేసి భర్తీ చేసే పద్ధతిలో ప్రభుత్వం ఆలోచిస్తుందా ? ఖాళీలను భర్తీ చేయడానికి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటుంది, ఎప్పటిలోగా భర్తీ చేస్తారనేది తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

ఇక రెండోది, గ్రూప్ 1,2,3,4 క్యాటగిరీలలో రకరకాలైన ఖాళీలు వున్నాయి. వీటిని ఎప్పటిలోగా ప్రభుత్వం భర్తీ చేస్తుంది. ఇది పాలసీ మేటర్ కాబట్టి మేము ముఖ్యమంత్రిగారిని అడిగాము. ఉపాధ్యాయులకు సంబంధించి, 1996, 1998 సంవత్సరాలలో డి.ఎస్.సి. వ్రాసి క్వాలిఫై అయిన వారిని ఉద్యోగాలలోకి తీసుకోనందువల్ల వారు బయట ఎదురుచూస్తున్నారు. వారికి ఏజ్ బార్ అయిపోయింది. అట్లాగే గత ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ కాన్‌స్టేబుల్స్‌ను సెలక్ట్ చేసారు. వారికి కూడా ఉద్యోగాలు ఇవ్వలేదు. వారందరూ ఎదురు చూస్తున్నారు. వారికీ ఏజ్ బార్ అయిపోయింది. ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 క్యాటగిరీ వారికి ఏజ్ లిమిటేషన్‌ను ఏ విధంగా పెంచారో, అదే విధంగా మిగిలిన వారికి కూడా ఏజ్ రిలాక్సేషన్ ఇచ్చి, ఉద్యోగాల భర్తీకి తీసుకుంటారా అనేది చెప్పాలి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : సర్, ఇది స్పెసిఫిక్‌గా గ్రూప్ 1 సర్వీసెస్ అభ్యర్థులకు వయో పరిమితిని సడలిస్తారా అనేది క్వశ్చన్. గతంలో అనేక పొలిటికల్ పార్టీలు నిరుద్యోగులైన యువకుల తరపున కొన్ని సంఘాలుగా వచ్చి విజ్ఞప్తి చేసాయి. 'మేము ఎగ్జామ్స్ వ్రాసే ఆపర్ట్యునిటీస్ కోల్పోయాము కాబట్టి మాకు ఆపర్ట్యునిటీ ఇవ్వండి,' అని కోరినపుడు, ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని ఆలోచించిన మీదట ప్రభుత్వం జి.ఒ.ఎం.ఎస్. నెం.164 ద్వారా ఏజ్‌ను సడలించాలని నిర్ణయించింది.

గఫూర్ గారు అడిగిన క్వశ్చన్ పరిధి చాలా విశాలమైనది. ఎంతమంది నిరుద్యోగులు వున్నారు, మొత్తం ఖాళీలు ఎన్ని వున్నాయి, ఎన్ని క్యాటగిరీలు వున్నాయి అని అడిగారు. వారికి కావాలంటే రిటెన్‌గా ఆ వివరాలను పంపిస్తాము. ఇది గ్రూప్-1కు సంబంధించిన ప్రశ్న. నా దగ్గర ఇంతకంటే సమాచారం లేదు. గ్రూప్-1 కు సంబంధించి అభ్యర్థులకు ఏజ్ సడలిస్తారా లేదా అని క్వశ్చన్ వేసారు. సభ్యులు ఈ క్వశ్చన్ వేసేసరికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుని వుండదు. నిరుద్యోగుల అభ్యర్థన మేరకు ప్రభుత్వం ఆ తరువాత నిర్ణయం తీసుకొంది. మీకు కావాలంటే మిగతా వివరాలను రిటెన్‌గా ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : మేము స్పెసిఫిక్‌గానే అడుగుతున్నాము. మేము అడిగే అనుబంధ ప్రశ్నలో 'అ' అంటే 'అ' మాత్రమే అడగాలంటే ఎట్లా సర్ ? రిక్రూట్‌మెంట్ పాలసీకి సంబంధించి నిర్ణయం తీసుకున్నారు. రిలాక్సేషన్ ఇచ్చారు, అందుకు అభినందిస్తున్నాము. ఇప్పుడు సిమిలర్ నిరుద్యోగులు వున్నారు. ముఖ్యమంత్రిగారి తరపున సమాధానం ఇచ్చేటప్పుడు పాలసీ మేటర్ గురించి చెప్పాలి కదా. సిమిలర్ నిరుద్యోగులు డి.ఎస్.సి.లు వ్రాసిన తరువాత వారికి ఏజ్ బార్ అయిపోయింది, వారు

ఎదురుచూస్తున్నారు. దానికి సడలింపు ఇస్తున్నారా అని అడిగాను. వారు గవర్నమెంట్ చేత సెలక్ట్ చేయబడ్డారు, గవర్నమెంట్ నిర్వహించిన పరీక్షలో క్వాలిఫై అయి, ఎదురు చూస్తున్నారు. దానికి మీ సమాధానం ఏమిటి ?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఈ జి.ఒ.లో స్పెసిఫిక్‌గా ఒక్క గ్రూప్-1కు సంబంధించి ఈసారికి చేసే రిక్రూట్‌మెంట్‌కు మాత్రమే ఈ సడలింపును ఇవ్వడం జరిగింది. మిగతా విషయాలను తరువాత ఆలోచించి చెబుతాము. వారు వేసింది చాలా విశాలమైన ప్రశ్న కాబట్టి ప్రభుత్వంలో హై లెవెల్‌లో ఆలోచించి చెబుతాము. వివిధ నిరుద్యోగుల తరపున మేము ఆలోచించాము. ఎప్పటికప్పుడు వచ్చిన పరిస్థితులను అంచనా వేసుకుని నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఇప్పటికిప్పుడే ఒక పాలసీ మేటర్‌కు సంబంధించి ఒక డెసిషన్ తీసుకొని చెప్పాలంటే, ప్రభుత్వానికి సాధ్యం కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇది వయో పరిమితికి సంబంధించిన ప్రశ్న. దీనికి అనుబంధ ప్రశ్నలు రావడం తప్పు కాదు. కేవలం 100 కి లోపున సెలెక్టడ్ ఎంప్లాయీస్ వున్నారు. మంత్రిగారు ఆన్సర్ చేసింది ముఖ్యమంత్రిగారి తరపున. నేను కోరేది, ఈ ఎక్సైజ్ కాన్‌స్టేబుల్స్ కాని, టీచర్స్ కాని మనం పెట్టిన పరీక్షలలో క్వాలిఫై అయిన వారే. అందుచేత వారికి ఏజ్ రిలాక్సేషన్ ఇవ్వడానికి అభ్యంతరం ఏమిటి ?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఇవి పరిశీలించడం జరుగుతుంది. ఎందుకంటే, డిఫరెంట్ కోర్ట్ ఆర్డర్స్ వున్నాయి, జడ్జిమెంట్స్ వున్నాయి, డెసిషన్స్ తీసుకునే ముందు అవన్నీ పరిశీలించాల్సి వుంది. పరిశీలించి, నిరుద్యోగులకు ప్రయోజనం కలిగించే విధంగా నిర్ణయం తీసుకోవడంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందరే వుంటుంది. అందుకు జి.ఒ. నెం .164 ఉదాహరణ. సాధ్యమైనంత వరకూ సహాయం చేయడానికే ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.

Mr.SPEAKER : Question No.339 is postponed at the request of the member.

**గిరిజన ప్రాంతాలలోని రైతులకు నీటి పారుదల సౌకర్యాలు**

ప్రశ్న నెం. 124(82-ఎం)

శ్రీ ఎల్. రాజారావు(పాడేరు)- గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ) అనుసూచిత ప్రాంతాలలోని గిరిజనులు సాగునీటి సౌకర్యాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్న విషయం వాస్తవమేనా ?

బి) గిరిజనుల ప్రయోజనం కోసం అనుసూచిత ప్రాంతాలలో చెక్ డ్యామ్‌లను, రిజర్వాయర్లను నిర్మించే ప్రతిపాదన ఏదైనా వున్నదా ?

సి) అయితే, వాటి వివరాలేమిటి ?

**చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ ఎ.చంద్రశేఖర్ ):**

ఎ) లేదండీ

బి) అవునండీ

(సి)    గిరిజన ఆయకట్టుదారుల ప్రయోజనార్థం 5600 ఎకరాల సాగునీటి సామర్థ్యాన్ని కల్పించడానికి 2004-05లో 246 పనులను చేపట్టాలని ప్రతిపాదించడం జరిగింది. ఇందుకోసం చిన్న తరహా సాగునీటి రంగంలో గిరిజన ఉప ప్రణాళిక క్రింద రు.400 లక్షల బడ్జెట్ కేటాయింపు చేయడమైంది. ప్రత్యేకంగా గిరిజన జనాభా ప్రయోజనార్థం 8 ఏజన్సీ ప్రాంతాలలో కనీసం 6 శాతం ప్రణాళికా వ్యయాన్ని వినియోగిస్తూ చిన్న తరహా సాగునీటి పథకాలు, చెక్ డ్యామ్‌లు, ఊట చెరువులు, మొదలైన వాటిని చేపట్టడం జరుగుతున్నది.

శ్రీ ఎల్. రాజారావు : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు మా గిరిజన ప్రాంతాలలో ఉప ప్రణాళిక క్రింద బడ్జెట్‌ను కేటాయించామని అన్నారు. అంటే, ఆ ప్రాంత పరిస్థితులను అవసరాలను దృష్టిలో పెట్టుకున్నట్లయితే ఈ బడ్జెట్ ఎంత మాత్రమూ సరిపోదు. మా పాడేరు నియోజక వర్గంలో సుమారు 200 చెక్ డ్యామ్‌లు, కొన్ని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లు వున్నాయి. మినీ రిజర్వాయర్లు, చెరువులు , రిపేర్ చేయవలసిన కొన్ని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లు వున్నాయి.

ఆ తరువాత అవసరమైన చోట్ల కొన్ని చెరువులు, మినీ రిజర్వాయర్లు, చెరువులు , కొన్ని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లు, నిర్మించవలసినవి వున్నాయి. గత 10 సంవత్సరాల నుంచి నీటి పారుదల రంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల గిరిజన ప్రాంతాలలో తరచు భారీ వర్షాలు, తుఫానులు ఎదురు కావడం వల్ల అతివృష్టి, అనావృష్టి ఏర్పడింది. వర్షాల మీదే ఆధార పడాల్సిన పరిస్థితి వుంది, సకాలంలో వర్షాలు పడే పరిస్థితి లేదు. యుద్ధప్రాతిపదికన ఆ ప్రాంతంలో చెక్ డ్యామ్‌లను కాని, మినీ రిజర్వాయర్‌లను కాని, కొన్ని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లను కాని, అవసరమైన చోట్ల చెరువులను కాని త్రవ్వించవలసిన అవసరం వుంది.
ఉ.9.20

రాష్ట్ర వ్యాప్తంగా రు.400 కోట్లు కేటాయించడం అంటే, ఒక్క నియోజకవర్గంలో ఇన్ని అవసరాలుంటే, ఈ నిధులు సరిపోవు. ఈప్రాంతానికి సంబంధించి 26 భారీ ప్రాజెక్టులు నిర్మిస్తున్నారు. దానితో పోలిస్తే పావు వంతు బడ్జట్ కూడా మా గిరిజన ప్రాంతాల్లో లేదు. పరిస్థితుల అవసరాలు దృష్టిలో పెట్టుకొని అధిక నిధులు కేటాయించడానికి ప్రభుత్వం ముందుకు రావాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా.ఎ. చంద్రశేఖర్: రాజారావుగారు నిధుల గురించి చెప్పారు. ఈసంవత్సరం 246 పనులకుగాను రు.4 కోట్లు ఈ సంవత్సరం బడ్జట్‌లో కేటాయించడం జరిగింది. 5,600 ఎకరాలు సాగు చేయాలనీ, ఇది కేవలం 6 శాతం మాత్రమే ఇంప్లిమెంట్ చేయాలనే ఉద్దేశ్యంతో చేపట్టడం జరిగింది. కానీ, ఏజెన్సీ ప్రాంతాల్లో, ట్రైబల్ ఏరియాలో ఈ వర్క్స్ తీసుకోవడానికి నిధులకు కొరత లేదు. ఈ రోజు ప్రభుత్వం రైతుల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని అధిక నిధులు కేటాయించాలనే ఉద్ధేశ్యంతో ముఖ్యమంత్రిగారు అనేక పర్యాయాలు ఈ ఏజెన్సీ ప్రాంతాలను ఎప్పటికప్పుడు రెవ్యూ చేస్తూ, 8 ప్రాంతాల్లో ఈ డివిజన్స్, ఈ ట్రైబల్ ఏరియాస్‌ని 8 గిరిజన ప్రాంతాలుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఈ డివిజన్స్ అన్నింటికి ఈ సంవత్సరం మాత్రం షుమారుగా రు.84 కోట్లు వేరే వేరే ఏజెన్సీల క్రింద కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరంలో 46,000 ఎకరాల భూమిని సాగులోకి తీసుకురావాలనే ఉద్ధేశ్యంతో చేయడం జరుగుతుంది. ప్రపోజల్స్ ప్రభుత్వం వద్ద ఉన్నాయి. వాటన్నింటిని ఈ సంవత్సరం టేకప్ చేసి ఈ సంవత్సరమే పూర్తి చేయడానికి అవకాశం ఉంది.

## నీరు-మీరు కార్యక్రమం క్రింద ఇంకుడు గుంతలు

LAQ(S) No.125(535 )

Sri Gade Venkata Reddy - Will the Hon'ble Minister for Rural Development be pleased to state:

a) Whether the Government has spent any amount in the name of Inkudu guntalu under Neeru-Meeru Programme
b) If so, the total amount spent so far under neeru-meeru programme since its inception
c) The departments from which the funds pooled and the details of amounts diverted from each department?

**Minister for Rural Development (Sri D. Srinivas)**

a & b) an amount of Rs. 2533.89 crores has been incurred for carrying out various works for water harvesting, including Inkudu Guntalu under Neeru-Meeru programme since its inception.
c) Funds from the seven departments which have been carrying out water conservation activities as a part of their departmental action plan have been pooled for neeru-meeru programme is inclused as annexure.

శ్రీ గాదె వెంకటరెడ్డిః ఈ నీరు మీరు కార్యక్రమం కొంచెం ఇంట్రడక్షన్ కావాలని అనుకుంటున్నాను. 2,000 సంవత్సరంలో మంచి నీరుకి కొరత ఆంధ్రదేశ్‌లో వచ్చింది. కొత్తగా కార్యక్రమాన్ని గత ప్రభుత్వం ‘ నీరు మీరు’ అని ప్రవేశపెట్టింది. ఈ నీరు మీరు ప్రధాన ఉద్దేశ్యం ఏమంటే, ఎక్కడయితే కరువు ఉందో నీరు లేదో అక్కడ భూగర్భ జలాలు పెంచడానికి, రెండవది, అగ్రికల్చర్ లేబర్ ఎక్కడ పనులు లేకుండా ఉన్నారో, వారికి అవకాశం ఇవ్వాలని క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఆ రోజు కలెక్టర్ ఇచ్చారు. బడ్జట్‌లో కాకుండా, ప్రాక్టికల్‌గా మాత్రం ఇది జరగలేదు. రు.2,350 కోట్లు ఈ కార్యక్రమం కోసం ఖర్చు పెట్టారు. ప్రభుత్వం వేరే విధంగా తీసుకువచ్చి బడ్జట్‌లో ఖర్చు పెడితే అభ్యంతరం లేదు. కానీ ఏ డిపార్ట్‌మెంట్‌నీ వదిలిపెట్టలేదు. అన్ని డిపార్ట్‌మెంట్స్‌నీ ట్యాగాన్‌చేసి పూల్ చేసి చేశారు. దాన్నంతా ప్రొక్లేనర్లతో చేయించారు. దానికి డబ్బు ఎవరు ఇచ్చారంటే, కలెక్టర్లు డైరెక్ట్‌గా వారికి ఇచ్చేవారు. ఏజేన్సీకి అందేది.

ఈ ఏజెన్సీ మట్టి అమ్ముకునే ఏజెన్సీ. ఆఖరికి వారి కార్యకర్తలకు ఉపాధి కల్పన కార్యక్రమంతో ఇంత డబ్బు ఖర్చు పెట్టడం జరిగింది. ఈవిషయంలోచాలా అవకతవకలు జరిగాయి. ఆల్ పార్టీ మీటింగ్ చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పెట్టారు. అందులో జరిగిన ప్రొసీడింగ్స్ నా వద్ద ఉన్నాయి. అసలు జరిగిన దానికి ఆ ప్రొసీడింగ్స్‌కీ సంబంధం లేదు. ఈ అవకతవకలు ఉన్నాయి. కార్యకర్తలు ప్రొక్లేనర్స్‌తో రెండు మీటర్లు క్రింద గట్టుచుట్టూ చేసి చెఱువులు రిపేరు చేశామని చెబుతున్నారు. ఇది సమగ్రమైన పద్ధతిలో లేదు. అలా జరగలేదు. డబ్బు దుర్వినియోగం జరిగింది. ఈ విషయంలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంది. డబ్బులు ఈ విధంగా డైవర్ట్‌చేయడానికి గల కారణాలేమిటి? కాంపిటెంట్ అకౌంటెంట్ జనరల్ పాయింటవుట్ చేయడం జరిగింది. దీని మీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటోంది. వెంటనే ఎంక్వయిరీ కమీషన్‌ని వేయమనండి. లేదా హౌజ్ కమిటి వేసి సరయిన విచారణ జరిపించాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. Therefore, I would like to through you, Mr. Speaker, Sir, whether the Government will continue this programme of Neeru-Meeru or discontinue it.

శ్రీ పి. కేశవ్ః రోజుకొక ఎంక్వయిరీఅని చెప్పమనండి....

శ్రీ డి. శ్రీనివాస్ః వారు వేయమంటే సంతోషంగా వేస్తాము. వేయాలా, వద్దా అనేది వేరు కానీ ప్రతిపక్ష పార్టీ వారు చాలా తెలివివంతమయిన వ్యవహారం చేస్తున్నారు. ఎలాగూ వీరు ఎంక్వయిరీ చేయిస్తారు కాబట్టి మేమే ముందు ముందుగా చెబితే బాగుంటుందని, చాలా మంచి వాళ్లం మేము. మాకు ఈ అవకతవకలతో ప్రమేయం లేదు అన్నట్లుగా చెబుతున్నారు. మా ప్రభుత్వం, రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి ప్రాంప్టింగ్ వల్లనో ముందుకు పోదు. కన్‌జర్వేషన్ ఆఫ్ వాటర్ యూనివర్సలీ ఒప్పుకున్న కాన్‌సెప్టే. మన్‌మోహన్‌సింగ్‌గారి ప్రభుత్వంకానీ, ఇక్కడ రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వంకానీ, మా

నాయకురాలు సోనియాగాంధిగారి కమిట్‌మెంట్‌కానీ, ఆనాటి రాజీవ్‌గాంధిగారి కాలం నుండి వాటర్ కన్‌జర్వేషన్‌కి ప్రాధాన్యత ఇవ్వవలసినదే. ఆ అవసరం ఉంది. Water conservation is universally accepted concept. Even under erratic climatic conditions, we are continuing this programme. గాదె వెంకటరెడ్డిగారు అడిగారు. అవకతవకలు జరిగాయి. సరయిన రీతిలో డబ్బు వినియోగం జరగలేదు. డబ్బు దుర్వినియోగం జరిగిందని అన్నారు.

( అంతరాయం )

మాకన్నా బాగా వారికే తెలుసు. ఎందుకంటే సరయిన విధంగా యూజ్ చేశారో, లేదో వారికే మాకన్నా బాగా తెలుసు. మేము కోరేదేమంటే, in all good faith in the systems, the basic concept of the water conservation ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఏ మెంబర్ వద్దయినా, ఏదయినా స్పెసిఫిక్ కంప్లయింట్ ఉంటే తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకురమ్మంటున్నాను. దానినిబట్టి తప్పకుండా ఎంక్వయిరీ జరిపించి తగు చర్యలు తీసుకుంటాము.

గాదె వెంకటరెడ్డిః నేను ఇంకా లోతుగా పోలేదు. ఈ కార్యక్రమం క్రింద రు.2,353 కోట్లు దుర్వినియోగం జరిగింది. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పేర్లు ఇంతవరకూ నేను అనలేదు. కానీ పెట్టుబడి లేకుండా, ఏమీ లేకుండా ప్రొక్లేనర్స్‌తో చేయించారు. దానికిగాను డబ్బు కలెక్టర్లు వారికి ఇచ్చేవారు. దానికి ఏజెన్సీ ఫిక్స్‌చేసి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మట్టి అమ్ముకుని డబ్బు సంపాదించారు. ఈ విషయంలో సమగ్రంగా ఎంక్వయిరీ చేయించాలి. అటవీ శాఖ నుండి రు.355 కోట్లు, గ్రామీణాభివృద్ధి శాఖ నుండి రు.792 కోట్లు, పంచాయితీరాజ్ నీటిసరఫరా శాఖ నుండి రు.62.3 కోట్లు, మున్సిపల్ పరిపాలనా పట్టణాభివృద్ధి శాఖ నుండి రు.46 కోట్లు, ఆఖరికి దేవాదాయ శాఖనూ వదిలిపెట్టలేదు, ఆ శాఖ నుండి రు.4.49 కోట్లు , మార్కెటింగ్ శాఖ మొదలైన శాఖల నుండి ఈ విధంగా అన్ని డిపార్ట్‌మెంట్స్‌ని పూల్ చేసి తెలుగుదేశం పార్టీకార్యకర్తలకు ఇచ్చారు. ప్రొక్లేనర్స్‌ద్వారా ఈ కార్యక్రమాలు చేశారు. ఆల్‌పార్టీ మీటింగ్‌కి ఆ రోజు చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను అటెండ్ అయ్యాను. స్పెసిఫిక్‌గా ఇలా కేసు జరిగిందని అడిగాను. మట్టి అమ్ముకుంటున్నారు, చర్య తీసుకోండని అంటే ఎంక్వయిరికీ ఆదేశించామన్నారు. ఆ ఎంక్వయిరీ రిపోర్ట్ కనబడలేదు. డబ్బు దుర్వినియోగం అయింది. చెఱువులు బాగు పడలేదు. భూగర్భ జలాలు పెరగలేదు. దుర్వినియోగం జరిగింది. ఎంక్వయిరీ కమిటి వేయమనండి, ఈ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ అలా జరిగింది కాబట్టి ఎంక్వయిరీ కమిటీని వేయాలని కోరుతున్నాను.....

( అంతరాయం )

ఉ. 9.30

శ్రీ పి. కేశవ్:- అధ్యక్షా, గాదె వెంకటరెడ్డి గారు చాలా సీనియర్ శాసనసభ్యులు. ఎన్నో పర్యాయాలు మంత్రిగా చేశారు. శాసనసభలో ఎట్లా మాట్లాడాలో మాలాంటి వారికి సలహాలు ఇస్తూ ఉంటారు. అటువంటి ఆయన మా పార్టీపై స్వీపింగ్ రిమార్క్స్ చేయడం సరైంది కాదు. స్పెసిఫిక్ కేసులు ఉంటే విచారణ చేస్తామని మంత్రి గారు చెప్పారు. వెంకటరెడ్డి గారి వంటి పెద్దలు, జనరలైజ్ చేసి, స్వీపింగ్ రిమార్క్స్ చేయడం బాగాలేదు. ఛెయిర్ ఇప్పటికైనా వారికి అడ్వయిజ్ చేయాలి. ఇది ముఖ్యమైన సబ్జెక్టు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రయారిటీ కార్యక్రమం 'నీరు-మీరు' . Andhra is trend setter అని మంత్రిగారు చెపుతుంటే, సీనియర్ శాసనసభ్యులైన వెంకటరెడ్డి గారు, అవినీతి ఎక్కడ జరిగిందో స్పెసిఫిక్‌గా చెప్పకుండా, మా పార్టీపై మాట్లాడడం మంచిది కాదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి :– అధ్యక్షా, కేశవ్ గారు నన్ను ప్రెయిజ్ చేయాలనో, ఏదో చేశారు. I put strong objection for that. ఈ కార్యక్రమం పేరుతో, వారికి సంబంధించిన మనుషులకు కాంట్రాక్టులు ఇచ్చారు. వారు పెట్టుబడి లేకుండా డబ్బు సంపాదించుకొన్నారని మనని చేస్తున్నాను. ఇందులో ఇతర డిపార్ట్‌మెంట్స్‌కి సంబంధించిన ఫండ్స్ కూడా ఉన్నాయి. వీటిని పూల్ చేసి, పెట్టుబడి లేకుండా వారిని నామినేనేట్ చేశారు. చంద్రబాబునాయుడు గార్కి, డబ్బు దుర్వినియోగం అయినట్లు ఈ విషయంలో తెలియకపోవచ్చు. ఇన్‌ఛార్జీ మంత్రులు అంగీకరిస్తే, వారు పనులను శాంక్షన్ చేసేవారు. ఎవరికి వారు అనుభవించారు. చాలా అవకతవకలు జరిగాయి. దీని విషయంలో కమిటి వేయండి. ఎందుకు భాదపడుతున్నారు. ఈ పథకాన్ని సక్రమమైన ఆలోచనతో, ఉద్దేశ్యంతో నిర్వహించలేదు. చంద్ర బాబునాయుడు గార్ని నేను నిందించడం లేదు. I do not want to say that this programme is a completely failure one. I am only saying that a lot of public money was misappropriated. An amount of Rs. 2350 crores was diverted. It was all happened during the period from 01-02-2000 to 31-052004. Who is responsible for this? ఎందుకు విడుదల చేయలేదో ప్రభుత్వానికి చెప్పాలి. మీరు హౌజ్ కమిటి నిమిత్తమై ఒక డైరెక్షన్ ఇవ్వండి. గవర్నమెంట్ హౌస్ కమిటికి అంగీకరించకపోతే, యింక్వైరీ కమీషన్‌ని వేయాలని కొరుతున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు (కుప్పం):– అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెపుతూ, ఏదైనా స్పెసిఫిక్ ఆరోపణలు ఉంటే, వాటిని తన దృష్టికి తెస్తే వెంటనే చర్యలు తీసుకొంటానని చెప్పడం జరిగింది. ప్రభుత్వం దృష్టికి స్పెసిఫిక్ ఆరోపణలు వస్తే, ప్రభుత్వం యాక్షన్ తీసుకోవచ్చు. నేనూ యాక్షన్ తీసుకోమని అంటున్నాను. లేదా, పాలసీగా అన్ని వర్క్స్‌పై మీరు ఎంక్వైరీ అంటున్నారు. కాబట్టి, వీరు ఏ ఎంక్వైరీ వేసినా నాకు అభ్యంతరం లేదు. అన్ని పనులపైన ఎంక్వైరీ వేయండి. ఒక మంచి ఉద్దేశ్యంతో ఈ ప్రాజెక్టును మేము ప్రారంభించాము. గాదె వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ, మైనర్ ఇరిగేషన్, పంచాయితీరాజ్, ఫారెస్ట్ శాఖల లాంటివి ఇన్వాల్వ్ అయ్యాయని అన్నారు. ఇంకా డెప్త్‌కి వెళితే, 'నాబార్డ్' నుండి తీసుకు వచ్చిన డబ్బుతో, అనేక డిపార్ట్‌మెంట్స్‌తో పనులు చేయించాము. మన దగ్గర ఉన్న డబ్బుని కూడా కొంత పూల్ చేశాము. ఈ పనుల వల్ల, 18,523 క్యూబిక్ మీటర్ల పనులు జరిగాయి. వాస్తవంగా ఎన్ని చెక్‌డ్యామ్స్, ఊట చెరువుల పనులు జరిగాయి, ఎన్ని కుంటలు త్రవ్వారు అన్న విషయాలు తెలుస్తాయి. భారతదేశంలోని అందరూ 'వాటర్ కన్జర్వేషన్ ' గురించి మాట్లాడుతున్నారు. ఇది ఈ రోజు ఆలోచించింది కాదు, నాలుగు సంవత్సరాల క్రితమే ఆలోచించాము. కరువు వస్తుందని, కరువును నివారించాలంటే, వాటర్ కన్సర్వేషన్ చేసుకోవాలిని, డ్రిప్ ఇరిగేషన్, మైక్రో ఇరిగేషన్ కావాలని, నదుల అనుసంధానం చేయాలని కాంప్రెహెన్సీవ్ డెసిషన్ తీసుకొని వాటర్ మనేజ్‌మెంట్‌కి వెళ్లాము. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం కూడా గుర్తించి, వంద కోట్ల రూపాయలను 'జాతీయ నీటిసంరక్షణ' పథకం క్రింద పెట్టిన మాట వాస్తవమేనా? దీనికి సంబంధించిన వివరాలు మీ దగ్గర ఉన్నాయా? ఈ సంవత్సరం మీరు దీని గురించి ఒక్క రూపాయి కూడా బడ్జెటులో కేటాయించలేదు. కారణమేమిటి? ఇప్పటికైనా దీని ప్రాముఖ్యత గుర్తించి, వాటర్ కన్జర్వేషన్ కి డబ్బు కేటాయిస్తారా? అటువంటి ఆలోచన ప్రభుత్వం దగ్గర ఉందా? చెప్పాలి. మా పార్టీ తరఫున స్పష్టంగా చెప్పేదేమంటే, మీరు ఆరోపణలు చేస్తున్నారు. ఎంక్వైరీ చేయించండి. యాక్షన్ తీసుకోండి. మొట్టమొదటిసారిగా, ఒక పాలసీగా, ఒక ఎంక్వైరీ అనౌన్స్ చేసి, అక్కడ నుండి అన్ని డిస్కస్ చేయండి. అప్పుడు ఫలితాలు ఫ్రూట్‌ఫుల్‌గా ఉంటాయి. ఏదో బురదచల్లే కార్యక్రమంగా, స్వీపింగ్ రిమార్స్‌ని తెలుగుదేశం పార్టీపై చేయడం సరైన పద్ధతి కాదు. దీనికి సంబంధించిన పనులను మేము కలెక్టర్ ఆధ్వర్యములో చేయించాము. మంత్రులకు ఇవ్వలేదు. ఆ విధంగా వారు మాట్లాడడం మంచిది కాదు. మీరు ఏ ఎంక్వైరీ కోరుకున్నా తెలుగుదేశం పార్టీ అభ్యంతరం తెలుపదు. మా గురించి ఆలోచించాల్సిన పనిలేదు. ఎక్కడైనా, ఆరోపణల్లో నిజం ఉంటే, అటువంటి వాటిపై వీరు నిర్ణయం తీసుకోవాలని మంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్ :– అధ్యక్షా, This is a two pronged programme. Once is water conservation. దాని ద్వారా poor people కి ఎంప్లాయిమెంట్. దీని రిజల్ట్స్ ఉంటాయన్నది ఒక ఎత్తైతే, ఖచ్చితంగా Employment oriented programme for the poor. Drought affected వారికి, జీవనాధారం లేకుండా పోతే, ఆ పరిస్థితుల్లో దీన్ని అంతా క్లబ్ చేసి,

వాటర్ కన్జర్వేషన్ ద్వారా, డ్రింకింగ్ వాటర్ గానీ, ఇరిగేషన్‌కి గాని, ఉపయోగపడే విధంగా చాలా రోజుల నుండి కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్నది. ఈ రోజు కూడా చంద్రబాబునాయుడు గారు చెప్పినట్లు, కేంద్ర ప్రభుత్వ బడ్జెటులో ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. Unfortunately, certain things were talked about. ఆంధ్ర రాష్ట్రంలో ఖచ్చితంగా పొరపాట్లు జరిగాయని అనను కానీ, అపోహలు వచ్చాయి. Certain things were talked about. ఇవన్నీ జరిగిన మాట వాస్తవం. జరిగిందా, లేదా అనడానికి I have certain principles. Food for work programme లో ఏమి చేశారు. రోడ్లు వేశారా, లేదా, వర్షాలు వచ్చి కొట్టుకు పోయాయా, here it is Infrastructure Development. కనుక Infrasatracture కనిపిస్తున్నది. కనబడుతోంది కాబట్టి, దీంట్లో అవకతవకలు ఖచ్చితంగా జగరలేదు అనడం లేదు. ఇది చక్కని ప్రోగ్రామ్ in the larger interests of the country ఈ ప్రోగ్రామ్‌ని మనం కంటిన్యూ చేయాల్సిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ సెంటర్ అని కేశవ్‌గారు అన్నారు. It is the Congress party, from the beginning in various States, this programme is being implemented very successfully. But, it is regrettable that it is talked about only in our State. ఎందుకంటే, previous Government believed more about publicity. I personally believe that it is a wonderful programme and this Government is committed to continue this programme.

(అంతరాయం)

అచ్చన్నాయుడు గారు మీరు మధ్యలో మాట్లాడుతుంటే ఎట్లా. మంచి మాటలు చెప్పినా గొడవచేస్తారు, చెడు మాటలు చెప్పినా గొడవ చేస్తారు. Whole problem is గత ప్రభుత్వంలో, టోటల్‌గా వర్క్స్ మెషీన్స్‌తో జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా దీని విషయమై కంప్లయింట్స్ ఉన్నాయి. చాలా స్పెసిఫిక్‌గా, again and again, we are reiterating that while implementing this programme, machines should not be used. ఈ కార్యక్రమాలు చెప్పడం జరిగింది. Even now Chandrababu Naidu, సలహా చెప్పారని కాకుండా, ఏ స్పెసిఫిక్ కంప్లయింట్ వచ్చినా, ఒకటి కానీ, వంద కానీ ఇక్కడే ఇవ్వాలని అనడం లేదు, we are ఏ రోజైనా, దయచేసి, స్పెసిఫిక్ కంప్లయింట్స్ ఎన్ని ఉన్నా ఇవ్వండి. తప్పకుండా దానిపైన చర్యలుతీసుకొంటామని తెలియజేస్తున్నాను. Still we are open for any sort of enquiry or investigation.

ఉ.9.40

శ్రీ ఎన్. చంద్ర బాబు నాయుడు : అధ్యక్షా, మినిస్టర్ గారు స్పష్టంగా చెప్పవలసిందిగా కోరారు. మేము గవర్నమెంట్‌లో ఉన్నపుడు ' పనికి ఆహార పథకం ' కింద బియ్యం లేబర్ చేత పనులు చేసినదానికి ఉపయోగించాము. కరువు కాలంలో కరవు పనులకు ఇచ్చాము. తర్వాత కూడా కంటిన్యూగా వాటర్ కన్సర్వేషన్ కోసం దూరదృష్టితో మిష్నెన్నుని ఎంగేజ్ చేసి అవి కూడా చేయవలసిందిగా స్పష్టంగా చెప్పాము. మిషెన్స్ మీద రేట్ 'పే ' చేశాము. ఎందుకంటే వాటర్ కన్సర్వేషన్ నిరంతరం సాగాలనే –ఉద్దేశ్యంతో వర్షాకాలంలో ఈ కంట్రోల్ ప్రెషర్స్ అన్న మాట వాస్తవం . చెరువుపనులను కూడా చేశాము. కానీ పాలసీ కింద పని కల్పించడానికి , ఇంకో ప్రక్క వాటర్ కన్సర్వేషన్ చేయడం మూలంగా లాంగ్ టర్మ్ లో ఉపాధి వస్తుందన్న ఉద్దేశ్యంతో మేము ఆ నిర్ణయం తీసుకున్నామని మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది.

(అంతరాయం )

శ్రీ గాదె వెంకట రెడ్డి : అధ్యక్షా, ఏ సమస్యలతో అయితే ' నీరు – మీరు ' కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని పాత ముఖ్యమంత్రి గారు చెప్పారు. వాటర్ గ్రౌండ్ లెవెల్ వాటర్ ఎంత పెరిగింది? ఎన్ని చెరువులు దీని మూలంగా బాగు పడతాయి? ' నీరు – మీరు ' కార్యక్రమాన్ని కొనసాగిస్తామని మంత్రి గారు చెబుతున్నారు. కొనసాగించాలా లేదా అన్నది ప్రభుత్వ పాలసీ నిర్ణయం . We are not going to object for that. But the fundamental fact of the matter is that

there is no financial provision in the recently presented Budget. డైవర్షన్ ఆఫ్ ఫండ్స్ వేరియస్ డిపార్ట్‌మెంట్స్ మీద వేయండి. దీనిలో అవకతవకలు జరిగాయని ఖచ్చితంగా ఒప్పుకుంటున్నారు. జరిగాయి లేదనే సమస్య లేదు. కాబట్టి , ఎన్‌క్వైరీ వేయండి. ' నీరు – మీరు ' ప్రోగ్రాంను , డైవర్షన్ ఆఫ్ ఫండ్స్ కాకుండా కంటిన్యూ చేయండి. ఆ విధంగా కంటిన్యూ చేసి , డబ్బు ఉపయోగించి బాగు చేయండి. ఎవరు కాదంటారు? డైవర్షన్ ఆఫ్ ఫండ్స్ లేకండా కంటిన్యూ చేయడం ముఖ్యం . అసలు గ్రౌండ్ వాటర్ లెవెల్ ఎంత పెరిగింది? దాని వల్ల మనం సాధించిందేమిటి? ఆ విషయాన్ని ప్రభుత్వం చెప్పవలసిన అవసరం ఉంది.

శ్రీ డి. శ్రీనివాస్ : ఈ వాటర్ కన్సర్వేషన్ కార్యక్రమం అన్నది ఇంతకు ముందు కార్యక్రమమేనని చెబుతున్నాను. It is a good programme. How that is being implemented and how money earmarked for this programme is being utilised is altogetherly a different subject. ఈ విషయమై నేను మా అధికారులతో చాలా క్లియర్‌గా చెప్పి, ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. ' వాటర్ కన్సర్వేషన్,' ' నీరు – మీరు ' మరి దేనికి అనేది వేరే విషయం . కానీ ' వాటర్ కన్సర్వేషన్' యాక్టివిటీ ప్రాసెస్‌లో ఒక వేళ అది unless it is inevitable, machinery should not be utilised. మరీ అంత జ్ఞానం లేకుండా ఈ ప్రభుత్వం లేదు. తప్పని సరిగా మిషనరీ ఉపయోగించవలసిన చోట వాటిని ఉపయోగించడం జరుగుతుంది. బేసికలీ దీనిలో కూడా implementation of such a programme is the commitment of the Government. The intention of the Government is to totally involve the people with will and commitment. కమిట్‌మెంట్స్ లేకుండా ఉన్నపుడు దీన్ని మిస్ యూజ్ చేసుకోవాలనే ఆలోచన ఉండవచ్చు. There is a wide scope for all, that with the result, this programme is very widely talked about since a long time. స్పెసిఫిక్‌గా కంప్లైంట్స్ వస్తే తప్పకుండా ఎంక్వైరీ వేయించి తగు విధంగా యాక్షన్ తీసుకుంటాము. భవిష్యత్తులో ఏమి complaints ఉన్నా we are very specific, we are ready to take serious and stern action. ఇనెవిటబుల్‌గా ఉన్న చోట్ల మిషన్స్ యూజ్ చేస్తారు. కాబట్టి గాదె వెంకట్ రెడ్డి గారు కాదు I am not trying to protect or shield anybody. The Congress Governments in various States are talking about this programme. ప్రోగ్రాం యొక్క శాంక్టిటీని కాపాడటం, ప్రోగ్రాం యొక్క సీరియస్‌నెస్‌ని కాపాడటం మనందరి కర్తవ్యం . ఈ రోజు అన్ని విధాలుగా ప్రపంచంలో నీరు అవసరం . కాబట్టి కార్యక్రమం గురించి మనం చెడుగా మాట్లాడటం కాదు, దానిని అమలు చేయడంలో అవకతవకలు జరిగి ఉంటే, అవి ఎక్కడ జరిగినా గానీ, ఏ స్థాయిలో జరిగినా గానీ, అందులో ఎవరి ఇన్వాల్వ్‌మెంట్ ఉన్నప్పటికీ , తప్పనిసరిగా యాక్షన్ తీసుకుని తీరుతామన్న మాట మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా,

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఇది క్వశ్చనవర్. పార్టీపరంగా తీసుకోలేదు. వారు ప్రశ్న అడిగితే అవకాశం ఇవ్వడం జరిగింది. అపోజిషన్ లీడర్ అడగడం మూలంగా వారికి అవకాశం ఇవ్వడం జరిగింది. దయచేసి కూర్చోండి. This is not a policy matter. It is the Question Hour. Please resume your seat. Question No. 117 is postponed.

(అంతరాయం )

MR.SPEAKER: I cannot take the opinion of all the Political Parties.

శ్రీ నోముల నర్సింహయ్య : సీరియస్ రిపోర్ట్స్ వాటర్ టేబుల్ పెరుగులేదని చెబుతున్నాయి.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, బడ్జెట్ గురించి కూడా అడిగారు. నేను చాలా స్పెసిఫిక్‌గా చెప్పాను. ఈ ప్రోగ్రాం అవసరమని చెప్పాను. ' నీరు – మీరు ' కింద బడ్జెట్‌లో లేదంటున్నారు. మనకు ప్రోగ్రాం ముఖ్యమైనదా కాదా? The spirit of the programme will become an integral part of RIDF under which Rs. 200 crores is allocated. Again వాటర్ షెడ్ ప్రోగ్రాం ఉంది. నర్సింహయ్య గారూ ఇది కూడా ప్రశ్నకు సంబంధించినదే. సమాధానం చెప్పిన తర్వాత, I will come to you. వాటర్ లెవెల్ పెరగడం లేదనే విషయం. Let them come out with a specific question.

శ్రీ నోముల నర్సింహయ్య : వాటర్ లెవెల్ పెరగలేదనే రిపోర్ట్స్ ఉన్నాయి. ప్రభుత్వం వద్ద సమాచారం లేక పోతే మా వద్ద ఉన్నాయి. సమాచారం మేము పంపిస్తాము.

( అంతరాయం )

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, గ్రౌండ్ వాటర్ లెవెల్ ఎంత పెరిగింది? This is not a uniform thing. Overall on an average, the Ground Water Department ఎనాలిసిస్ కండక్ట్ చేసి దాని మూలంగా 2 శాతం డెఫిసిట్ ఉన్నప్పటికీ కూడా at the end of May, 2001, 11.73 meters as against 12.27 meters .... డిఫెరెంట్ ఏరియాలలో డిఫెరెంట్ గా ఉన్నాయి. On an average, the department has given certain figures. If the Hon'ble Members so desire about the detailed information with regard to the ground water table in various districts, I am ready to submit to them afterwards.

## ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం

ప్రశ్న నెం .127(256)

శ్రీ తాడిశెట్టి వెంకట రావు (గుంటూరు – 2)– గౌరవనీయులైన పాఠశాల విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. ఎస్.ఎస్.సి. పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలలలోని ఉత్తీర్ణత శాతం చాలా తక్కువగా వున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే దీనిని మెరుగుపరిచేందుకు తీసుకోవాలని ప్రతిపాదించిన చర్యలు ఏమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీమతి ఎస్.రాజ్యలక్ష్మి):**

అ. 2004, ఎస్.ఎస్.సి. పరీక్షలలో యావత్ రాష్ట్ర ఉత్తీర్ణత 80.41 శాతం ఉండగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత 68.42 శాతంగా ఉంది.

ఆ. ప్రభుత్వ/జిల్లా పరిషత్ పాఠశాలల నుండి నిపుణులైన ఉపాధ్యాయులను తీసుకోవడం ద్వారాను, శిక్షణ కళాశాలల నుండి సమర్థవంతమైన సిబ్బందిని డెప్యూట్ చేసుకోవడం ద్వారా విద్యార్థులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక కోచింగు ఇవ్వడానికి సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారులు ప్రత్యేక, రెమిడియల్ తరగతులను నిర్వహిస్తున్నారు.

ఉ.9.50

MR.SPEAKER: Please take your seat. Nobody will get the mike. Please take your seat. I will not call any body. P.Janardhana Reddy Garu, please take your seat. I will not allow anybody. It is already 9.50 a.m. Gade Venkat Reddy Garu, it is your question. చాలా మంది అడుగుతారండి , ఐయామ్ సారీ, మీరు

కూర్చొండి. దయచేసి మీరు కూర్చొండి. జనార్దనరెడ్డిగారు మీరు కూర్చొండి ఒక్కొక ప్రశ్నకు ఒక్కొక పద్ధతి ఉండదు. కొన్ని పద్ధతులు ఉంటాయి. ప్రొసీజర్సు ఉంటాయి మీరు కూర్చొండి, మీ డిమాండ్సు అన్నిటికి మంత్రిగారు జవాబు చెబుతారు. I am sorry. Please take your seats. Venkat Reddy Garu, your questions have been answered adequately. What more do you want? I cannot go on like this. Janardhana Reddy Garu, you have to know. This is not the way. Please take your seat. I am not allowing anybody. This is not proper. Kindly take your seats.

(INTERRUPTIONS)

SRI P.SHASHIDHAR REDDY(Medak): We demand for the House Committee.

MR.SPEAKER: Please take your seat. I have to follow the procedures. No. I am sorry. I will not allow anybody. Minister Garu, are you ready for the enquiry? That is the question.

(Interruptions from the Members belonging to the Ruling Party)

MR.SPEAKER: Please take your seats. I have called the Minister for Rural Development. Janardhana Reddy Garu, kindly take your seat. I have to follow some procedures. I cannot allow like this. Venkat Reddy Garu, I cannot allow like this. I am sorry. గాదె వెంకటరెడ్డిగారు మీరు డిమాండ్ పెట్టారు, మీ దగ్గర ఉన్న సమాచారం పాస్ ఆన్ చేశారు. I have called the Minister. I know it is important. But we have Rules and Regulations. We have to follow them. I have called Minister for Rural Development. No. I am not allowing anybody.

SRI P.SHASHIDHAR REDDY: We demand for the House Committee.

MR.SEPAKER: I have called the Minister for Rural Development. Please take your seat.

SRI D.SRINIVAS: I was very very specific from the beginning. For any type of enquiry, I am prepared, provided there are specific complaints. నేను ఎప్పుడు కూడా అవకతవకలకు సిద్ధంగా లేను. I am still of the feeling that if there are any specific complaints, we are ready for any sort of enquiry or the House Committee. If there are specific complaints, yes we will have to go into it. I have no objection. If the mood of the House is for the House Committee, I have no objection. But basically, ప్రతిదానిని జనరలైజ్ చేస్తూ పోతే బాగుండదు. చూసే వాళ్లకి బాగుండదు. There should be specific complaints. జనరల్‌గా ప్రతి దానికి హౌస్ కమిటి అనడం, స్పెసిఫిక్ కంప్లైంటుతో ముందుకు రండి.

MR.SPEAKER: Gade Venkat Reddy Garu, the Minister has been very clear. Any specific complaints, he says, he gets it enquired. Beyond this, if you want to add anything else, you can.

శ్రీ గాదె వెంకటరెడ్డి: అధ్యక్షా, తమరికి ఒకటి మనవిచేయాలి. ఈ స్కీమ్ అంత కూడా ఆవకతవకలు జరిగాయి. డబ్బు దుర్వినియోగం అయినదని ఎలిగేషన్ చేస్తున్నాము. ఏ ఆశయంతో ప్రారంబించామో ఆ ఆశయం నెరవేరకుండా పోయింది. వ్యవసాయ కూలీలతో పనిచేయకుండా ప్రొక్లైన్‌లతో పనిచేశారు. మంచినీటి సమస్య పరిష్కారం కొరకు నీరు మీరు కార్యక్రమం ప్రారంబించారు. ఆ కార్యక్రమం జరగలేదు. బోర్లు అన్ని ఎండిపోయాయి, ఈ విధంగా ఎలిగేషన్సు చేస్తాపుంటే, స్పెసిఫిక్ ఎలిగేషన్ దాంట్లో హౌస్ కమిటి వేయండి, ఆంధ్రప్రదేశ్ అంతటా కంప్లైంట్సు వస్తాయి.దీంట్లో ఖచ్చితంగా అవకతవకలు జరిగాయి . ఏజన్సీలు కూడా ఉన్నాయి, యాదయ్య పేరుతో ఒక చెరువు, పుల్లయ్యపేరుతో ఇంకొ చెరువు, ఆ విధంగా చేసి మట్టిని అమ్ముకున్నారు. There are specific complaints from all over the State. It is not a question of one village or the other. I am telling about the entire State. This is a specific allegation. I have already given in writing in the year 2001. But no action has been taken. I request the Hon'ble Minister through you to appoint a House Committee. I hope he will concede to our request and appoint a House Committee.

SRI D.NARENDRA KUMAR(Ponnur): Sir, I am on a Point of Order?

MR.SPEAKER: Yes. under what Rule?

SRI D.NARENDRA KUMAR: This is not the first time. This is the third occasion. అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులుగా మేము ఏదన్నా చేస్తే దానికి ఒక అర్థం వుంది. Under Rule 302 of the Rules, I am raising a Point of Order. I am requesting the Hon'ble Speaker to give a specific Ruling on this. మీరు ఎంక్వైరీ కావాలంటే వేసుకోండి మాకు ఏమి అభ్యంతరం లేదని మా లేడరు గారు చెప్పారు. పోయిన సారి కూడా పనికి ఆహారం పథకం క్రింద చర్చ జరిగింది. ఆ రోజు మొదట మంత్రిగారు ఎంక్వైరీ అవసరం లేదని అన్నారు. తరువాత ఇంత పెద్ద పెద్ద వాళ్లు ఉన్నారా? మాకు తెలియదు అన్నారు, ఎంక్వైరీ కావాలన్నారు. ఈసమస్య మొత్తం మీద సభయొక్క మొత్తం సమయం వృధా అవుతుంది. కాబట్టి నేను కోరేది ఏమంటే శ్రీనివాస్‌గారిని వారి పక్ష సభ్యులే ఎందుకు ఇబ్బంది పెడుతున్నారో నాకు అర్థంకావాడం లేదు. ఏ ఉద్దేశ్యంతో ఇబ్బంది పెట్టే ఆలోచన చేస్తున్నారో అర్థం కావడం లేదు. అపోజిషన్ పార్టీగా తెలుగుదేశం పార్టీ పరంగా మాకు ఏమి అభ్యంతరం లేదని చెప్పారు. మీరు చాలా సమయం ఇచ్చారు. దాని మీద సూచనలు ఇచ్చారు. స్పెసిఫిక్‌గా వుంటే ఎంక్వైరీ చేయిస్తామని మంత్రిగారు సమాధానం చెప్పడం జరిగింది. అధికార పక్షం మిమ్ములను ఇబ్బంది పెడుతున్నారు. అధికార సభ్యులుగా ఉన్నప్పుడు వారు స్పీకర్‌ని గౌరవించి సభను నడిపించి సహకరించే బాధ్యత మాకు ఎంతో అధికార పక్ష సభ్యులకు కూడా అంతే ఉంది దయచేసి సమయం వృధాకాకుండా చూడాలి.

ఉ.10.00

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఫస్ట్ పాయింట్ ఏమంటే క్వశ్చన్ అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటూ ఉండదు. యువకుడు కాబట్టి అవకాశం ఇచ్చారు. రెండవ మాట ఏమి చెప్పారంటే అధికారపక్ష సభ్యులు మిమ్మలిన ఇబ్బందిపెడుతున్నారని చెప్పారు. ఎవరు ఇబ్బందిపెడుతున్నారో, ఎవరు స్పీకర్ పోడియంవద్దకు వెళ్లి బల్ల పగలగొట్టేట్లుగా గుద్దారో దేశం అంతా, జనం అంతా చూస్తున్నారు. దానిని వక్రీకరించి అధికారపక్ష సభ్యులు మిమ్మల్ని ఇబ్బందిపెడుతున్నారు, మేము చాలా సహకరిస్తున్నామని చెప్పటం సవ్యమైన మాట కాదు. ప్రభుత్వానికి సంబంధించినంతవరకు ఏ సందర్భంలోనైనా విచారణ జరపటం అవసరమని ప్రభుత్వం భావించినప్పుడు సభ్యుల సూచన మేరకు విచారణ జరిపించటానికి వారి పర్మిషన్ అవసరం లేదు. రికార్డ్స్‌ను straighten చేయటం కోసం చెబుతున్నాను. అప్పుడు మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. యాక్షన్ తీసుకున్నారు, ఫర్దర్ ఎంక్వైరీ అవసరం లేదని మంత్రిగారు చెప్పారు. కాని అన్ని పార్టీలనుండి పర్సిస్టెంట్‌గా డిమాండ్ వచ్చింది. అధికారపక్ష సభ్యులనుండి వచ్చిన డిమాండ్‌ను ప్రభుత్వం ఖాతరుచేయలేదు. కాని ప్రతిపక్ష నాయకులు, మాజీ ముఖ్యమంత్రివర్యులైన చంద్రబాబునాయుడుగారు లేచి ఏమని మాట్లాడారో ఒక్కసారి రికార్డ్స్ చూడండి. జుడిషియల్ ఎంక్వైరీ వేయండి, ఎందుకు వేయరని అంటే మాకు ఇష్టం లేకపోయినప్పటికీ, మీ కోరిక మేరకు వేయవలసి వచ్చిందని చెబుతున్నాను.

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా,............ (అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, సభలో స్పీకర్‌గారిని ఎవరు ఇబ్బందిపెడుతున్నారో జనానికి అందరికీ కనపడుతోంది. వారికి పర్మిషన్ ఇచ్చారు. వారు మాట్లాడుతుంటే మేము మాట్లాడలేదు. మాకు పర్మిషన్ ఇచ్చారు. మేము మాట్లాడుతుంటే మధ్యలో లేచి అడ్డగోలుగా మాట్లాడుతూ సభను పాడుచేసేందుకు ప్రయత్నం చేస్తూ, సభా సమయాన్ని వృథా చేసేందుకు ప్రయత్నం చేస్తూ, సభా మర్యాదలను అతిక్రమించేందుకు ప్రయత్నం చేస్తూ ఏవో కాకమ్మ కబుర్లు చెబితే ఎట్లా? చాలామంది చాలా ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలన్నింటినీ కూడా.................... (అంతరాయం)

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా, ..................... (అంతరాయం)

MR. SPEAKER: Please take your seat. పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేసిన తరువాత కూర్చోవాలి. ప్లీజ్ కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య: సభలో ఈవిధంగా వ్యవహరించే ఒకరిద్దరు సభ్యులను మీరు నేమ్ చేయకపోతే సభా కార్యక్రమాలు సక్రమంగా జరగవు. దయచేసి ఆలోచించండి. నేమ్ చేసి చర్యలు తీసుకుంటే తప్ప దీనికి అడ్డుకట్టపడదు. అధ్యక్షా, నీరు-మీరు కార్యక్రమానికి సంబంధించినంతవరకు చాలా సంఘటనలు జరిగాయి. చాలా అవినీతి చోటుచేసుకుందనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వం వైపునుండి స్పష్టంగా తగు విచారణ చేస్తాము, ఇండివిడ్యువల్‌గా చెప్పిన కేసులపైన కూడా విచారణ చేస్తామని చెప్పారు. సమగ్రమైన సమాచారాన్ని సేకరించిన తరువాత, బహుశా మంత్రిగారు మొత్తం కలిపి చూసిన తరువాత అవసరమైతే ఏ చర్య తీసుకోవటానికైనా వెనుకాడరని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి: అధ్యక్షా, వాస్తవమైన విషయాలు చెప్పాలి, అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: Let the technicalities not come in the way. ఇటువైపునుండిగాని, అటువైపునుండిగాని బేసికల్‌గా ఎంక్వైరీ కావాలనే ఒక ప్రధానమైన ఇష్యూ రెయిజ్ చేశారు. జుడిషియల్ ఎంక్వైరీ, హౌస్ కమిటి, any other form of enquiry కావాలని అడిగారు. స్పెసిఫిక్ పాయింట్ ఉంటే ఎంక్వైరీ చేస్తామని మంత్రిగారు చెప్పారు. I have gone through the mood of the House.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి: హౌస్ కమిటి వేయమనండి. సమగ్రంగా దర్యాప్తు చేయమనండి. సభలో సమయమంతా ఆరోపణలు, ప్రత్యారోపణలతో వృథా అయిపోతోంది. పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్, ఒక్కసారి అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: Everybody has submitted enough. Please take your seats. On behalf of the House, I have informed the Hon'ble Minister. He is responding to it.

SRI D. SRINIVAS: Sir, it is not that I am not serious about the misappropriation. అవకతవకలు జరిగాయి, నేను కాదని అనటంలేదు. నేను స్పెసిఫిక్‌గా చెప్పిందేమంటే ప్రత్యేకంగా ఇటువంటి కార్యక్రమాల్లో అవకతవకలు చేసిన దానికంటే పాపం మరొకటి లేదు. అంటే వేరేదాంట్లో చేయమని కాదు. ఒక మంచి ఉద్దేశ్యంతో ప్రపంచంలోని ఎన్విరాన్‌మెంటలిస్ట్‌లు అందరూ దీనిపై ఆలోచన చేస్తున్నారు. మన దేశంలో కూడా ఇటువంటి ఎన్నో చక్కటి కార్యక్రమాలు చేపడుతున్న సమయంలో, I wanted to be little specific on this issue. If the mood of the House is for the House Committee, I have no objection to constitute a House Committee. I am agreeing for the House Committee.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, దీనిని నేను వెల్‌కమ్ చేస్తున్నాను. నేను జుడిషియల్ ఎంక్వైరీ అడిగాను. ఏ ఎంక్వైరీ వేసినా మాకు బాధలేదు. అధికారపక్షం నుండి ఇంతకుముందు విన్నాము. ఇక్కడ హౌస్ కమిటి వేయటం, బయటకు వెళ్లి తెలుగుదేశంపార్టీవారు అడిగారు కాబట్టి మేము ఎంక్వైరీ వేశామని, మరలా వారు అడుక్కుంటే ఎంక్వైరీ విత్‌డ్రా చేసుకుంటామని చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ మిమ్మల్ని అడుక్కునే పరిస్థితిలో లేదు. ఏ ఎంక్వైరీ వేసి మీరు చర్యలు తీసుకున్నప్పటికీ మేము అడ్డంరాము. మీ చేతుల్లో అధికారం ఉంది. మీ చేతుల్లో ప్రభుత్వం ఉంది. ఎక్కడ ఏ తప్పు జరిగినా దానిని సరిచేయండి, యాక్షన్ తీసుకోండి. కాలయాపనచేయటం కోసం, బురదచల్లటం కోసం మీరు కావాలని

ఆరోపణలు చేయటం మంచిది కాదు. నేను చాలా స్పష్టంగా చెప్పాను. మీకు ఎక్కడైనా అనుమానం ఉంటే వాటిపై యాక్షన్ తీసుకోండి. ఎంక్వైరీ వేసుకోండి. మేము అడ్డు రావటంలేదు. మేము వెల్‌కమ్ చేస్తున్నాము.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు ఒక్క మాట స్పష్టం చేశారు. విచారణ చేసుకోండనే మాట స్పష్టం చేశారు. మేము వారు చెప్పని మాటలను వారికి ఆపాదించే ప్రయత్నం ఎప్పుడూ చేయలేదు, ఎప్పుడూ చేయం కూడా. మొన్నటి సంఘటన తమరు ఒక్కసారి గుర్తుచేసుకోండి. జుడిషియల్ ఎంక్వైరీ వేయమని వారు ఇక్కడ చెప్పిన తరువాతే అది వేయటం జరిగింది. ఆ ఎంక్వైరీ వేసేముందుకు కూడా చెప్పాము. నిజానికి మేము వేయకూడదని అనుకున్నాము. ముఖ్యమంత్రిగారు, పంచాయితీరాజ్‌శాఖామంత్రిగారు, నేను కూర్చుని దీనిపై మాట్లాడుకున్నప్పుడు ఎంక్వైరీ వేయకూడదనే అనుకున్నాము. కాని మీరు ఇన్‌సిస్ట్ చేశారు కాబట్టే వేశాము.

డా. ఎన్. జనార్దనరెడ్డి(నాగర్ కర్నూల్): ఎందుకు వారికి మా మీద అంత దయ.

శ్రీ కె. రోశయ్య: జనార్దనరెడ్డిగారూ, మీరు కొంచెం ఓపిక పట్టండి. ప్రతిపక్ష నాయకులు మాట్లాడేప్పుడు కూడా ఇదేవిధంగా అడ్డుతగలమనే విధంగా మమ్మల్ని మీరు ప్రోత్సహిస్తున్నారా? ఇదేమి పద్ధతి? వారు మాట్లాడుతుంటే మేమెంత గౌరవప్రదంగా విన్నాము, ఎంత మౌనంగా విన్నాము. అధ్యక్షా, మీరు కొంచెం సీరియస్‌గా ఆలోచించాలి. ఒకరిద్దరికి ఎక్కడైనా ఒకచోట ఫుల్‌స్టాప్ పెట్టకపోతే ఈ సభ సవ్యంగా నడవదు. మిస్‌బిహేవ్ చేస్తే నన్ను కూడా నేమ్ చేయమని కోరుతున్నాను. సభ చూస్తుంది, జనం అంతా చూస్తున్నారు. ప్రతిపక్ష నాయకులు ఇప్పుడు ఒక మాట అన్నారు. లోపల మేము ఏది వేసుకున్నా సరేనంట, బయటకు వెళ్లి వారు కోరినందువల్లే వేశామని మేము చెబుతున్నామంటూ తప్పుపడుతున్నారు. దయచేసి గుండెమీద చెయ్యి వేసుకుని మాట్లాడమని చెబుతున్నాను. సభ జరిగిన తరువాత బయటకు వెళ్లి ప్రెస్ కాన్ఫరెన్స్‌పెట్టి వారిని జైలులో పెట్టటానికే, వారిపై కక్ష సాధించటానికే విచారణ చేస్తున్నామనే విధంగా మాట్లాడారా, లేదా? మీరు ఆవిధంగా మాట్లాడిన తరువాత జవాబు చెప్పవలసిన నైతిక బాధ్యత ఉండి జవాబు చెప్పాము. ''అయ్యా, మాకు ఇష్టంలేదు, మేము ఇది కోరుకోలేదు, మీరే డిమాండ్ చేశారు, రికార్డ్స్ చూడండి, అప్పుడు కూడా అక్కరలేదనే చెప్పాము, యాక్షన్ తీసుకున్నారు కాబట్టి no further action is necessary అని చెప్పాము, కాని వారే ఎంక్వైరీ కోసం ఇన్‌సిస్ట్ చేశారు, ఆ మాటను వక్రీకరించి చెబితే to straighten the records నేను మాట్లాడుతున్నాను తప్ప మరొకటి కాదు'' అని ఆనాడు చెప్పాను. ''అట్లా అయితే, మీకుఇష్టం లేకపోతే మానుకుంటారా'' అని ఎవరో అడిగారు. ''No objection, చర్చ జరిగినప్పుడు ఆవేశంలో ఉన్నాము, అక్కర్లేదని సభలో అంటే ఒప్పుకుంటాము'' అని చెప్పాను. అధ్యక్షా, గౌరవసభ్యులు చంద్రబాబునాయుడుగారు మామూలుగా వరండాలో ఏదైనా మాట్లాడితే వారితో తిరిగి మాట్లాడటానికి ఎటువంటి అభ్యంతరం లేదు, మాట్లాడతాను. వారుపట్ల గౌరవం ఉంది. కాని సభలో చర్చ జరిగి దానిపై సభా తీర్మానం అయినప్పుడు నేను, వారు దానిపై ప్రక్కన మాట్లాడుకోవటం జరిగేది కాదు. అందుకనే నేనేమి చెప్పానంటే సభలో ప్రస్తావించి, దానిపై అక్కర్లేదంటే సభ అనుమతితో దానిని విత్‌డ్రా చేసుకోవటానికి సాధ్యమౌతుంది తప్ప మిమ్మల్ని విత్‌డ్రా చేయటానికి కాదు.

ఉ.10.10

అధ్యక్షా, ఎక్కడైనా బ్లాక్ మెయిలింగ్ అంటే ఎవరినైనా బెదిరించి ఏదైనా పని చేయించుకోవడం కోసం చేస్తారు. కాని ఇక్కడ విత్‌డ్రా చేసుకొమ్మని కోరడం కూడా బెదిరింపు అంటే ఎలా? ఐ జస్ట్ వాంటెడ్ టు బి రెస్ట్రైంట్........ఈ ప్రభుత్వం ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలు చేపట్టడానికి గాని, విచారణలు మాత్రమే చేయించడానికి కాని రాలేదు. సభ్యులు ఈ విషయంలో అనేక అవకతవకలు జరిగాయని, దానిపై విచారణ చేయించాలని ప్రభుత్వాన్ని కోరినప్పటికీ మంత్రి గారు అందుకు వెనకా ముందు ఆలోచించారే కాని వెంటనే కమిటీని వేయలేదు. ఈ ప్రభుత్వం కేవలం విచారణలతోనే కాలక్షేపం చేయడానికి రాలేదు. గతంలోకంటే

మెరుగైన పాలన ఈ ప్రభుత్వం అందిస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు. మేము ఆ సదుద్దేశంతోనే పరిపాలన సాగిస్తున్నాము కాని విచారణలతో కాలక్షేపం చేయడానికి కాదు. సభ్యులు మరీ మరీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో ప్రజల సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతోనే, ప్రజల క్షేమం దృష్టిలో పెట్టుకునే విచారణలకు ఆదేశించడం జరుగుతున్నది కాని కేవలం కాలక్షేపం కోసం కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. వెంకటరెడ్డిః అధ్యక్షా, అటువైపు వారు ఆరోపణలు చేశారని ఇటువైపు వారు, ఇటువైపు వారు ఆరోపణలు చేశారని అటువైపు వారు పరస్పరం ఆరోపణలు చేసుకోవడంతో విలువైన సభా సమయం వృథా అవుతున్నది. దాని వల్ల ఇంతవరకు డిమాండ్ల మీదకూడా చర్చ ప్రారంభం కాలేదు. ఈ విధంగా సమయం వృథా కాకుండా అందరు సహకరించవలసిన అవసరమున్నది.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇప్పటి వరకు ప్రభుత్వం ఉత్సాహంగా నాలుగు ఎంక్వయిరీలను వేసింది. సంఘీ ఇండ్రస్ట్రీస్‌లో జరుగుతున్న చైల్డ్ లేబర్ గురించి చాల స్పష్టంగా మేము చెప్పినప్పటికీ అక్కడ మాత్రం ఎంక్వయిరీకి ఆదేశించలేదు. దీనిని బట్టే అర్థమౌతున్నది ప్రభుత్వం ఏవిధంగా స్పందిస్తున్నదో. కాబట్టి సంఘీ ఇండ్రస్ట్రీస్‌లో జరుగుతున్న బాలకార్మిక వ్యవస్థ మీద కూడా స్పందించాలని కోరుతున్నాను.

## ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం

ప్రశ్న నెం .127(256)

శ్రీ తాడిశెట్టి వెంకట రావు – గౌరవనీయులైన పాఠశాల విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. ఎస్.ఎస్.సి. పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలలలోని ఉత్తీర్ణత శాతం చాలా తక్కువగా వున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే దీనిని మెరుగుపరిచేందుకు తీసుకోవాలని ప్రతిపాదించిన చర్యలు ఏమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి)ః**

అ. 2004, ఎస్.ఎస్.సి. పరీక్షలలో యావత్ రాష్ట్ర ఉత్తీర్ణత 80.41 శాతం ఉండగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత 68.42 శాతంగా ఉంది.

ఆ. ప్రభుత్వ/జిల్లా పరిషత్ పాఠశాలల నుండి నిపుణులైన ఉపాధ్యాయులను తీసుకోవడం ద్వారాను, శిక్షణ కళాశాలల నుండి సమర్థవంతమైన సిబ్బందిని డెప్యూట్ చేసుకోవడం ద్వారా విద్యార్థులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక కోచింగు ఇవ్వడానికి సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారులు ప్రత్యేక, రెమిడియల్ తరగతులను నిర్వహిస్తున్నారు.

## ప్రైవేటీకరణ భావనను మార్పుచేయుట

L.A.Q No. 128 (412)

sri Yanamala Ramakrishnudu (Tuni), P.Keshav, P.Narayanaswamy Naidu (Bhogapuram), G.Srinivasa Rao (Chennur)- Will the Chief Minister be pleased to state:

a) Whether the Government is planning to change the concept of privatisation;
b) if so, the details thereof?

**ON BEHALF OF HON'BLE CHIEF MINISTER, MINISTER FOR COMMERCIAL TAXES (SRI KONATHALA RAMA KRISHNA):**

a) No Sir, but Government will ensure that reforms is carried forward with a human face.

b) Does not arise.

శ్రీ పి. కేశవ్‌: స్పీకర్ సర్, మంత్రి గారు ప్రైవేటీకరణనుకొనసాగిస్తామని స్పష్టంగా తేల్చి చెప్పారు. వారి గవర్నమెంటుకూడా ప్రైవేటైజేషన్ పాలసీని కొనసాగిస్తుందని మంత్రి గారు చెప్పారు.అయితే వారి మానిఫెస్టోలో చెప్పినట్లు వాళ్ల ప్రభుత్వంలో పబిక్ రంగ సంస్థలను మూసివేసేది ఉండదని, అలాగే నష్టాల్లో నడుస్తున్న వాటిని పునరుద్ధరించడానికిపునరావాస బోర్డును ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆ విధంగా నష్టాల్లో వున్న వాటి పునరుద్దరణ కోసం ఎప్పటిలోగా ఈ పునరావాస బోర్డును ఏర్పాటు చేస్తారో చెప్పాలని కోరుతున్నాను. అదేవిధంగా ఈ ప్రభుత్వంలో ఎన్ని ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేయాలని నిర్ణయం తీసుకున్నది, ఎన్ని సంస్థలను ప్రైవేటైజేషన్ చేయడానికి నిర్ణయం తీసుకున్నదో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, ఈ ప్రశ్న వేసిన వారికి చెప్పేదేమంటే ఈ ప్రైవేటైజెషన్ కాన్‌సెప్ట్ వారి గవర్నమెంటు నుండే అమలవుతున్నది కాబట్టి దాని స్పిరిట్ ఏమిటన్నది వారికే బాగా తెలుసు. వాస్తవానికి that is human face.అధ్యక్షా, వాస్తవంగా చెప్పాలంటేఆంధ్ర రాష్ట్రం పునర్వ్యవస్థీకరణ ప్రాజెక్టు దిగువన పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌ను రిఫార్మ్స్ ద్వారా బాగుచేయడం. As such, there is no privatisation policy. అందువల్ల ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. ప్రైవేటైజెషన్ పాలసీ అంటే ఏమీ లేదు. పబ్లిక్ సెక్టార్ రిఫార్మ్స్ మటుకు వుంది. అందులో ఒక పార్ట్ ప్రైవేటైజేషన్. అందువల్ల మా ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు ఈ పాలసీ మీద స్టడీ చేస్తున్నది. ఎగ్జామిన్ చేసిన అనంతరం తప్పనిసరిగా అవసరానికి అనుగుణంగా ఈ రిఫార్మ్స్‌లో మార్పులు తీసుకురావడానికి చర్యలు తీసుకుంటుంది. ఏపైనా ప్రభుత్వ రంగ సంస్థలను రెవైవల్ చేయాలా లేక మూసివేయాలా అనే నిర్ణయం ఇంతవరకు తీసుకోలేదు. అయితే గత ప్రభుత్వంలో 35ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. కావాలంటే ఆ పేర్లు కూడా తెలియజేస్తాను. ఈ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను రెవైవల్ చేయాలన్నా రీస్ట్రక్చర్ చేయాలన్నావాటికున్న అవకాశాలన్నింటినీ పరిశీలించి తీసుకుంటుంది. ఇది చాలా సున్నితమైన మరియు ప్రాముఖ్యత కలిగిన అంశం కాబట్టిఎటువంటి నిర్ణయం తీసుకున్నా ట్రాన్‌పరెంట్‌గా అన్ని విషయాలను చర్చించి ఆచి తూచి నిర్ణయం తీసుకోవాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ఉంది. కేంద్రంలో ఇప్పటికే ఇందుకు సంబంధించి డిజిన్వెస్ట్‌మెంట్ సెక్రటేరియట్‌ను కూడా మూసివేయడం జరిగినందున రాష్ట్రం కూడా ఈ విషయంలో reforms with human face అనే భావంతో ఆలోచిస్తుంది.

శ్రీ పి. కేశవ్‌: అధ్యక్షా, మంత్రి గారు సుదీర్ఘంగా చెప్పారు. అక్కడ మన్మోహన్ సింగ్ గారు reforms with human face అంటున్నారు. ఇక్కడ మన రాష్ట్రంలో కూడా చంద్రబాబు నాయుడు గారు reforms with human face అనే దృక్పథంతోనే అమలు చేశారు. ఇప్పుడు ఈప్రభుత్వం కూడా అదే మాట అంటున్నది. ఈ హ్యూమన్ ఫేస్ అనే దానికి సరియైన డెఫినిషన్ ఏమిటో చెప్పాలని కోరుతున్నాను. ఎన్ని సంస్థలను మీరు ప్రైవేటీకరణ చేయాలనుకుంటున్నారు అన్న దానికి స్పష్టమైన సమాధానం

రాలేదు. ఈ ప్రభుత్వం ప్రైవేటీకరణ  చేయకుండా ఇబ్బందులనెదుర్కొంటున్న సంస్థలను ఆదుకోవడానికి ఒక పునరావాస బోర్డును ఏర్పాటు చేస్తామని వారి మానిఫెస్టోలో చెప్పడం జరిగింది. అటువంటి బోర్డును ఎప్పటిలోగా ఏర్పాటు చేయాలో స్పష్టంగా చెప్పాలని కోరడం జరిగింది. దానికి స్పష్టమైన సమాధానం రాలేదు.

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, వారి ప్రశ్నకు నేను చెప్పిన సమాధానం ఒకసారి గమనిస్తే బాగుంటుంది. నేను ఈ ప్రభుత్వం ప్రైవేటైజేషన్ చేసే ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పాను. గత ప్రభుత్వమే 35 సంస్థలను ప్రైవేటైజ్ చేయాలనే నిర్ణయం తీసుకుంది. వాటిని మేము రెవ్యూ చేస్తున్నాము. తప్పనిసరిగా ఈపరిశ్రమలపైనకేస్- బై -కేస్   రెవ్యూ చేసి తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, ఆ 35 సంస్థల పేర్లేమిటో మంత్రి గారిని చెప్పమనండి........

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. Still under examination. వారు తీసుకున్న నిర్ణయాలను ఎగ్జామ్ చేసి వాటిని రివైవల్ చేయాలా, లేక రీస్ట్రక్చర్ చేయాలా లేక ఏమైనా మార్పులు చేయాలా అన్నది నిర్ణయించడానికి తప్పనిసరిగా  అన్ని విషయాలనుకేస్- బై -కేస్ స్టడీ చేసి నిర్ణయించడం జరుగుతుంది. అందులో ఎటువంటి హెసిటేషన్ లేదు.  ఎందుకంటే కేంద్రంలో ఈ మధ్య ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు.మన రాష్ట్రంలో కూడా ఈ రిఫార్మ్స్‌ను సక్రమంగా అమలు చేయడానికి ఏరకంగా చేయాలన్న దానిని కేంద్రంలో అనుసరించబోయే ఇండస్ట్రియల్ పాలసీని అనుసరించి ఏ ఒక్క ఉద్యోగికి కూడా ఆటంకం కలగని విధంగా, కార్మికుల, ఉద్యోగుల ఇంటరెస్ట్‌ను కాపాడడానికి వీలుగా తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

ఉ.10.20

## నల్లమడ అడవిలో వెదురు నరకివేతపై నిషేధం

**ప్రశ్న నెం . 129( 310)**

**శ్రీ ఇ . ప్రతాపరెడ్డి (ఆత్మకూరు)**– గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమారం తెలియజేస్తారా:

ఎ) నల్లమల అడవిలో  వెదురు నరకడాన్ని నిషేధించి నందున కర్నూలు జిల్లాలో వేలాది మంది ఉపాధి కోల్పోయిన విషయం వాస్త వమేనా?

బి) ఈ నిషేధం వల్ల అనేక గ్రామ, కుటీర పరిశ్రమలు మూతపడిన విషయం కూడా వాస్తవమేనా?

సి) అయితే, నిషేధాన్ని ఎత్తివేయడానికి తీసుకున్న చర్యలేమిటి?

**అడవులు, పర్యావరణ శాఖ మంత్రి(శ్రీ ఎస్. విజయరామరాజు):**

ఎ) లేదండీ.

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

సి) ఈ ప్రశ్న ఉత్పన్నం  కాదు.

శ్రీ ఇ . ప్రతాపరెడ్డి ః అధ్యక్షా, నల్లమల అడవిలో వెదురు నరకడాన్ని నిషేధించి నందున కర్నూలు జిల్లాలో వేలాది మంది ఉపాధి కోల్పోయిన విషయం వాస్తవమేనా? అని అంటే మంత్రిగారు ఎంతో నిర్దాక్షిణ్యంగా 'లేదండీ' అన్నారు. ఈ నిషేధం వల్ల అనేక గ్రామ, కుటీర పరిశ్రమలు మూతపడిన విషయం కూడా వాస్తవమేనా? అంటే ' ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు ' అన్నారు. ఈ నల్ల మల అడవిలో వెదురు నరకడాన్ని ఆపడం వల్ల ఈరోజు వేలాది మంది ఉపాధి కోల్పోయారు. వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ఈ వెదురు కటింగ్ విషయంలో నిషేధం వుండడం వల్ల వెదురు కార్మికులు, రోజువారీ కూలీ చేసే వేలాది మందికి ఉపాధి ఉండదు. మొన్నటివరకు కూడా అది జరిగింది. మంత్రిగారికి సరైన సమాచారం ఇచ్చినట్లు లేదు. 1978లో టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ క్రింద ఈ ఏరియాను తీసుకోవడం జరిగింది. 1982లో దీన్ని అప్‌గ్రేడ్ చేశారు. ఈ ప్రాజెక్టు సర్కిల్ క్రింద 6 లక్షల హెక్టార్లుంటే అందులో నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద 3.56 లక్షల హెక్టార్లు, గుండ్ల భీమేశ్వరం (జిబిఎం) క్రింద సుమారు 40 వేల హెక్టార్లు మాత్రమే ఈ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ క్రింద చేశారు. అయితే నాన్ కోరియా ఏరియా క్రింద సుమారు రెండు లక్షల హెక్టార్లున్న మాట వాస్తవమేనా? ఇందులో ఎఫెక్టివ్ ఏరియాను తీసుకుంటె, అంటే బ్యాంబూ కటింగ్‌కు అనువైన ప్రదేశం ఈ రోజు నాన్ కోరియా ఏరియాలో ఉన్నది సుమారు 2721 హెక్టార్లుంది. మీకు 2004-2009 వరకు ఫారెస్ట్ డిపార్టుమెంటు వర్కింగ్ ప్లాన్స్ ఇవ్వడం జరిగింది. అందులో ఒక కోటి రూపాయలు ఖర్చు పెడితే రూ. 3కోట్ల రెవెన్యూ గవర్నమెంటుకు రావ డమే గాకుండా వేలాది మందికి ఉపాధి దొరుకుతుంది, చిన్నచిన్న కుటీర పరిశ్రమలను పైకి తీసుక రావడానికి అవకాశం ఉంటుంది, దీన్ని ఒకసారి పరిశీలించాలని కోరుతున్నాను. బ్యాంబూ కటింగ్‌ను ఎప్పుడు ఆపు జేశారంటే 1997లో జీ.ఓ. ఎంఎస్ .నెం . 39676 /97, తేది 25.9.97 నుంచి ఆపుజేశారు. అంటే ఇక్కడ 1997 వరకు బ్యాంబూ కటింగ్ వుంది. 1978లో రిజర్వ్ ఫారెస్ట్ క్రింద తీసుకొచ్చి 1982లో అప్‌గ్రేడ్ చేసినా 1997 వరకు నాగలూటి, బైర్లూటి, బెచ్చర్ల, అపరాజిగూడెం, పగిడి మొద లైన పన్నెండ్ కూప్‌లలో బ్యాంబూ కటింగ్ చేయడం జరిగింది. ఆఫ్‌కోర్స్, ఈ 12 కూప్‌లకు సంబంధించి సెంట్రల్ గవర్నమెంట్ పర్మిషన్ తీసుకోవచ్చు. అయితే నాన్ కోరియా ఏరియా విషయంలో సెంట్రల్ గవర్నమెంటు పర్మిషన్ అవసరం లేదు. అధ్యక్షా, వేలాది మందికి సంబంధించిన విషయం . పది సంవత్సరాల క్రితం ఫారెస్ట్ డిపార్టుమెంటు తయారుచేసిన రిపోర్టు ఇది. ఈరోజు నాన్ కోరియాలో ఆత్మకూరు ప్రాంతంలో మాత్రమే బ్యాంబూ కటింగ్‌కు పర్మిషన్ ఇవ్వడం లేదు. కొల్లాపూర్ రేంజ్‌లో వున్నటువంటి మద్దిలేటి,, చుక్కలకుంట లలో ఐదు వేల హెక్టార్లు, అదే విధంగా మార్కాపూర్ డివిజనులోని పెద్ద దోర్నాల, పెద్ద మంథనాల, చిన్న మంథనాలలో ఈరోజు బ్యాంబూ కటింగ్ జరుగుతోందా? లేదా? చెప్పా లని మంత్రిగారిని సూటిగా అడుగుతు న్నాను. ఈరోజు టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రక్కన వున్నటువంటి నాన్ కోర్ ఏరియా మార్కాపూర్ డివిజనులో బ్యాంబూ కటింగ్ జరుగుతోందా లేదా? ఈరోజు టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రక్కన వున్న బైర్లూటి - 1, 2, 3, వెలుగోడు - 1, 2, 3 నాన్ కోర్ ఏరి యాలో బ్యాంబూ కటింగ్‌కు పర్మిషన్ ఇవ్వమని కోరుతున్నాను. పర్మిషన్ ఇస్తే వేలాది మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి. దీనికి సంబంధించి సెంట్రల్ గవర్నమెంటు వరకు పోనవసరం లేదు. The State Government can give permission.

శ్రీ ఎస్. విజయరామరాజుః అధ్యక్షా, నేను చెప్పవలసిన సమాధానం కూడా వారే చెప్పారు కాబట్టి గౌరవ సభ్యులు ప్రతా పరెడ్డి గార్కి నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఆత్మకూరు ఏరియాలో గత మూడు సంవత్సరాల నుంచి వెదురు కటింగ్ లేదు. ఎందుకంటే సెంట్రల్ గవర్నమెంటు నుంచి వర్కింగ్ ప్లాన్స్ మంజూరు కావాలి, కాని గత మూడు సంవత్సరాల నుంచి మంజూరు కాలేదు. కారణమేమంటే, అక్కడ వెదురు బొంగులు ఎక్కువ నరకడం వల్ల అంతా అయిపోయి అక్కడ కటింగ్ చేయడం లేదు. ఈ సంవత్సరం we are getting that working plan permission from the Central Government. From October onwards, we will take up that operation.

శ్రీ ఇ . ప్రతాపరెడ్డిః అధ్యక్షా, ఈరోజు ఆత్మకూరు ఏరియాలో ఫిల్బికల్చర్ వే లో అంటే సైంటిఫిక్ వే లో ఈ వెదురు నరకడం వల్ల వైల్డ్ లైఫ్ మూవ్‌మెంట్ కూడా ఈజీగా వుంటుంది. గ్రాస్‌లోంచి వచ్చినటువంటి ఈ వెదురు అడ్డుగోలుగా రోజూ పెరుగుతూ వుంటుంది. ఈరోజు dead and diseased bamboo అలాగే ఉండడం వల్ల ఫారెస్ట్‌లో fire accidents జరగ

డానికి అవకాశం వుంది. దీన్ని దృష్టిలో పెట్టుకునే కర్ణాటకలో ఫిల్చి కల్చర్ వే లో అంటే సైంటిఫిక్ వే లో కోర్ ఏరియాలో బ్యాంబూను ఎక్స్‌ట్రాక్ట్ చేస్తున్నారు. బైర్లూటి, వెలుగోడు వంటి ప్రాంతాలలో వున్న నాన్ కోర్ ఏరియాలకు సంబంధించి స్టేట్ గవర్నమెంటు పర్మిషన్ ఇస్తే సరిపోతుంది. సెంట్రల్ గవర్నమెంటు వరకు పోనక్కర్లేదు. ఆత్మకూరు ఏరియాలో ఏవైతే బంద్ చేశారో వాటికి పర్మిషన్ ఇవ్వండి. అధ్యక్షా, ఆ ఏరియాలో త్రాగునీరు, సాగునీరు లేదు, ఇండస్ట్రీస్ లేవు. ఫారెస్ట్‌లో వున్న బ్యాంబూ కటింగ్‌కు కూడా పర్మిషన్ ఇవ్వకపోతే ఎలా? 2867 హెక్టార్లలో ఉన్న ఈ కూప్‌లకు సంబంధించి పర్మిషన్ ఇస్తే వేలాది మందికి ఉపాధి కలుగుతుంది, కుటీర పరిశ్రమలు బాగు పడుతాయి. మీరు పర్మిషన్ ఇవ్వవచ్చు, కావాలంటే ఈ విషయం గురించి మీ అధికారులను అడగండి. కర్ణాటకలో సైంటిఫిక్ వే లో ఎక్స్‌ట్రాక్ట్ చేస్తూ వాళ్లు స్టేట్‌కు రెవెన్యూ తెస్తున్నారు. ఇక్కడ మనం కేవలం ఒక కోటి రూపాయలు ఇన్వెస్ట్ చేస్తే రూ. 3 కోట్ల వరకు రెవెన్యూ తీసుకరావడమే గాకుండా ఈరోజు వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. మీరు ఎందుకు కన్సిడర్ చేయడం లేదు? ఏదో ఫారెస్ట్ అంటేనే అక్కడికి పోగూడదనే పద్ధతిలో వ్యవహరిస్తున్నారు.

శ్రీ ఎస్. విజయరామరాజు : అధ్యక్షా, చాలా స్పెసిఫిక్‌గా చెప్పాను. ఈ నల్లమల అడవి కర్నూల్, కడప, ప్రకాశం, మహబూబ్‌నగర్ మరియు నల్గొండ జిల్లాలలో దాదాపు 5500 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరించి వుంది. ఇందులో టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ 3852 చదరపు కిలోమీటర్ల వరకు వుంది. సుప్రీంకోర్టు డైరెక్షన్ ప్రకారం, భారత దేశ అటవి సంరక్షణ, వణ్య మృగాల సంరక్షణ చట్టం ప్రకారం ఈ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో చెట్లను నరకకూడదు. అయితే ఈ నల్లమల ఫారెస్ట్‌లో 3852 చదరపు కిలోమీటర్లు కాకుండా మిగిలిన భాగంలో 2003–2004 లో 32.76 లక్షల వెదురు బొంగును కట్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం అంటే 2004–2005 లో దాదాపు 43.38 లక్షల వెదురును నరకడం చేస్తున్నాం . దీని వల్ల కొన్ని వేల మందికి ఉపాధి దొరుకుతుంది. ఈ అక్టోబర్ నుంచి కర్నూల్ డివిజను, ఆత్మకూరు ప్రాంతంలో మేము ఈ వెదురు కటింగ్‌కు పర్మిషన్ ఇస్తున్నాం .

ఉ. 10.30

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి: అధ్యక్షా, అక్టోబర్ నుండి పర్మిషన్ యిస్తున్నామని చెప్పినందుకు ధన్యవాదాలు.

## వడగళ్ల వాన బాధితులకు నష్టపరిహారం చెల్లింపులో అవకతవకలు

ప్రశ్న నెం . 130( 85 – యక్స్)

శ్రీ యస్. రామలింగారెడ్డి (దొమ్మాట) – గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) వడగళ్ల వానకు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం చెల్లింపులో అవకతవకలు జరిగిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?
ఆ) నష్టపోయిన వాస్తవ బాధితులకు కాకుండా కొంతమంది ఇతరులకు నష్టపరిహారాన్ని చెల్లిస్తున్న విషయం వాస్తవమేనా?
ఇ) అయితే, వాస్తవ బాధితులకు నష్టపరిహారం అందేలా చూసేందుకు చర్య లను తీసుకోవడం జరుగుతుందా?

**రెవిన్యూ శాఖ మంత్రి ( శ్రీ ధర్మాన ప్రసాదరావు):**
అధ్యక్షా,

అ)లేదండీ.
ఆ) లేదండీ.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ యస్. రామలింగారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చూస్తూ వుంటే వడగండ్ల వాన సృష్టించిన బీభత్సం కంటే , నష్టం కంటే , గౌరవ మంత్రిగారి సమాధానం వల్ల బాధిత రైతుల హృదయాలు గాయపడుతున్నాయి. వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటల నష్టపరిహారం చెల్లింపు విషయంలో చాలా అవకతవకలు జరిగాయి. కేవలం 10 శాతం మాత్రమే న్యాయం జరుగుతోంది. దొమ్మాట నియోజకవర్గంలో ఎన్నికల అనంతరం, రిజల్ట్ రాకముందు కురిసిన వడగండ్ల వాన వల్ల వాస్తవంగా వరి చాలా నష్టపోయింది. పౌల్ట్రీ ఫారమ్స్, మేకలు, గొర్రెలు, కూరగాయ తోటలు కూడా దెబ్బతిన్నాయి. రెవిన్యూ అధికారులు, జిల్లా కలెక్టర్ పంట పొలాలను సందర్శించి పరిశీలించారు. కలెక్టర్ బాధపడ్డా పంటపొలాల యజమానులకు మాత్రం నష్టపరిహారం అందలేదు. బీడు పొలాలు వుంచుకున్న వారికి నష్టపరిహారం అందిన సందర్భాలు వున్నాయి. అవన్నీ పత్రికల్లో వచ్చాయి. పౌల్ట్రీ షెడ్స్ కూలిపోయి లక్షలాది రూపాయల నష్టం జరిగింది. వందలాది గొర్రెలు, మేకలు చనిపోయాయి. వారికి నష్టపరిహారం రాలేదు. వరి పంట నష్టపోతే చెరుకు పండించిన వారికి నష్టపరిహారం వచ్చింది. ఆ విషయం ఆర్.డి.వో దృష్టికి వచ్చింది. మండల సమావేశంలో చర్చ కూడా జరిగింది. మండల సమావేశంలో రెవిన్యూ అధికారి సభకు క్షమాపణ చెప్పారు. ఇటువంటి పొరబాట్లు మరలా జరగకుండా చూస్తామని , నిజమైన బాధితులకు నష్టపరిహారం అందేలా చూస్తామని ఆయన అన్నారు. ప్రెస్‌లో రికార్డ్ కూడా అయింది. నిజమైన బాధితులను వదిలివేసి మొక్కుబడిగా నష్టపరిహారం పేరుతో మరొకరికి యివ్వడం జరిగింది. ఇటువంటివి జరిగితే కరెక్ట్ కాదని మంత్రిగారు అనడం బాధాకరం . సరిఅయిన సాంకేతిక పరిజ్ఞానం లేని వ్యక్తులతో నష్టపరిహారం అంచనా వేయిస్తున్నారు. అందువల్ల వాస్తవంగా రావలసిన ఆర్థిక సహాయం అందుతున్నదా అన్న విషయం తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. సాంకేతిక పరిజ్ఞానం లేని వ్యక్తులు అంచనా వేయడంలో పర్సెంటేజ్ ఆఫ్ లాస్ సరిగా రికార్డ్ చేయలేకపోతున్నారు. విఏవోలతో నష్టపరిహారం అంచనా వేయించి , సరియగు వ్యక్తులకు రావలసిన నష్టపరిహారం అందేవిధంగా ఏర్పాటు చేయాలి. ఎంక్వయిరీ వేసి, నిజమైన బాధితులకు నష్టపరిహారం అందిస్తారా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, లాస్ట్ టైమ్ కూడా యిదే సభలో ప్రశ్న వచ్చినప్పుడు చెప్పాను. నష్టపరిహారం అనేది తక్కువగానే వుంటుందనే విషయం లో, సభలో మాట్లాడిన సభ్యులతో నేను ఏకీభవించాను. దీనికి సంబంధించి కొన్ని ప్రాంతాల్లో నిజమైన రైతాంగానికి అందలేదని చెబుతున్నారు. స్పెసిఫిక్‌గా గ్రామాల పేరు చెబితే దర్యాప్తు జరిపిస్తాము. జెన్యూయిన్ రైతులకు అందకపోతే అందించే ఏర్పాటు చేద్దాము. రెండున్నర ఎకరాల భూమికే నష్టపరిహారం యిస్తున్నారు. బిగ్ ఫార్మర్స్‌కు అయినా నష్టపరిహారం రెండున్నర ఎకరాల భూమికే లభిస్తుంది. ఇవన్నీ సెంట్రల్ గవర్నమెంట్ రూపొందించిన నిబంధనల మేరకు తయారు చేస్తాము. వరికి సంబంధించి నష్టపరిహారం చాలా తక్కువగా వున్న విషయం ప్రభుత్వం గమనించింది. కోళ్లు, గొర్రెలు చనిపోయినట్లుగా చెప్పారు. నిబంధనలకు లోబడి యివ్వవలసి వుంటే యిద్దాము. సంబంధిత జిల్లా కలెక్టర్‌కు పంపించి మరలా

దర్యాప్తు జరిపించి నిజంగా అందవలసిన ఫార్మర్స్‌కు అందకపోతే సహాయం చేసే ప్రయత్నం చేద్దామని , న్యాయం చేద్దామని మనవి చేస్తున్నాను.

మిష్టర్ స్పీకర్: పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్ నంబర్ 267(107) రెవిన్యూ మంత్రిగారికి సంబంధించి, ఫార్ములా వన్ కార్ రేసింగ్ కోర్స్ గురించి.

శ్రీ ధర్మాన శ్రీనివాసరావు: నాకు ముందుగా సమాచారం లేదు. రేపటికి పోస్ట్‌పోన్ చేస్తే చెబుతాను.

మిష్టర్ స్పీకర్: ప్రశ్న నంబర్ 267 (107) రేపటికి వాయిదా వేస్తున్నాను.

(ప్రశ్న నంబర్ 267 ( 107) వాయిదా వేయడం జరిగింది )

## విద్యుత్ ఉచిత సరఫరా

ప్రశ్న నెం. 119 ( 209)

శ్రీ నాగం జనార్ధనరెడ్డి, శ్రీ దూళిపాళ నరేంద్రకుమార్, శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు (నర్సాపూర్) , శ్రీ చిన్నం బాబు రమేష్ (ఎల్లవరం)– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) విద్యుత్ వినియోగదారుల్లో కొంత పరిమితి మేరకు గృహసంబంధ వినియోగదారులకు ఉచితంగా విద్యుత్‌ను సరఫరా చేసేందుకు ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదయినా వుందా?
ఆ) 50 యూనిట్ల వరకు విద్యుత్‌ను వినియోగించుకుంటున్న వినియోగదారులకు సబ్సిడీని యిచ్చే ప్రతిపాదన ఏదైనా వుందా?
ఇ) ఎత్తిపోతల సాగునీటి పథకాలకు ఉచితంగా విద్యుత్‌ను సరఫరా చేసే ప్రతిపాదన ఏదయినా వుందా?
ఈ) అయితే అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

**ముఖ్యమంత్రి తరఫున ఆర్థిక శాఖ మంత్రి ( శ్రీ కె. రోశయ్య):**
అధ్యక్షా,

అ) ప్రభుత్వం వద్ద ప్రస్థుతం అట్టి ప్రతిపాదన ఏదీ లేదు.
ఆ) లేదండీ.
ఇ, ఈ ) అవునండీ . ప్రభుత్వం ఎత్తిపోతల సాగునీటి రైతులకు కూడా ఉచితంగా విద్యుత్‌ను సరఫరా చేసేందుకు ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది.

ప్రభుత్వ పథకాలు కాకుండా ఎత్తిపోతల సాగునీటి పథకాలకు ప్రభుత్వం ఈ కేటగిరీ వినియోగదారుల నుండి రు. 7.61 కోట్ల రాబడిని ఆశించగా, ప్రస్తుతం అదనపు సబ్సిడీని అందిస్తున్నది. ప్రభుత్వ ఎత్తిపోతల సాగునీటి పథకాలకు రు. 30.67 కోట్ల టారిఫ్‌ను సంబంధిత సాగునీటి శాఖ బడ్జెట్ ద్వారా ప్రభుత్వం చెల్లిస్తుంది.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారికి ధన్యవాదాలు. ఎందుకంటే లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్స్‌కు కూడా మాఫీ చేసినందుకు. మన రాష్ట్రంలో ప్రైవేట్ లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్స్ కరెంట్‌తో నడుస్తున్నాయా అని మంత్రిగారిని అడుగుతున్నాను. ఎత్తిపోతల సాగునీటి పథకాలు ప్రైవేట్‌వి ఏవయినా వున్నాయా అని అడిగాము. ఎ, బి ప్రశ్నలకు సమాధానం టోటల్‌గా రాష్ట్ర ప్రజలను మోసం చేసే విధంగా వుంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ఓటర్లు అందరినీ మోసం చేయడమే అధ్యక్షా. ఎన్నికల సమయంలో పేదల గృహ అవసరాల కోసం ఉచిత విద్యుత్ యిస్తామన్న మాట వాస్తవమా, కాదా అని అడుగుతున్నాను. ఈనాడు మంత్రిగారు ఏదో మాట్లాడుతున్నారు. అదిలాబాద్ జిల్లా కల్లూరులో గృహిణులు రాస్తా రోకో చేసిన విషయం పేపర్లలో కూడా వచ్చింది అధ్యక్షా. ఎన్నికల సందర్భంగా ఉచిత విద్యుత్ యిస్తామని చెప్పారు. కానీ ఇళ్లలో కరెంట్ తీసివేసినందున రెండు గంటలు మహిళలు రాస్తా రోకో చేస్తే ప్రయాణీకులు దిగి వెళ్లి '' మీరు వెళ్లండి. మీ ఎంఎల్ఏకి విజ్ఞాపన పత్రం యిస్తే బిల్ మాఫీ కావచ్చును'' అని చెబితే మహిళలు రాస్తా రోకో విరమించిన విషయం మనవి చేస్తున్నాను. ఇది రోశయ్యగారు చెప్పాలి అధ్యక్షా. ఇది వాస్తవమా, కాదా? ఎన్నికల సందర్భంగా, ఎన్నికల మేనిఫెస్టోలో మీరు ఉచిత కరెంట్ యిస్తామని చెప్పిన విషయం వాస్తవమా, కాదా? ఒక బల్బ్ ఏవిధంగా సరిపోతుంది? అదనంగా మరొక బల్బుకు కూడా యిస్తారా? అధ్యక్షా, యిప్పుడు ఒక్క బల్బుకు కూడా యివ్వడం లేదు.
ఉ.10.40

గతంలో రోశయ్యగారు చెప్పారు '' మేనేజ్‌మెంట్ నాకు యివ్వండి. నేను సమర్థవంతంగా నడిపిస్తాను. మీమొత్తం బిల్స్ తగ్గిస్తాము'' అని చెప్పారు. అది వాస్తవమా, కాదా అని అడుగుతున్నాను. ఆయన స్పెసిఫిక్‌గా చెప్పారు'' మేనేజ్‌మెంట్ మీకు చేతకాకపోతే నాకు యివ్వండి'' అన్నారు. ముఖ్యమంత్రిగారు సభలో లేనందున మీ ద్వారా వారికి మనవి చేస్తున్నాను. ఆ శాఖవారికే కేటాయించండి. '' రోల్ బ్యాక్, రోల్ బ్యాక్'' అని చెవులు చిల్లులుపడేటట్లు చేశారు. 1. మొన్ననే గవర్నర్ ప్రసంగంలో నేను అడిగాను. 'రోల్ బ్యాక్' అన్నారు కదా తగ్గిస్తారా అంటే తగ్గిస్తామని అన్నారు. గృహ అవసరాలకు ఎప్పటినుండి టారిఫ్ తగ్గిస్తారు? రోశయ్య గారి మీద నాకు సంపూర్ణంగా నమ్మకం వుంది. వారి సమర్థత మీద , మేనేజ్‌మెంట్ మీద నమ్మకం వుంది. మీరు ఎప్పుడు ఆ శాఖ చేపడతారు? ఎప్పుడు ముఖ్యమంత్రి వారికి ఆ శాఖ కేటాయిస్తారు? ఎప్పుడు రోల్‌బ్యాక్ చేస్తారు? నేను గట్టిగా అడిగేది ఆశాఖ తీసుకున్న తరువాత హౌస్‌కు మాత్రం వారు తాళ్లు తీసుకురావద్దు. మేము మాట్లాడుతూ వుంటే ప్రతిసారి మేము ఏమీ చేయలేదని చెబుతారు. ఈ బడ్జెట్ సెషన్ ప్రారంభం అయినప్పటి నుండి ప్రతిరోజు సభా సమయాన్ని వృధా చేస్తున్నది ఎవరో చూసి వారిని నేమ్ చేయండి, మమ్మల్ని కాదు. ప్రతిపక్షం గొంతు చించుకున్నా మైక్ రాని పరిస్థితిలో మమ్మల్ని నేమ్ చేస్తే ఒరిగేది ఏముంది? వారి చేతిలో అధికారం వుంది. అవకతవకలు జరుగుతే ఎంక్వయిరీ చేయడానికి వారికి అడ్డంకి ఏముంది? అన్నిటికి తెలుగుదేశం, తెలుగుదేశం అంటారు. మిమ్మల్ని ఏమి చేసింది తెలుగుదేశం? మమ్మల్ని కాదని ఓట్లు వేసి

మిమ్మల్ని గెలిపించిన ప్రజలు ప్రెజర్‌లో వున్నారు. ఆరు నెలల్లో రోశయ్య సంగతి, ఉచిత కరెంట్ సంగతి అన్నీ తెలుస్తాయి. మీరు వెంటనే సమాధానం యివ్వాలి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, వారు అడిగిన పూర్తి ప్రశ్న అంటూ లేదు. నేను సమాధానం చెప్పవలసిన అవసరం లేదు. వారు రాజకీయ ఉపన్యాసం చేశారు. రాజకీయ ఉపన్యాసం చేయాలంటే వేరే వేదిక పెట్టుకొని చేయాలి. జనార్దనరెడ్డితో నేను పోవడం ఏమిటి? వారి నాయకుడు వస్తే, స్థాయికి తగిన వారు వస్తే వేదిక ఎక్కి మాట్లాడతాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి చప్పట్లు)

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్: జనార్దనరెడ్డిగారూ, ఫర్‌దర్‌గా అడుగుతారా?

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, నేను ప్రశ్నలు అడిగాను. ఎన్నికల సందర్భంగా పేదల గృహ అవసరాల కోసం ఉచితంగా కరెంట్ యిస్తామన్నారా లేదా అని అడిగాను. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ఈ అంశం చేర్చారా, లేదా అని అడిగాను. ఒక బల్బ్‌కు ఉచితంగా యిస్తామన్నారు. ఎలా సరిపోతుంది అని అడిగాను. రోశయ్య గతంలో '' నాకు మేనేజ్‌మెంట్ యివ్వండి, తగ్గిస్తాను'' అని అడిగింది వాస్తవమా, కాదా అని అడిగాను. ముఖ్యమంత్రిగారు బడ్జెట్ ప్రసంగం చేస్తూ రోల్ బ్యాక్ అని అడుగుతే తగ్గిస్తాను అని చెప్పింది వాస్తవమా, కాదా అని అడిగాను. విద్యుత్ శాఖను వారిచేతిలోకి తీసుకోండని అడిగాను. రోశయ్యగారు స్థాయి అంటూ ఏదో అంటున్నారు. నేను తొమ్మిది సంవత్సరాలు మంత్రిగా చేశానయ్యా. నేను డాక్టర్‌ను.

మిస్టర్ స్పీకర్: పర్సనల్ ఎలిగేషన్స్ వద్దు. ప్రశ్న అడగండి.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: నేను అన్‌పార్లమెంటరీగా మాట్లాడడం లేదు. నేను ఒక డాక్టర్‌ను. ప్రజలకు సేవచేసి వచ్చాను అధ్యక్షా. నేను ఏదో ఉపన్యాసాలు చేసి, అద్దె మైకుల ద్వారా రాజకీయాలకు రాలేదు. డాక్టర్‌గా ప్రజలకు సేవచేసి అసెంబ్లీలో అడుగుపెడితే అవమానించినందుకు రోశయ్యను క్షమాపణ చెప్పవలసిందిగా కోరుతున్నాను. వారు ఏమి మాట్లాడతారు? కాంగ్రెస్ గాలి వాటం వల్ల రోశయ్య గెలిచారు. అద్దెమైక్ అంటే నాకు తెలియదు.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ప్రశ్నకు సంబంధం లేని మాటలు ముందు ఎక్స్‌పంజ్ చేసి తమరు ఏ ప్రశ్నకు జవాబు చెప్పాలో చెప్పండి. సమాధానం చెప్పడానికి నేను తయారుగా వున్నాను. ప్రశ్నతో సంబంధం లేకుండా వారు తమ ఉన్నతిని గురించి, గొప్పతనం గురించి , సేవా నిరతిని గురించి చెబితే ఎలా? ప్రశ్నలు సూటిగా అడిగితే నేను ఎందుకు కాదంటాను? వారు గొప్ప డాక్టరే. నేను ఎందుకు కాదంటాను? ఎంతమందిని బ్రతికించారో, ఎంతమందిని చంపారో నా దగ్గర ఎక్కడ స్టాటిస్టిక్స్ వుంటాయి? ప్రశ్న ఒకటే. కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసిందా, లేదా? ఎస్, వాగ్దానం చేసిన మాట వాస్తవం . ఒక్క బల్బ్ వున్న వారికి ఉచితంగా కరెంట్ యిస్తామన్నాము. 5 ఏళ్లు పరిపాలన చేయడానికి ఓటు అడిగాము. వారు మాకు ఆ అవకాశం యిచ్చారు. మొన్న ముఖ్యమంత్రిగారు చెప్పారు, రాబోయే కొద్ది కాలంలో ఒక్క బల్బ్‌కు సంబంధించి ఉచిత సరఫరా కోసం విధాన నిర్ణయం తీసుకుంటామని. అంతే కాకుండా మేము చేసిన ప్రధానమైన వాగ్దానాలను అన్నింటిని ఒకటి తరువాత ఒకటి నెరవేర్చే ప్రయత్నంలో వున్నాము. అన్ని వాగ్దానాలు ఒక్కరోజే తీరుస్తామని ఎన్నికల ప్రణాళికలో గాని, విడిగా గాని చెప్పలేదు. వారు పదేపదే రోశయ్య విద్యుత్ రంగాన్ని సవ్యంగా నడపడం లేదని ఆరోపణలు చేస్తూ వున్నారు. నాకు అప్పగిస్తే నడిపిస్తాము

అన్నాను, నిజమే. 5 ఏళ్లు విద్యుత్ శాఖ చూసిన సందర్భంలో ఒక్క రోజు పైసా నష్టం రాకుండా భారతదేశం మొత్తంలోనే ది బెస్ట్ మేనేజ్డ్ బోర్డ్ ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ అనే గౌరవం తెస్తాము. లెక్కలు వేసి చెప్పమనండి. రు. 87 కోట్ల 76 లక్షల లాభంతో వారికి అప్పగించాము. మూడు శాతం గ్రాస్ రిటర్న్స్ రావాలి. 4 శాతం గ్రాస్ రిటర్న్ వచ్చింది మా హయాంలో.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

వారు మాట్లాడుతున్నంత సేపు మౌనంగా కూర్చొని వింటూ వుంటే మీకు వినలేని భావన రావడం మంచిది కాదు. అది మర్యాద కాదు. నేను తప్పు చెబితే కరెక్ట్ చేయండి. వెనకటికి అమెరికా సెనేట్‌కు ఎన్నికలు జరుగుతున్నాయి. ఒక సెనేటర్ ఉపన్యాసం చెబుతున్నారు. పక్కనే వున్న పోటీలో వున్న సెనేటర్ ' నాగురించి అబద్దాలు చెప్పడం ఆపకపోతే, నీ గురించి అన్నీ నిజాలే చెబుతాను' అని అన్నాడట. ఆ రకంగా చేస్తే ఎలా? వారి ప్రశ్నలో జవాబు చెప్పవలసిన పార్ట్‌కు జవాబు చెబుతాను. ఎన్నికల వాగ్దానం చేశాము. వాగ్దానాలను ఫుల్‌ఫిల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. అంతేకాకుండా వారు అడిగినా, అడగకపోయినా సమాధానం చెబుతున్నాను. ఇప్పటికి మనకు శ్లాబ్స్‌లో జీరో నుండి 15 యూనిట్స్ వరకు విద్యుత్తును వాడేవారు 13 లక్షల 92 వేల 347 మంది కంజూమర్స్ వున్నారు. ఇప్పటికే వారికి మనం సబ్సిడీ రు. 13 కోట్ల 78 లక్షలు యిస్తున్నాము. దానికి కారణం ఏమంటే విద్యుత్ ఛార్జ్ రు. 3 పై చిలుకు వుంటే రు. 1.45 పైసలు చేయడం ద్వారా ఆ సబ్సిడీ యిస్తున్నాము. అంతేకాకుండా 15 నుండి 50 యూనిట్స్ వరకు కంజూమ్ చేస్తున్న పవర్ కంజూమర్స్ 66 లక్షల 38 వేల 623 మంది వున్నారు. వీరి నుండి మామూలుగా రు. 413 కోట్ల 76 లక్షలు వస్తోంది. వారి నుండి కూడా రు. 1.45 పైసలు ఛార్జ్ చేస్తున్నాము. సబ్సిడీ వుంది. అంతే కాకుండా ఒక్క బల్బ్ వున్న వారిని పేదవారిగా భావిస్తున్నాము. ఒక్క బల్బుతో ఏమి చేసుకుంటారు? సరిపోతుందా అంటూ వారు అడిగారు. విద్యుత్ లేనివారు చాలామంది చాలా కాలం వున్నారు. క్రమక్రమంగా అభివృద్ధిని సాధించిన తరువాత విద్యుత్ అవసరాన్ని గుర్తించి ఈ రకంగా చేయాలనుకుంటున్నాము. ఒక్క బల్బు పెట్టుకుంటారో, రెండు బల్బులు పెట్టుకుంటారో, ఎన్ని బల్బులు పెట్టుకుంటారో, వారి అవసరం , శక్తిని బట్టి పెట్టుకోవచ్చు. మేము చెప్పింది మాత్రం పేదవారు, చిన్న, చిన్న గుడిసెలలోని వారికి మాత్రం ఉచితంగా , రైతులకు తోడుగా యివ్వాలని భావించి ప్రకటన చేశాము. పరిశీలన చేస్తున్నాము. అమలుచేయడానికి , వెంటనే అమలు చేస్తారా అంటే పరిశీలన చేస్తున్నాము అనేమాట మనవి చేస్తున్నాను.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి అధ్యక్షా, ఒక్క నిముషం అవకాశం యివ్వండి. వారు సమాధానం చదివి వినిపించారు కదా. "Whether there is any proposal with the Government to supply power free of cost to domestic consumers to a certain limit of consumption." For that "There is no proposal with the Government" అని చెప్పారు.

ఉ.10.50

అధ్యక్షా, వాళ్లు ప్రజలను మబ్బ్య పెట్టింది వాస్తవమా, కాదా? వారు ఆన్సర్ తప్పుగా ఇచ్చారు, ఇప్పుడు కరెక్ట్ చేసుకుంటున్నారు. రోశయ్య గారికి తిప్పి మాట్లాడే అలవాటు ఉంది. ఈ ఉచిత విద్యుత్‌కి టైం లిమిట్ ఏమైనా ఉందా? ఐదేళ్ల తరువాత చేస్తారా! ఎన్నికల తరువాత మళ్లీ 1 బల్బుని, 2 బల్బులని ఉచితం అంటారా? ఎప్పటిలోగా దీనిని అమలు చేస్తారు?

శ్రీ డి. నరేంద్ర కుమార్: అధ్యక్షా, గౌరవ మంత్రి గారిని ఒకటే అడుగుతున్నాను. ఎవరైతే ఒక బల్బు ఉన్న వినియోగదారులున్నారో, వారికి ఉచితంగా ఇచ్చే ఆలోచన ప్రస్తుతం లేదన్నారు. రాబోయే కాలంలో పరిశీలిస్తామని చెప్పడం జరిగింది. గౌరవ మంత్రి గారిని అడిగేదేమిటంటే, వారి వద్ద ప్రస్తుతం ప్రతిపాదన లేకపోయినా ఎప్పటిలోగా అమలు చేస్తారు, ఒక్క సంవత్సరంలోనా! రెండు సంవత్సరాలలో! మూడు సంవత్సరాలలోనా! ఎప్పటిలోగా నిర్ణయం తీసుకుంటారు? రెండవది, యాభై యూనిట్లు ఎవరైతే వినియోగించుకుంటున్నారో వారికి సబ్సిడీ ఇస్తామని మంత్రి గారు చెబుతున్నారు. ఈ విషయంలో

కూడా ఎప్పటిలోగా చేస్తారని అడుగుతున్నాను. గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ క్రింది స్థాయిలో ఉన్న వినియోగదారులకు క్రాస్ సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. క్రాస్ సబ్సిడీ అనేది ఏ ప్రభుత్వమైనా ఇచ్చేదే. ఎవరైతే దారిద్ర్యరేఖకు దిగువున ఉంటారో, వారికి ప్రభుత్వాలు సబ్సిడీ ఇచ్చి తక్కువ ధర మీద ఇవ్వడం అనేది ఎప్పటి నుండో వస్తున్న ఆనవాయితి. ఇది కొత్తగా వచ్చింది కాదు. ట్రాన్స్‌కో గతంలో లాభాల బాటలో పయనించిందని మంత్రి గారు అన్నారు. ఆనాటికి, ఈనాటికి సగటు విద్యుత్ వినియోగం ఎంత పెరిగింది? మనకున్న వినియోగదారుల సంఖ్య ఆనాటికి ఈనాటికి చూసుకున్నట్లయితే పది సంవత్సరాల కాలంలో కన్జ్యూమర్స్ ఎంత మంది పెరిగారు? అలాగే అగ్రికల్చర్ సర్వీసెస్ 94లో ఎన్ని ఉన్నాయి, 2004 నాటికి ఎన్ని ఉన్నాయి? విద్యుత్ అనేది అతి ప్రధానమైనది. గతంలో కొద్ది మందికి మాత్రమే అందుబాటులో ఉండేది, ఇప్పుడు సామాన్యుడు కూడా చిన్న ఇళ్లు లేదా పూరి పాక వేసుకున్నా విద్యుత్‌ని కోరుకుంటున్నాడు. కాబట్టి విద్యుత్ అనేది అత్యవసరమైనది. ప్రతి ఒక్క సామాన్యుడి జీవితంలో అతి ముఖ్యమైన భాగం విద్యుత్. దీనిని దృష్టిలో పెట్టుకొని మంత్రి గారు ఏవైతే చెప్పారో, వాటిని ఒక కాలపరిమితి లోపల స్పష్టంగా తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, జనార్ధన రెడ్డి గారు, నరేంద్ర కుమార్ గారు మాట్లాడుతూ క్రాస్ సబ్సిడీ గురించి మెన్షన్ చేసారు. అది మేము వచ్చిన తరువాత పెట్టామని పొరపాటున కూడా నేను చెప్పలేదు. అది గతంలో కూడా ఉంది. మేము కొత్తగా పెట్టామని, దీనిని క్రెడిట్‌గా తీసుకోవాలని నేను ప్రయత్నం చేయడం లేదు. 0 నుండి 50 యూనిట్ల వరకు విద్యుత్‌ని వినియోగిస్తున్న వారికి ఇప్పటికే ఎలిమెంట్ ఆఫ్ సబ్సిడీ ఉన్నదనే మాట చెప్పాను అలాగే 16 నుండి 50 యూనిట్లు కన్జ్యూమ్ చేసే వారికి క్రాస్ సబ్సిడీ ఉంది. రెండవది సింగిల్ బల్బ్‌కి ఎప్పటి నుండి ఇస్తామని గౌరవసభ్యులు అడిగారు. సింగిల్ బల్బ్ ఉన్నటువంటి హట్స్ ఎన్ని ఉన్నాయి, వాటికి ఎంత ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ అవుతుంది అని సర్వే చేస్తున్నాము, సర్వే పూర్తి కాగానే విధాన పరమైన నిర్ణయాలు తీసుకుంటాము.

డా. ఎన్. జనార్ధన రెడ్డి: ఎన్ని రోజులలో ?

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నేను ఇక్కడ మంత్రిగా బాధ్యతతో సమాధానం చెప్పడానికి వచ్చాను కాని డిక్టేషన్ తీసుకోడానికో, కళ్లు ఎగరేస్తే సమాధానం చెప్పడానికో నేను రాలేదు. 94లో ఎంత మంది కన్జ్యూమర్స్ ఉన్నారు, 2004లో ఎంత మంది ఉన్నారని నరేంద్ర కుమార్ గారు అడిగారు. ఆ డాటా నా దగ్గర లేదు కాని ఇన్ ప్రిన్సిపుల్ వారితో అగ్రీ అవుతున్నాను. పవర్ కన్జ్యూమింగ్ పెరిగింది, కన్జ్యూమింగ్‌తోబాటు టారిఫ్ కూడా పెరుగుతూ వచ్చింది. అలాగే ఉత్పాదన కూడా పెరుగుతూ వచ్చింది, ఉత్పాదనకి మన డిమాండ్‌కి మధ్య అఘాతం కూడా ఉంది. దానిని పూర్తి చేయడానికి ఎన్.టి.పి.సి దగ్గర నుండి ప్రైవేట్ పవర్ డెవలప్‌మెంట్స్ దగ్గర నుండి పవర్ పర్చేస్ చేస్తున్నారు. ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ కూడా ఒక నాటి కంటే ఇప్పుడు పెరిగాయి. వీటిని అన్‌కంట్రోలబుల్‌గా వదిలేయడం వల్ల నష్టాలు ఎక్కువ వస్తున్నాయి. సబ్సిడీ ఎక్కువ ఇస్తున్నారు. ఆనాటికి విద్యుత్ అవసరాలు ఎంత ఉన్నాయో, అంత వరకు నిర్వహించే మాటచెప్పాను కాని, 2004 విద్యుత్ వ్యవహారాల నిర్వహణ గురించి నేను ఎప్పుడూ చెప్ప లేదు. ఆనాడు ఉన్న పరిస్థితి అది, ఈనాడు ఉన్న పరిస్థితి ఇది. ఆర్థిక వ్యవహారాలు ఏవైనా కాని ఒకనాడు ఉన్న పరిస్థితి వేరే కావచ్చు, ఇప్పుడు వేరే కావచ్చు. పెరుగుతున్నప్పుడు పెరిగినటువంటి దాని సామర్థ్యం పెంచుకొని వ్యవహరించాలని నా ఆలోచన.

డా.ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, ట్రాన్స్‌మిషన్ లాసెస్ ఆ రోజుకి ఈ రోజుకి పెరిగాయని మంత్రి గారు చెప్పారు. అది వాస్తవం కాదు. ఎంక్వయిరీ వేయమని చెప్పండి. ఎందుకంటే 93-94లో రైతులందరూ చేలు ఎండబెట్టుకున్నారు. ఆ రోజులలో కరెంటు ఐదు నిమిషాలు కూడా ఉండలేకపోయేది.

(మైక్ కట్ చేసారు)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, దీనికి సమాధానం చెప్పేలా ఉందా? ఏ విచారణ జరపమంటారు జనార్ధన రెడ్డి గారు?

డా.ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, వారు ఏమన్నారు, 93-94 కంటే ఈనాడు ట్రాన్స్‌మిషన్ లాసెస్ పెరిగాయన్నారు. నేను ఎంక్వయిరీ చేయమని అడుగుతున్నాను. జుడీషియల్ ఎంక్వయిరీ అయినా వేరే ఎంక్వయిరీ అయినా చేయమనండి. ఒక వేళ పెరిగి ఉంటే, నేను రాజీనామా చేస్తాను, తగ్గి ఉంటే వారు చేస్తారా?

మిస్టర్ స్పీకర్: రాజీనామాలు ఎందుకండి? మీరు అడిగారు, వారు చెప్పారు కదా!

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, జనార్ధన రెడ్డి గారు అడిగిన ప్రశ్నకు ప్రతిపక్ష నాయకుల మద్దత్తు ఉందా, లేదా చంద్రబాబు నాయుడు గారు చెప్పవలసిన అవసరం ఉంది. నేను అంగీకరించాక, ప్రెస్ కాన్ఫరెన్సులు పెట్టి మా గొంతు నొక్కేస్తున్నారు, మమ్మల్ని జైల్‌లో పెడతారు అనే నిందలు వేయకూడదు. ట్రాన్స్‌మిషన్ లాసెస్ ఇటీవల పెరిగాయి, మళ్లీ తగ్గుముఖం పట్టాయి అనే విషయం మీద కాదు. మహబూబ్ నగర్ జిల్లాలో అథారిటీ లేకుండా కొన్ని వందల ట్రాన్స్‌ఫార్మర్లు అక్రమంగా పెట్టిన వ్యవహారం, విద్యుత్ రంగ నిర్వహణ మీద వారు కూడా అంగీకరిస్తే న్యాయవిచారణ జరపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మేము ఎవరినీ ఇబ్బంది పెట్టాలనో, దోషులుగా నిలబెట్టాలనో ప్రయత్నం చేయడం లేదు. పరిస్థితులు చక్కదిద్దడానికి మేము ప్రయత్నం చేస్తున్నాను. తెలుగుదేశం వారు కూడా కృషి చేసారు, ట్రాన్స్‌మిషన్ లాసెస్ పెరిగినప్పుడు తగ్గించడానికి ప్రయత్నం చేసారు, కొంతమేరకు సఫలీకృతం అయ్యారు. దీనిని ఇంకా తగ్గించడానికి ఆస్కారం ఉంది, తగ్గించాలని మేము ప్రయత్నం చేస్తున్నాం, సహృదయంతో మేము వ్యవహరిస్తున్నాం. వారికి ఏమైనా సందేహాలుంటే యస్ ఈ విద్యుత్ రంగ నిర్వహణ ప్రైవేట్ పవర్ పర్చేస్ అగ్రిమెంట్స్ మీద లిబరల్‌గా ఉన్నారా, ఏమి చేసారు, ఏమిటి అనే వాటి మీద వారికి ఆసక్తిగా ఉంటే, జుడీషియల్ ఎంక్వయిరీ కావాలంటే తప్పదు, వేస్తాము. దానికి చంద్రబాబు నాయుడు గారి మద్దత్తు ఉంటే మేము తప్పకుండా వేస్తాము. ఉ.11.00

(ఇంటరప్షన్స్)

డా. ఎన్. జనార్ధన రెడ్డిః వారు ఛాలెంజ్ చేస్తున్నారు. నేను సమాధానం చెప్పక పోతే ఎట్లా?

MR. SPEAKER; Please take your seat.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః వారు ఛాలెంజ్ చేసినప్పుడు వెనక్కి పోతే ఎట్లా?

MR. SPEAKER: Let me clarify. ఒక నిమిషం కూర్చోండి. నేను చెబుతాను. ట్రాన్స్‌మిషన్ లైన్స్‌కి సంబంధించిన ఇష్యూ. దాని మీద అడిగారు. మంత్రిగారు ప్రభుత్వ వర్షన్ చెప్పారు. ఇంప్రూవ్ చేస్తామని చెప్పారు. Let us leave it there.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః ఛాలెంజ్ చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ః కూర్చోండి. ఎస్.ఎన్.క్యు తీసుకుంటున్నాను.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః ఒక్క నిమిషం ఇవ్వండి. వారు ఛాలెంజ్ చేస్తే, ఊరుకుంటే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ః నేను చెప్పాను కూర్చోండి. You cannot comment like that. S.N.Q 84 -B మీరు అడిగారు వారు చెప్పారు. కూర్చోండి.

శ్రీ పి. కేశవ్ః లెక్కలు చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ః వదిలేయండి. పర్సనల్‌గా ఎందుకు? పాలసీ మీద అడిగారు, చెప్పారు. కూర్చోండి. ట్రాన్స్‌మిషన్ లైన్స్‌కి సంబంధించి అడిగారు. ఇంప్రూవ్ చేస్తామన్నారు. దానికి సంబంధించి ఏదయినా ఉంటే చెప్పండి.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః 1993-94 లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా ఎంత లాస్ ఉంది, ఈ రోజు ఎంత అన్నాము. మేము అధికారంలో ఉండగా ఎంత, అధికారం వదిలేసినప్పుడు ఎంత? కాంగ్రెస్ వారు 5 సంవత్సరాలు అధికారంలో ఉండగా ఎంత లాస్ ఉండేది? మేమున్న 9 సంవత్సరాలలో ఎంత? మేము లాసెస్ తగ్గాయని అంటున్నాము. వారు పెరిగాయని అంటున్నారు. మంత్రిగారి వద్ద సమాచారం లేకపోతే నాకేం అభ్యంతరం లేదు. దాని మీద నేను ఛాలెంజ్ చేస్తే, మళ్లీ వారు నా మీద మాట్లాడడం కరెక్టా? నేను నా మాట మీద నిలబడి ఉంటాను. ఏం సమాధానం చెబుతారో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ః గవర్నమెంట్ ఇంప్రూవ్ చేస్తామనే మాట చెప్పింది. మీరు కూర్చోండి. What more you want? కూర్చోండి. ఎస్.ఎన్.క్యు 84. బి.

## మారుమూల ప్రాంతాలలో జి.సి.సి. డిపోలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 130-బి (84-టి)

సర్వశ్రీ జి. దేముడు(చింతపల్లి), రమావత్ రవీంద్ర కుమార్(దేవరకొండ), పి. వెంకట రెడ్డి (మన్‌గోడ్)- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) మారు మూల ప్రాంతాల కోసం కేటాయించిన జి.సి.సి డిపోలను సంబంధిత గ్రామాలలో మాత్రమే ఏర్పాటు చేశారా?
ఆ) ఒకే అమ్మకందారు మూడు నుండి నాలుగు జి.సి.సి డిపోలను చూస్తున్నందు వల్ల గిరిజ నులు నిత్యావసర సరకులను కొనుగోలు చేయడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్)ః**

అ) అవునండీ.

ఆ) లేదండీ.

శ్రీ జి. దేముడుః అధ్యక్షా, గిరిజనులు అన్యాయమవుతున్నారని అన్ని రాజకీయ పక్షాల వారు అంటున్నారు. అక్కడా న్యాయం లేదు. శాసన సభలో ఇక్కడా న్యాయం జరగడం లేదు. ప్రతి సభ్యుడు అడిగే ప్రశ్నా ముఖ్యమైనదే. సమాధానం ఇస్తున్నారు. అసలు విషయం వదిలేసి మరొకటి అడగడం జరుగుతోంది. రామాయణం అడిగితే భారతం చెప్పినట్లుంది. ముఖ్యమైన ట్రైబల్ విషయంలో టైం ఇవ్వడం లేదు. నక్సలిజం ఏజెన్సీలలో పెరగడానికి కారణం ఏమంటే సమస్యలున్నాయి. మంత్రిగారిని అడుగుతున్నాను. అధికారులు తప్పుడు సమాచారం ఇస్తున్నారు. నేను కమ్యూనిస్ట్ మెంబర్ని. గాలిలోనో, ధూళిలోనో ప్రశ్న అడగలేదు. కమ్యూనిస్టులం ఫీల్డ్లోనికి వెళ్లి వాస్తవమయితేనే ప్రశ్న వేస్తాము. గాలిలోనో, ధూళిలోనో ప్రశ్న అడగలేదు.

ఏజెన్సీ మారుమూల ప్రాంతాలలో జి.సి.సి డిపోలు కేటాయించారు. అక్కడే కేటాయించారా, లేదా అంటే అవును అని సమాధానం చెప్పారు. రెండవ ప్రశ్నకు లేదు అన్నారు. లోపల ఏర్పాటు చేసిన డిపోలు రోడ్డు మీద పెట్టి అమ్ముతున్నారు. దాని వల్ల గిరిజనులు 20, 30 కి.మి దూరం నుంచి నడచి రావలసి వస్తోంది. నేను అడిగింది ఒక అమ్మకం దారుడిని మూడు ,నాలుగు చోట్ల వేస్తున్నారు. రోడ్డు మీద అమ్ముతున్నారు. సేల్స్మెన్ పాయింట్కి రావాలంటే లోపల నుంచి 30 కి.మి నడచి రావలసి ఉంటోంది. ఒక పాయింట్కి వచ్చేసరికి, సేల్స్మెన్ అక్కడ ఉండరు. వేరేచోట ఉంటారు. అక్కడకు నడచి పోవాలి. దానికి లేదు అని సమాధానం చెప్పారు. నేను స్పెసిఫిక్గా అడుగుతున్నాను. ఇక్కడ 15 మంది గిరిజన సభ్యులున్నారు. వారిని కూడా అడగండి. తప్పుడు సమాచారం ఇచ్చినందుకు సంబంధిత అధికారుల మీద సభా హక్కుల ఉల్లంఘన క్రింద చర్యలు తీసుకుంటారా, లేదా? ఒక్కరే మూడు, నాలుగు చోట్ల అమ్ముతున్నారు. మొత్తం రాష్ట్రంలో గిరిజన డిపోలు ఎన్ని? సేల్స్మెన్ ఎందరు? కొన్ని జి.సి.సి డిపోలు డ్వాక్రా మహిళా సంఘాల గ్రూప్స్కు ఇచ్చారు. అది వాస్తవం కాదా? మిగతావి కూడా ఇస్తారా, లేదా? చెప్పమనండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః గౌరవ సభ్యులు దేముడు గారు అడిగారు. రాష్ట్రంలో మొత్తం 850 మంజూరు కాబడిన డిపోలున్నాయి. మంజూరయిన పోస్టులు 659 గతంలో ఉన్నాయి. 250 డిపోలకు సేల్స్మెన్ అవసరం ఉంది. దాని కోసం 101 డి.ఆర్ డిపోలను మహిళా సంఘాలను సెలెక్ట్ చేసి, అర్హులైన వారికి ఇచ్చి, నడుపుతున్నాము. సేల్స్మెన్ తక్కువగా ఉన్నారు కనుక మిగతా వాటిని మహిళా సంఘాలకు ఇవ్వగా 150 ఉంటాయి. అటువంటి చోట ఒక సేల్స్మెన్కు ప్రక్కన గల మరొక డిపో ఇచ్చి రన్ చేయిస్తున్నాము. శ్యాండీ ఇన్స్పెక్టర్స్కి ఇచ్చాము. మొత్తం మీద రన్ చేస్తున్నాము. గౌరవ సభ్యులు ఒక్క సేల్స్మెన్కు మూడు, నాలుగు డిపోలు ఇచ్చి నడుపుతున్నారని అన్నారు. అది వాస్తవం కాదు. ఒక్కరి కంటే మించి ఎక్కడా కూడా ఇవ్వలేదు. గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. చాలా ప్రాంతాలలో రోడ్డు ప్రక్కన డిపోలు పెట్టడం వల్ల దూర ప్రాంతాల నుండి గిరిజనులు నడిచి రావలసి వస్తోంది అని చెప్పారు. స్పెసిఫిక్గా ఉంటే చెప్పండి. తగిన చర్యలు తీసుకుంటాము. మా వద్ద సమాచారం ఉంది. లేదనుకోవద్దు. మొత్తం రన్ చేసే ప్రయత్నం చేస్తాము. మూడు, నాలుగు డిపోలు ఒక్కరికే ఇవ్వడం మాత్రం కాదు.

శ్రీ జి. దేముడుః మారు మూల ప్రాంతాలలో కేటాయించిన డిపోలు అక్కడ లేవు. రోడ్డు మీద అమ్ముతున్నారు. మిగతా సభ్యులను కూడా అడగమనండి. మూడు, నాలుగు డిపోలంటే పూర్తిగా ఇచ్చారని కాదు. మెయిన్గా ఒక డిపో ఇచ్చి, నాలుగయిదుకి ఇన్ఛార్జిగా పెట్టారు. దాని వల్ల ఇబ్బంది అవుతోంది. ఈ పద్ధతి మారుస్తారా? లేకపోతే అర్హులైన ట్రైబల్స్ ఉన్నారు. సేల్స్మెన్ చనిపోతే క్రొత్త వారిని రిక్రూట్ చెయ్యడం లేదు. అటువంటి చోట అర్హత గల వారికి ఇస్తారా? మారు మూల ప్రాంతాలలో లేవు. రోడ్డు మీద అమ్ముతున్నారు. అవునా, కాదా?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః గౌరవ సభ్యులు చెప్పారు. ఎక్కడయినా ఒకటి, రెండు ఆ విధంగా ఉండవచ్చు. కాదనను. పూర్తిగా రోడ్డు సైడ్ ఉంది, మారుమూల ప్రాంతాలలో శాంక్షన్ అయినవి అక్కడ లేవు అనేది వాస్తవం కాదు. ఒకటి, రెండు ఉంటే

ఉండచ్చు. సమాచారం ఉంటే, ఇవ్వమనండి. తప్పకుండా చర్య తీసుకుంటాను. దానిలో ఇబ్బంది ఏమీ లేదు. అర్హత గల మహిళా సంఘాల వారుంటే, ఫంక్షనింగ్ రెగ్యులర్‌గా ఉంటే ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

శ్రీ సున్నం రాజయ్య:- అధ్యక్షా, మారుమూల ప్రాంతాలలో ఉన్నటువంటి డి.ఆర్ డిపోలు చాలా అస్తవ్యస్థంగా ఉన్నాయి. గిరిజన ప్రాంతాలలో ఒక్కొక్క చౌక డిపో పరిధిలో 10, 15 గ్రామాలున్నాయి. వి.ఆర్.ఎస్ పేరుతో గత ప్రభుత్వం దాదాపు 200 మంది ఉద్యోగస్థులను తొలగించింది. నా నియోజక వర్గం భద్రాచలంలో కొందూరు వంటి కొండ ప్రాంతాలలో10, 15 గ్రామాలకు ఒకటి చొప్పున ఇస్తున్నారు. చిత్తూరు మండలంలో చేలూరు, తులసిపాక వంటి గ్రామాలలో వాగులు, వరదలు వచ్చి చాలా ఇబ్బంది కలుగుతోంది. వెంటనే 5, 6 గ్రామాలకు కలిపి ఒక కేంద్రంలో పెట్టే ఏర్పాటు చేస్తారా?

ఉ. 11.10

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:-డిఆర్ డిపోలు ఏర్పాటు చేసినప్పుడు 4, 5 హేమ్‌లెట్స్‌ను కలిపి ఒక సెంటర్‌గా చేసి ఏర్పాటు చేయడం జరిగింది. ప్రత్యేకంగా ఇప్పుడు చేసింది ఏమీ లేదు. వి.ఆర్.ఎస్ మీద 200 మంది అన్నారు. అది వాస్తవం కాదు. విఆర్ఎస్ మీద 75 మంది ఉద్యోగస్థులు రిటైర్ అయ్యారు. అవన్నీ కలుపుకుంటేనే 157 ఉన్నాయి. 157 కు మళ్లీ కొత్తగా సేల్స్‌మెన్‌ను అపాయింట్‌మెంట్ కొరకు ప్రభుత్వ పరిశీలనలో ఉంది. గత ప్రభుత్వం ఒక్క ఖాళీ కూడా నింపలేదు. నింపాలి అన్న ఆలోచన కూడా చేయలేదు. కొంతవరకు ఇబ్బంది జరిగిన మాట వాస్తవం. రాజయ్య గారు ఇప్పుడు స్పెసిఫిక్‌గా చెప్పారు. ఇంకా అటువంటి ప్లేస్‌లు ఉన్నట్లయితే అటువంటి చోట వారికి అనుకూలంగా గిరిజనుల అటవీ ఉత్పత్తులను కాని, కాపాడడానికి, వారి ఇబ్బందులను దూరం చేయడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. మీరు చెప్పిన వాటి తప్పకుండా నిర్ణయం తీసుకుంటాము.

## జీరో అవర్

మిస్టర్ స్పీకర్:- Now Zero Hour. జీరో అవర్‌లో మీరు చెప్పదలచుకున్నది రెండు నిముషాలలో pass on చేయండి.

శ్రీ బి.సి. గోవిందప్ప(కల్యాణదుర్గ్):- అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో ఎక్జిక్యూటివ్, జుడిషియరీ, లెజిస్లేచర్ మూల స్థంభాలు. అదే విధంగా పత్రికలకు కూడా చాలా ప్రాధాన్యత ఉంది. పత్రికలు సర్వసాధారణంగా జరుగుతున్న విషయాలను, నిజానిజాలను బయటకు తీస్తుంటాయి. వాస్తవాలను బయటకు తీసి వాటిని అందరికీ తెలియజేస్తుంటాయి. కానీ ఇక్కడ జరుగుతున్న విషయం ఏమంటే – మొన్ననే మంత్రి గారు కూడా చెప్పారు. వాస్తవాలను బయటకు తీయడంలో, వాస్తవాలను వెలిబుచ్చడంలో తప్పు ఏముంది అని సభలో చెప్పడం జరిగింది. ఆంధ్రజ్యోతి ప్రతినిధి వారి పేపర్లో జరుగుతున్న వాస్తవాలను నిరభ్యంతరంగా ప్రచురించడాన్ని సాక్షాత్తు మన మంత్రి దివాకర రెడ్డి గారు ఈ పేపర్లవారిని నారదమునులుగా చిత్రీకరించారు. వాస్తవం కాదా? మొన్న అనంతపురం వెళ్లినప్పుడు పేపర్ల వారిని నిలదీశారు. వారి పైన లేనిపోని సమస్య తీసుకు రావడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- వన్ మినిట్ గోవిందప్ప గారు. జీరో అవర్‌లో మీరు ఏ ఇష్యూ రెయిజ్ చేస్తున్నారో నాకు రాసి పంపారు. " Freedon of Press being curtailed". దాని పైన అనుమతి ఇచ్చాను. దీనిలో ఎవరైనా సభ్యులను నేమ్ చేయాలనుకున్నా, ఆరోపణలు చేయాలనుకున్నా మీరు కరక్ట్ ఫారమ్‌లో నోటీసు ఇచ్చి ఇక్కడకు వస్తే ఆ నోటీసు కూడా వారికి సర్వ్ చేస్తే వారు కూడా

దానికి రిప్లయ్ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి మీరు జీరో అవర్‌లో if you want to name a Member then you have to first give me a notice about it. మీరు ఏదైనా సభ్యుని పైన ఆరోపణ చేయాలన్నా, ఎలిగేషన్స్ చేయాలన్నా నా అనుమతి తరువాతనే చేయవచ్చు. నోటీసు ఎందుకు అడుగుతున్నాము అంటే ఏ సభ్యునిపైన ఆరోపణ చేస్తున్నారో వారికి కూడా జవాబు చెప్పడానికి ఉంటుంది. మీరు జీరో అవర్‌లో Freedom of Press అని నాకు పంపించారు. దాని పైన మీరు మాట్లాడే విషయాలు మాట్లాడండి. కాని సభలో ఉన్న వారిపైన కాని, బయట ఉన్న వ్యక్తుల పైన కాని నేమ్ చేయకుండా మీరు ఏదైతే చెప్పాలనుకుంటారో చెప్పండి.

శ్రీ బి. సి. గోవిందప్ప:- ఆ పర్టిక్యులర్ పర్సన్ ఒక పత్రికపైన తన పెత్తనం చెలాయించే విధంగా - మేము ఎందుకు ప్రత్యేకంగా గౌరవ మంత్రి గారిపైన అంటున్నాము అంటే ---

మిస్టర్ స్పీకర్:- ఒక్క నిముషం గోవిందప్ప గారు - ఇక్కడ నేను చాలా క్లియర్‌గా చెప్పాను. మీరు చెప్పండి. కాని మీరు వారిపైన చెప్పే ముందు నాకు నోటీసు ఇవ్వండి. రూలు పొజిషన్ చెబుతూ నోటీసు ఇస్తే అప్పుడు మీరు చెప్పవచ్చు. Without giving any notice మీరు స్పెసిఫిక్‌గా మంత్రి గారి పైన, సభ్యుల పైన అంటే మళ్లీ వారికి అవకాశం ఇవ్వాలి. మళ్లీ వారు ఇటు వైపు నుంచి ఆరోపణ, మళ్లీ నా పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇంకొకటి - ఈ విధంగా బాగుండదు. మీరు ఫ్రీడమ్ ఆఫ్ ప్రెస్ పైన మీ అభిప్రాయం మీరు చెప్పండి. ఒకవేళ మీరు మెంబర్‌ని నేమ్ చేయాలనుకున్నప్పుడు వేరే రూపంలో మీరు రూల్ కోట్ చేస్తూ రండి.

శ్రీ బి.సి. గోవిందప్ప:- ఈ ప్రజాస్వామ్యంలో అందరికీ బాగా తెలుసు. మనం అందరమూ వేదికలు ఎక్కి బ్రహ్మాండంగా చెబుతున్నాము. ప్రజాస్వామ్యంలో లెజిస్లేచర్, జుడిషియరీ, ఎగ్జిక్యూటివ్ దానితోబాటు పత్రికా స్వేచ్ఛ ఉంది. కానీ పేపర్లు ఎప్పుడూ కూడా నిజానిజాలు బయటకు తీసి వాటిని సమాజానికి తెలియజేస్తాయి. సాక్షాత్తు మంత్రి గారు వాటిని నారదమునులుగా చిత్రీకరించి, వారిని భయపెట్టడం, బెదిరించడం ఎంతవరకు సమంజసం? మీ ద్వారా గౌరవ మంత్రి గారికి, సభకు తెలియజేస్తున్నాను. ఎందుచేతనంటే దీని మూలంగా పత్రికా స్వేచ్ఛను అరికట్టడం లేకపోతే వారి గొంతు నొక్కడం సమంజసం కాదు. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో పేపర్ వారు, రైతు సంఘాలు, వివిధ పార్టీలకు సంబంధించిన వారు, విద్యార్థి సంఘాలు రాస్తా రోకోలు, ధర్నాలు చేస్తున్నారు. దీని వల్ల ప్రజాస్వామ్య మనుగడకు ముప్పు వాటిల్లుతుంది. నేను ఈ రోజు ఇన్‌ఫర్మేషన్ మినిస్టర్ గారిని అడుగుతున్నాను. ఈ ప్రజాస్వామ్యంలో పత్రికల వారికి స్వేచ్ఛ ఉందా, లేదా? ముఖ్యంగా మీ ప్రభుత్వంలో స్వేచ్ఛ ఉన్నదా, లేదా? నిర్భయంగా వాస్తవాలను బయటకు తీసి సమాజానికి తెలియజేయవలసిన అవసరం, హక్కు ఉందా, లేదా? ప్రజాస్వామ్యంలో పత్రికలకు స్వేచ్ఛ ఉన్నదా, లేదా? దయచేసి వారి హక్కులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదా, లేదా? ప్రజాస్వామ్య విలువలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందా, లేదా? దయచేసి మంత్రి గారిని దీనిపైన స్టేట్‌మెంట్ ఇవ్వాలని కోరుతున్నాను. ఎందుచేతనంటే వారికి అనుకూలంగా పేపర్లు రాస్తే బాగుంటుంది. లేకపోతేలేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఇది జీరో అవర్. త్వరగా కంప్లీట్ చెయ్యండి.

శ్రీ బి.సి. గోవిందప్ప:- నేను కంప్లీట్ చేస్తాను. వారికి అనుకూలంగా వార్తలు రాయకుండా పోతే రకరకాలుగా చిత్రీకరించి వాళ్ల నోరు మూయిస్తున్నారు. దౌర్జన్యం చేస్తున్నారు. బెదిరిస్తున్నారు. దీని మూలంగా అనంతపురం జిల్లాలో రాస్తా రోకోలు చేస్తున్నారు. దయచేసి ఇన్‌ఫర్మేషన్ మినిస్టర్ గారిని ఈ విషయంలో చొరవ తీసుకుని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వాలని కోరుతున్నాను. మినిస్టర్ గారు నిజాల్ని గుర్తించి వారికి న్యాయం చేసి ప్రజాస్వామ్యంలో ఉన్న విలువలను కాపాడాలని కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్ టేక్ యువర్ సీట్స్.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:– అధ్యక్షా,

MR. SPEAKER: ( Addressing Sri J.C. Diwakar Reddy) వారు మీ పేరు తీశారు. నేను దానిని విత్‌డ్రా చేయించాను. I told him to come in right form.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:– అధ్యక్షా, మొట్టమొదటిది – వారు నోటీసు ఇవ్వకుండానే ఆ రకమైన ప్రస్తావన తీసుకు రావడం సరైనది కాదు. అది తప్పు అని మీరు చెప్పవలసిన అవసరం ఉంది. రెండవది – ఆయన మరి ఏ ఉద్దేశ్యంతో ప్రస్తావన చేశారో నాకు తెలియదు కాని ఆ పేపర్లో వచ్చినది రఘువీరా రెడ్డి గారికి, దివాకర రెడ్డి గారికి ––

మిస్టర్ స్పీకర్:– నో డిస్కషన్.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:– ప్లీజ్ లిజన్ మి. నేను ఏ వ్యక్తి పైన అట్రిబ్యూట్ చేయడం లేదు. నేను సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. అక్కడ లోకల్ పేపర్లలో ఇద్దరి మంత్రుల మధ్య కోల్డ్ వార్ జరుగుతోంది అని అనంతపురం జిల్లాలో ప్రధానంగా వచ్చింది. దాని మీద రఘువీరా రెడ్డి గారు, నేను ప్రెస్ కాన్ఫరెన్సుకు వెళ్లాము. అన్ని ప్రెస్‌ల వారు ఉన్నారు. కేవలం ఆంధ్రజ్యోతి పేపర్ వాళ్లు లేరు. నేను అక్కడ అడిగిన మాట వాస్తవం. ''ఎవరండీ ఇది రాసినతను? ఏమి ఆధారం ఉంది? ఒకవేళ 10 శాతం ఉంటే 90 శాతం మసాలా పెట్టి రాస్తే ఫర్వాలేదు. ఒక్కశాతం నిజం లేనప్పుడు ఎందుకు రాశారు, ఎక్కడి నుంచి ఆధారం దొరికింది, దయచేసి చెప్పండి'' అని అడిగాను. ఆ ఒక్క పేపర్ తప్ప మిగతా ఏ పేపరూ రాయలేదు. ఇవ్వాళ సమాజంలో కొంతమంది వ్యక్తులకు, కొన్ని సంస్థలకు ఉన్నటువంటి ప్రత్యేకమైన రక్షణను ఆసరా చేసుకుని ఇతరులపైన బురద చల్లడం నేర్చుకున్నారు.

ఉ.11.20

ఇది మాకు, ఈ ప్రభుత్వానికి పత్రికల పైన, పత్రికా స్వేచ్ఛ పైన పూర్తి నమ్మకం వుంది. అధ్యక్షా, ఇదే హౌస్‌లో ఎవరండీ వార్త పేపరు గురించి, ఏ రకంగా మాట్లాడారండీ? ఏమి చేశారండీ? పత్రికా స్వేచ్ఛ కావాలని వారికి వుందా, మాకు వుందా అని నేను అడుగుతున్నాను. కాబట్టి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కాని వాళ్లకు ప్రత్యేకమైన హక్కులు వున్నాయని, వాళ్లకు ఇష్టం వచ్చినట్లు రాయడం బాగుండదు. దానిని ఏమైనా నిరూపణ చేయగలిగినప్పుడే రాయాలి తప్ప, నిరూపణ చేయలేనప్పుడు అవాస్తవాలు రాయడం సరైనటువంటిది కాదని ఈ సభాముఖంగా నేను పత్రికల వారికందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. అవాకాలు, చెవాకులు రాయడం న్యాయం కాదు, పద్ధతి కాదు. వాస్తవాన్ని రాయవలసిందే, చేయవలసిందే. పత్రికా స్వేచ్ఛను కాపాడవలసిందే. ఏ విషయం గురించైనా ప్రజలకు తెలియపరచవలసిన హక్కు వాళ్లకు వుంది. ఆ హక్కును మేము అభినందిస్తున్నాము కాని ఊహాగానాలతో రాయడం, ఇంకొకటి కించపరుస్తూ రాయడం సరైంది కాదని పత్రికల వారందరికీ మీ ద్వారా మనవి చేస్తున్నాను.

MR. SPEAKER : I am sorry, you have made your point. గోవిందప్ప గారు దయచేసి నామాట వినండి. మీరు ఏదైతే ఇష్యూ రెయిజ్ చేశారో, దానిని మీరు జీరో అవర్‌లో రెయిజ్ చేశారు. కాబట్టి జీరో అవర్ రెయిజ్ చేసిన ఇష్యూను మినిష్టరు గారు నోట్‌చేసుకున్నారు. He will take necessary action అని చెప్పారు. అది జీరో అవర్ ప్రొసీజర్. మీరు మంత్రిగారి పేరు ఎత్తి అన్నారు కాబట్టి మంత్రిగారు దానిపైన క్లారిఫికేషన్ ఇచ్చారు. Now the issue is closed. మీరు అడిగిన ప్రశ్న ప్రభుత్వానికి ఇచ్చారు, దానిపైన మీకు సమాధానం మూడు రోజులలో వస్తుంది. రంగారెడ్డి గారు మీరు మాట్లాడండి.

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, మా నియోజక వర్గములోని మట్టంపల్లి మండలంలోని నాయకులు నకిలీ ఇండెంట్స్‌ను సృష్టించి పనికి ఆహార పథకానికి సంబంధించిన వందలాది బస్తాల బియ్యమును కాజేయడం జరిగింది. 1900 బస్తాలకు నకిలీ ఇండెంట్స్ సృష్టించి, ఫోర్జరీ సంతకాలు చేసి వాటిని కాజేయడానికి ప్రయత్నం చేశారు. 700 బస్తాలను మాత్రం వాళ్లు డ్రా చేయడం జరిగింది. దీనికి కథానాయకుడు ఆ మండల జెడ్‌పిటిసి సభ్యుడు, తెలుగుదేశం నాయకుడు గోలి వెంకటేశ్వర్లు. ఆయన, ఆయన పార్టీకి సంబంధించిన వారు కొంతమంది ఈ నకిలీ ఇండెంట్స్‌ను సృష్టించి, ఫోర్జరీ సంతకాలు చేసి, డిప్యూటీ పి.ఆర్.ఓది కూడా ఫోర్జరీ సంతకం చేసి యం.ఆర్.ఓలను నమ్మించి వందలాది బస్తాల బియ్యంను వారు తరలించడం జరిగింది. ఇది బయట పడింది. తరువాత డిప్యూటీ పి.ఆర్.ఓ, యం.ఆర్.ఓ లు కూడా స్పష్టంగా ఆర్.డి.ఓ., ముందు స్టేట్‌మెంట్ చేయడం జరిగింది. ఈ విధంగా జెడ్.పి.టి.సి. సభ్యుడు మోసం చేసి తీసుకువెళ్లడం జరిగింది. అయినా కూడా ఇంతవరకు ఏలాంటి చర్యను కూడా అతని మీద కాని, అతని అనుచరుల మీద గాని తీసుకోలేదు. అక్కడ వారం,పది రోజుల నుండి అఖిలపక్షం ఆధ్వర్యంలో యం.ఆర్.ఓ., ఆఫీసు ముందు రిలే నిరాహారదీక్షలు చేయడం జరుగుతుంది. 2001వ సంవత్సరం నుండి ఆ మండలంలో పెద్దయెత్తున ఈ పనికి ఆహార బియ్యం కుంభకోణం నడవడం జరుగుతుంది. 40 శాతం పనులు చేయకుండా ఈ బియ్యం మొత్తంను డ్రా చేసి కోట్లాది రూపాయలను తినివేయడం జరిగింది. అక్కడ ఆందోళనగా వున్నారు. జెడ్.పి.టి.సి., సభ్యులు, తెలుగుదేశం నాయకులు స్పష్టంగా తప్పు చేశారని తెలిసింది కాబట్టి వారి మీద చర్య తీసుకోడానికి ప్రభుత్వానికి చేతకాకపోతే ఎట్లా సర్? ప్రభుత్వం వున్నదా, లేదా? అధికారులు వున్నారా, లేరా అని అక్కడి ప్రజలు వారం, పది రోజుల నుండి చెప్పుకుంటున్నారు. ఇన్ని రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా ఒక్క అధికారి కుడా రాడు. జిల్లా కలెక్టరు కూడా రాలేదు. సంబంధిత వ్యక్తులపై చర్య తీసుకోవాలి. ఈ అవినీతిపై వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, రంగారెడ్డి గారు చెప్పినది నోట్ చేసుకున్నాను. మరొక్కమారు వారి దగ్గర వున్నటువంటి ఆధారాలను ఇస్తే ఈ రోజే ఎంక్వయిరీ చేయించేదానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది. ఆధారాలను వెంటనే ఇవ్వండి. ఈ రోజే ఎంక్వయిరీకి పంపిస్తాము.

శ్రీ సిహెచ్. వెంకట రెడ్డి : అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్. ఈ జీరో అవర్‌కి సంబంధించి మాకు మూడు రోజులలో సమాధానమిస్తామని అన్నారు కాని వారం రోజులైనా మాకు సమాధానం రాలేదు. మీరు ఆన్సర్స్‌ను తప్పనిసరిగా, తొందరగా ఇప్పిస్తే తప్ప మాకు న్యాయం జరగదు. ఆన్సర్స్ ఇప్పించేటట్లు చూడాలి. ఇంతవరకు ఒక్కదానికి కూడా ఆన్సర్ రాలేదు. మీరు దీనిని సీరియస్‌గా తీసుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ రోజున చేనేత రంగం పూర్తిగా సంక్షోభంలో నెట్టబడింది. రాష్ట్రంలో 3,20,000 మగ్గాలపై 16 లక్షల మంది పనిచేస్తున్నారు. వీరి జీవన విధానం దయనీయంగా వుంది. గత ప్రభుత్వాల పాలసీల మూలంగా వారి బ్రతుకు బజారు పాలై, ఆర్థికంగా చితికి, చిక్కి, పోయారు. ఆత్మహత్యల పాలౌతున్నారు. ఈ మధ్యనే మొన్న పోచారంలో శ్రీనివాస్ అనే ఒక చేనేత

కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. అక్కడ స్థానిక సంస్థల రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం వైపు నుండి దానిపైన ఇప్పటి వరకు ఎటువంటి ఆలోచన చేయలేదు, స్పందన లేదు. దానిపైన ప్రభుత్వం తక్షణమే స్పందించవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఆత్మహత్యల పాలైన చేనేత కార్మికులకు ఎక్స్‌గ్రేసియో ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచించాలని తమ ద్వారా కోరుతున్నాను. ఈ చేనేత పరిశ్రమ సంక్షోభంలో పడడానికి కారణం కేంద్ర ప్రభుత్వం దాని పైన విధించిన 9.2 శాతం సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ. దానిని వెంటనే రద్దు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలి. సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ విధించడం వలన ఉత్పత్తి రేట్లు పెరిగి, వస్త్రాలు అమ్ముడుపోక కార్మికులకు ఉపాధి కరువైతుంది. 11 రకాల వస్త్రాలను కేవలం చేనేత రంగంలోనే తయారు చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. వాటిని పవర్ లూమ్ కూడా తయారు చేసినందువలన ఈ రెండింటి మధ్యన గందరగోళం వచ్చి చేనేత కార్మికులకు దయనీయ పరిస్థితి వచ్చింది. గతంలో కూడా ప్రభుత్వం ఈ చేనేత వస్త్రాలను ఆప్కో ద్వారా కొనుగోలు చేసేది. ఇటువంటి కొనుగోళ్లను ఇప్పుడు చేయడం లేదు. కాబట్టి ప్రభుత్వ అవసరాలకు సరిపడా చేనేత బట్టను కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి ఏమిటంటే శ్రీరాములు అనే పేరుగల ఆప్కో ఛైర్మన్‌గా వున్నప్పుడు 5 కోట్ల రూపాయల కుంభకోణం జరిగింది. 16 మంది డైరెక్టర్లపై ఆరోపణలు చేస్తున్నారు. అక్కడ ధర్నా కూడా చేస్తున్నారు. దానిపైన కూడా సమగ్రంగా దర్యాప్తు చేయించాలని తమ ద్వారా కోరుతున్నాను. అదే విధంగా ఆప్కోకు 50 కోట్ల రూపాయలు కేటాయించి పేరుకుపోయిన వస్త్రాలను ఖరీదు చేయడానికి చర్యలు తీసుకోవాలి. ఈ అపెరల్, టెక్స్‌టైల్ పార్కుల వలన చేనేత కార్మికులకు ఉపాధి కల్పింపబడడం లేదు. ఇది చాలా తప్పుడు ఆలోచనగా వుంది. వాస్తవానికి ఈ అపెరల్, టెక్స్‌టైల్ పార్కులు ప్రైవేటు వ్యక్తులు వ్యాపారం చేసుకొనడానికి ఉపయోగపడుతున్నాయి తప్ప చేనేత కార్మికులకు ఏవిధంగానూ ఉపయోగపడడం లేదు కాబట్టి దానిపైన కూడా ఆలోచన చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. అదే విధంగా చనిపోతున్న చేనేత కార్మికులను బతికించడానికి తక్షణమే చర్యలు తీసుకొని, వారికి ఉపాధి కల్పించాలనే ఆలోచన చేయాలి. కార్మికునికి గుర్తింపు కార్డును ఇవ్వాలి. అతను నేసిన చీరలను కొనుగోలు చేసేదానికి గుర్తింపు కార్డును ఇచ్చి కొనుగోలు చేయవలసిన అవసరముంది. అదే విధంగా ఒక్కొక్క చేనేత కార్మికునికి 250 రూపాయల పెన్షన్ ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచన చేయాలని కూడా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**SRI AKBARUDDIN OWAISI**(Chandrayanagutta)**:** Speaker sir, this issue is related to encroachment of endowments land of a church by the department of police. A Church by name Lady of Lourdes situated at the foothill of Hill Fort road adjacent to Ex-Servicemen Colony. It is a 95 years old church. This is only the Holy Land in the entire state of Andhra Pradesh, which enacts passion of death of Jesus. This land admeasuring 833 square yards has also entered in the endowment record in the year 1952. Again the revenue record also shows that it is a government land. There was confusion between the endowment and revenue departments. This issue was contested in the lower court and High Court and both the courts gave judgements in favour of church authorities. Inspite of court judgement, the police department started construction of Saifabad Police Station in this land. Through you, my humble submission to the government is that it is a very sacred land for the Christian community and Mumtaqub is also there from the year 1910. In endowments records this area is listed as church land. I request the Hon'ble Minister for Endowments to please look into the records, court judgement, mumtaqub and stop the construction of the ongoing Saifabad Police Station construction immediately because the construction is going on very fast.

ఉ.11.30

శ్రీ ఫరీదుద్దీన్ మహమ్మద్ : నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి విషయం తెలియచేసి, తగు చర్యలు తీసుకోవలసిందిగా తెలియచేస్తాను.

శ్రీ కె. రాములు : అధ్యక్షా, ఈ విషయం రూరల్ డెవలప్‌మెంట్ మంత్రిగారికి సంబంధించినది. రాష్ట్రంలో అనేక గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఉంది. కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి నియోజకవర్గంలోని అనేక మండలాల్లోనూ, గ్రామాల్లోనూ తాగునీరు

దొరక్క ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇంతకు ముందే మంత్రిగారికి విన్నవించుకోవడం జరిగింది. కనీసం వంద గ్రామాల్లో అయినా ఒక్కొక్క బోర్‌వెల్ వేయాలని చెప్పితే, వారు దానిని సి.ఇ.,ఆర్.డబ్ల్యూ.ఎస్.కు వ్రాశారు. సి.ఇ. ఆ తరువాత దానిని ఎస్.ఇ., ఆర్.డబ్ల్యూ.ఎస్., కరీంనగర్‌కు వ్రాశారు. కరీంనగర్ జిల్లాలో ఈ శాఖకు తగినంత నిధులు లేవని చెప్పడంతో మళ్లీ మొదటికి వచ్చింది. కతలాపూర్, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లో ఏ గ్రామం చూసిన కరవు తాండవిస్తున్నది. వెంటనే దీని మీద చర్యలు తీసుకుని, ప్రతి గ్రామంలో కనీసం రెండు బోర్లు అయినా వేయించాలని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, విషయాన్ని సంబంధిత మంత్రిగారికి తెలియచేస్తాను. గౌ.సభ్యులు చెప్పిన విషయాలన్నీ కాగిత రూపంలో ఇస్తే, వెంటనే అక్కడ తాగునీటి ఇబ్బంది లేకుండా ఎటువంటి ప్రయత్నాలు చేయాలో, వాటిని చేపట్టడం జరుగుతుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, గత ఎన్నికల ప్రచార సమయంలో మేము చాలా బస్తీలు తిరగడం జరిగింది. అక్కడ చాలా మందికి రేషన్ కార్డులు లేవు. ఎన్నికల తరువాత ఇప్పిస్తామని చెప్పడం జరిగింది. ఈ విషయమై ఇప్పుడు సివిల్ సప్లయిస్ ఆఫీసర్స్‌ను అడిగితే ఎవరూ కూడా స్పందించడం లేదు. ఒక దిక్కు రేషన్‌కార్డులు రద్దు చేస్తామంటున్నారు. రాష్ట్రంలో ఈ విషయంలో స్పష్టత లేదు. ప్రస్తుతం ఉన్న కార్డులను రద్దు చేస్తారా? ఒకవేళ రద్దు చేసేటట్లయితే ఎప్పటిలోగా కొత్త కార్డులు ఇస్తారు? ఎలక్షన్స్ ముందు గత ప్రభుత్వం కొత్త కార్డ్సు ఇవ్వడం జరిగింది. అయితే, కిరోసిన్ కూపన్స్, సబ్సిడీ బియ్యానికి సంబంధించిన కూపన్స్ ఇంతవరకు ఇవ్వలేదు. దాని వల్ల బస్తీల్లోని ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అర్హులైన వారికి ఎప్పటిలోగా కార్డులు ఇస్తారు?

తరువాత, సివిల్ సప్లయిస్ డిపార్టుమెంట్‌లో విపరీతంగా అవినీతి పేరుకొనిపోయింది. ఏళ్ల తరబడి ఒకే సర్కిల్‌లో ఇన్‌స్పెక్టర్స్, చెకింగ్ ఇన్‌స్పెక్టర్స్ పనిచేస్తుండటం వల్ల అవినీతి పెరిగిపోతున్నది. వీరి కారణంగా పేద ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు అని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను.

డా. జి. విజయరామారావు : విషయాలన్నీ నోట్ చేసుకున్నాను. సమాధానం పంపిస్తాను.

శ్రీ ఎల్. రాజారావు : అధ్యక్షా, ఇది గిరిజన ప్రాంతాలను పట్టి పీడిస్తున్న జ్వరాలకు సంబంధించిన సమస్య. నిన్న గౌ.వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగారు పెద్దబయలు మండలంలోని కొన్ని మారుమూల ప్రాంతాలను పర్యటించడం జరిగింది. చాలా గ్రామాల్లో ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నారు. వైద్య బృందాలు కూడా గ్రామాలకు వెళ్లుతున్నాయి. మందులు ఇస్తున్నారు. కాని జ్వరాలు తగ్గడం లేదు. పేషెంట్స్‌ను మేము అడిగినపుడు మేము మందులు వేసుకుంటున్నాము కాని జ్వరాలు తగ్గడం లేదని చెపుతున్నారు. తరువాత, ప్రయివేట్ షాప్స్‌ల్లో కొన్న ఒక ప్యారాసెటమల్ వేసుకొంటే జ్వరం తగ్గుతున్నది, కాని గవర్నమెంట్ వారు ఇచ్చినవి నాలుగు ప్యారాసెటమల్ టాబ్లెట్స్ వేసుకుంటే కాని తగ్గడం లేదు. ఈ నాలుగు మాత్రలకు, ఒక మాత్రకు ఉన్న తేడా ఏమిటో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. లక్ష్మీనారాయణ : గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, సంబంధిత మంత్రిగారికి తెలియచేయడం జరుగుతుంది.

శ్రీమతి డి.కె.అరుణ (గద్వాల్): అధ్యక్షా, రంగారెడ్డి జిల్లా మర్పల్లి మండలంలోని కలగూడ గ్రామంలో బాణామతి చేస్తున్నారు అనే ఆరోపణతో గురువారం రాత్రి ఏడు గంటలకు సుంకు లక్ష్మి, రాచయ్య అనే ఇద్దరు వ్యక్తుల్ని కరెంట్ స్థంబానికి

కట్టేసి కొట్టారు. అంతేకాకుండా సుంకు లక్ష్మి బట్టలూడదీసి, నగ్నంగా బజారులో కొట్టడం జరిగింది. ఆమె వంటి మీద యాసిడ్ పోసి, *చిత్ర హింసలు పెట్టి కత్తులతో పొడిచారు. ఈ అమానుష సంఘటనకు సంబంధించి* ఎంత మంది మీద మీరు కేసులు పెట్టారు, ఎంత మందిని అరెస్టు చేశారు? భవిష్యత్‌లో ఇలాంటి దురదృష్ట సంఘటనలు జరగకుండా చూసేందుకు ఏ చర్యలు తీసుకుంటారో సంబంధిత మంత్రిగారు తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మి నారాయణ : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. హోమ్ మినిస్టర్‌గారికి తగు చర్య నిమిత్తం తెలియచేస్తాను.

శ్రీ ఇ.రాజేందర్ (కమలాపూర్): అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గవర్నమెంట్ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో, యూనివర్సిటీల్లో గత నాలుగు సంవత్సరాలుగా కంట్రాక్టు పద్ధతిలో లెక్చరర్లను నియమించడం జరుగుతున్నది. ఇందులోని *చిక్కల్లా ఏమిటంటే ఈ విధంగా లెక్చరర్స్‌ను నియమించిన* తరువాత మధ్యలో ఎవరైనా ట్రాన్స్‌ఫర్ చేసుకుంటే అర్ధాంతరంగా ఒక సంవత్సరం జరగక్కుండానే తీసివేసి ఆస్కారం కూడా ఉంది. రెండవది, ఈ లెక్చరర్లు పది నెలల పాటు పాఠాలు చెపుతున్నారు. అయితే వారికి ఆ పది నెలల జీతాలు కాకుండా కేవలం అయిదారు నెలల జీతాలు మాత్రమే ఇస్తున్నారు. అంతేకాకుండా ఈ సంవత్సరం అపాయింట్ అయిన లెక్చరర్స్‌ను, తిరిగి తరువాత సంవత్సరంలో కూడా వారిని కంటిన్యూ చేయాలని, అలా చేయకుండా అర్ధాంతరంగా మమ్మల్ని తీసివేస్తున్నారని గతంలో విన్నవించుకోవడం జరిగింది. అప్పటి ప్రభుత్వం దీని గురించి పట్టించుకోలేదు. ఒకసారి పనిచేసిన ఇటువంటి కంట్రాక్టు లెక్చరర్స్‌కు నెక్స్ట్ ఇయర్ వారికి తప్పకుండా ప్రయార్టీ ఇవ్వాలి. అది ఒకటి. రెండవది, 10 నెలలు పనిచేస్తున్న లెక్చరర్లకు అయిదారు నెలలు కాకుండా, పది నెలల జీతం చెల్లించాలి. మూడవది, ఉద్యోగ భద్రత కల్పించాలి.

శ్రీ పి. వేంకటేశ్వరరావు : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ పి. రామచంద్రా రెడ్డి (పీలేర్): అధ్యక్షా, ఇది ట్రాన్స్‌కో డిపార్టుమెంట్‌కు సంబంధించినది. ప్రభుత్వం చాలా ఆర్థిక భారమైనా కాని ఎన్నికల సమయంలో ప్రామిస్ చేసి, దానిని నిలబెట్టుకునే విధంగా ఉచిత విద్యుత్‌ను పేద రైతులందరికీ , రైతు కూలీలకు వర్తింప చేయడం జరిగింది. మా జిల్లాలో అటువంటి బకాయిలు రద్దు చేసినా కూడా కొన్ని మండలాల్లో కోట్లాది రూపాయాలు చెల్లించడం జరిగింది. ఎంచేతంటే అక్కడ దాదాపు పది, పదిహేను సంవత్సరాల నుండి విద్యుత్ ఛార్జీలు చెల్లించడం లేదు. ముఖ్యంగా చంద్రబాబునాయుడు స్వగ్రామంలో కూడా చాలా మంది రైతులు లక్షల రూపాయల పైనే బకాయి పడినప్పటికీ, వారు లబ్ది పొందే విధంగా ఈ బకాయిలన్నింటిని రద్దు చేయడం జరిగింది. కాని మొదటి నుండి ఏ మండలాల్లో అయితే ప్రాంప్ట్‌గా ఈ ఛార్జీలు చెల్లిస్తూ ఉన్నారో, అలాంటి మండలాల్లో మా ఏరియా కూడా వస్తుంది. ఈ విద్యుత్ బకాయిల మాఫీ వల్ల మా దగ్గర ఎక్కువుగా లబ్ది చేకూరలేదు. అలాంటి గ్రామాల్లో గత పది రోజులుగా ట్రాన్స్‌కో అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా విజిలెన్స్ దాడులు చేయించడం జరుగుతున్నది. క్రిమినల్ కేసులు పెడుతున్నారు. అంతేకాకుండా అధిక మొత్తంలో పెనాల్టీలు వేస్తున్నారు. ఈ విధంగా పేద రైతుల మీద అదనంగా భారం మోపడం జరుగుతున్నది. నా విజ్ఞప్తి ఏమిటంటే అనేక సంవత్సరాల నుండి ఎవరైతే విద్యుత్ ఛార్జీలు చెల్లిస్తున్నారో వారి మీద ఇటువంటి కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటున్నారు, ఎవరయితే గత పది, పదిహేను సంవత్సరాల నుండి ఛార్జీలు చెల్లించడం లేదో వారి మీద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. బాకీ పడ్డ వాళ్లకు మాఫీ వర్తింపచేస్తున్నారు.
ఉ.11.40

అక్కడంతా కూడా ఈ ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా ప్రవర్తించకుండా మీరు తక్షణం నిలుపు చేయండి. దీనికి ఏదైనా ఉంటే, ఛార్జీలు చెల్లించడానికి మేము వారిని మోటివేట్ చేస్తాము. కాబట్టి తక్షణమే స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ బి. కృష్ణార్జున చౌదరి(ఆలమూరు) : అధ్యక్షా, మా నియోజకవర్గం ఆలమూరులో గౌతమి నది 38 కిలోమీటర్లు ప్రవహిస్తోంది. అక్కడ బడువానిలంకలో సుమారు 3 వేల జనాభా ఉన్నారు. 1986, 90, 94, 2001 వరదలలో అక్కడ ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు. గత ప్రభుత్వం శాశ్వతమైన పనులు ఏమీ చేయనందువల్ల ఆ గ్రామం ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. గత సంవత్సరం పుష్కరాలలో పుష్కరఘాట్‌ల నిర్మాణం జరిగింది. కాని 11 నెలలు తిరగకుండానే పుష్కరఘాట్ కూలిపోయింది. గత 10 సంవత్సరాలుగా 320 మీటర్లు దాదాపు 600 ఎకరాలు గోదావరిలో కలిసిపోయింది. ఈ లంక గ్రామంలో రైతులు లంక భూమి మీద ఆధారపడి ఉన్నారు. 600 ఎకరాలలో లంకకు సంబంధించిన భూమి గోదావరిలో కలిసిపోయింది. గోదావరిలో ఎక్కువగా ఫ్లడ్ ఎఫెక్టెడ్ లంక మీద జరుగుతూ ఉండటం వల్ల లంక గ్రామం తరిగిపోతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే, మరో 10 సంవత్సరాలలో ఈ లంక గ్రామం పూర్తిగా కనుమరుగైపోయే ఆస్కారం ఉంది. అలాగే నా నియోజకవర్గంలో కపిలేశ్వరపురంలో గత వరదల్లో రిపేరు చేశారు తప్ప శాశ్వతమైన రిపేరు జరగలేదు. అక్కడ గ్రాయింట్సు వేయాలి. బడుగువానిలంకలో 4 గ్రాయింట్సు వేయాలి. వేస్తే కాని చాలా ఇబ్బంది గా ఉంది. నారాయణలంక గ్రామంలో వంతెన ఉంది. గత వరదలో అది డ్యామేజీ అయింది. మళ్లీ వరద ప్రెషర్ వస్తే, అది పూర్తిగా కూలిపోయి, నారాయణలంక వెళ్ల లేని పరిస్థితి ఉంది. వరద కాలం కాబట్టి తక్షణమే చర్యలు తీసుకుని ప్రమాద నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : నోట్ చేసుకున్నాం అధ్యక్షా. వారికి సమాధానం పంపుతాము.

## సభా సమక్షములో ఉంచబడిన పత్రములు

1) A copy of the notifications issued in G.O. Rt.Nos.873, 874, 875 and 876, Industries and Commerce (Tex) Department, dated 19-11-2003 as required under Section 3 of the Andhra Pradesh Relief Undertaking (Special Provision) Act, 1971.

MR. SPEAKER : The Government Resolution deemed to have been moved.

## ప్రభుత్వ తీర్మానము
## దక్షిణ మధ్య రైల్వే మరియు దక్షిణ రైల్వే మొదలైన రైల్వేకు సంబంధించిన వినియోగదారుల సంప్రదింపుల కమిటీల పునర్నిర్మాణము గురించి

DR. Y.S. RAJASEKHARA REDDY (Hon'ble Chief Minister) : Sir, with your permission, I beg to move :

" That the Railway Administration at South Central Railway/East Coast Railway/Southern Railway/South Western Railway propose to reconstitute the Zonal Railway Users Consultative

Committees/Divisional Railway Users Consultative Committees and requested the Government to communicate the name of one Member of State Legislature for each Committee to serve on the reconstituted Committees of ZRUCC/DRUCC at the respective places. The Assembly do recommend to the Government the names of One Member to each Committee elected by the Assembly to serve on the ZRUCCs/DRUCCs at the places detailed below :-

1) <u>South Central Railway</u>

| | | |
|---|---|---|
| ZRUCC | ..... | 1 Member |
| <u>DRUCC</u> | | |
| Secunderabad Division | ..... | 1 Member |
| Vijayawada Division | ..... | 1 Member |
| Guntakal Division | ..... | 1 Member |
| Guntur Division | ..... | 1 Member |

2) <u>East Coast Railway</u>

| | | |
|---|---|---|
| ZRUCC | ..... | 1 Member |
| <u>DRUCC</u> | | |
| Waltair Division | ...... | 1 Member |
| Khurda Division | ...... | 1 Member |

3) <u>Southern Railway, Chennai</u>

| | | |
|---|---|---|
| ZRUCC | ...... | 1 Member |
| DRUCC | ...... | 1 Member |

4) <u>South Western Railway, Hubli</u>

| | | |
|---|---|---|
| ZRUCC | ...... | 1 Member |
| DRUCC | ...... | 1 Member " |

MR. SPEAKER : Government Resolution was moved.

## ప్రకటన

## దక్షిణ మధ్య రైల్వే మరియు దక్షిణ రైల్వే మరియు ఇతర రైల్వేలకు సంబంధించిన వినియోగదారుల సంప్రదింపుల కమిటీల యొక్క ఎన్నికల కార్యక్రమము గురించి

I have to announce to the House that for the conduct of election of 12 members of Andhra Pradesh Legislative Assembly to serve on the reconstituted Zonal Railway Users Consultative Committees and Divisional Users Consultative Committees of South Central Railway, East Coast Railway, Southern Railway, South Western Railway, I fix the following programme.

1) Last date for filing nominations ..... 3-00 PM (19-7-04 i.e, Monday)

2) Date for scrutiny of nominations ..... 11-00 AM(20-7-04 i.e. Tuesday)
3) Last Date of withdrawal of candidatures ..... 3-00 PM (22-7-04 i.e., Friday)

Now, Tea-Break for 10 Minutes.

**( The house then adjourned for Tea-Break at 11-45 AM for ten minutes)**

(The House re-assembled at 12.12 p.m. after the tea break with the Hon'ble Chairman Sri C.Narsi Reddy in the Chair.)

## 2004– 2005 సంవత్సరమునకు ఆదాయ, వ్యయ (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . **XVIII** (18) – గృహ నిర్మాణం
అభ్యర్థన నెం . **XXII** (22) – గిరిజన సంక్షేమం
అభ్యర్థన నెం . **XXV** (25) – మహిళా, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమం
అభ్యర్థన నెం . **XXIV** (24) – అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం
అభ్యర్థన నెం . **XXI** (21) – సాంఘిక సంక్షేమం
అభ్యర్థన నెం . **XXIII** (23) – వెనుకబడిన సంక్షేమం

( ప్రతిపాదించబడినవి)

Sri D.S.Redya Naik, Minister for Social Welfare: Sir, on behalf of the Hon'ble Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.775,81,42,000/- under Demand No.XVIII(18) - Housing".

"That the Government be granted a sum not exceeding Rs.544,50,36,000/- under Demand No.XXII (22) - Tribal Welfare".

"That the Government be granted a sum not exceeding Rs.574,60,19,000/- under Demand No.XXV (25) - Women, Child and Disabled Welfare".

Sri Mohd.Ali Shabbir, Minister for Information & Public Relations, on behalf of, Minister for Minorities Welfare and Fisheries: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.39,03,49,000/- under Demand No. XXIV(24) - Minority Welfare".

Sri D.S.Redya Naik, Minister for Social Welfare: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.860,54,51,000/- under Demand No.XXI (21) - Social Welfare".

Sri V.Laxmikantha Rao, Minister for Backward Classes Welfare: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.267,66,62,000/- under Demand No.XXIII(23) - Backward Classes Welfare".

CHAIRMAN: Demands are Moved. Cut Motion Nos.415 to 609 are deemed to have been moved.

## డిమాండ్సుపై చర్చ

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, ఈ నాడు వ్యవసాయ డిమాండ్స్ మీద మాట్లాడటానికి , దానికి సంబంధించిన అనుబంధ పద్దులపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ నాడు ఒక కొటేషన్ చెప్పవలసిన అవసరం ఉంది. If the farmer smiles, all the country smiles. If the farmer cries, all the country cries. నేను మీకు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, 1947 వ సంవత్సరంలో మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, దేశ , రాష్ట్ర స్థాయిలలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి. ఈ నాడు దేశంలో, రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా సరే ' రైతులే దేశానికి వెన్నెముక. రైతు రాజ్యమే మనది ' అని చెప్పుకునే పరిస్థితులు ఉన్నాయి. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితేనే దేశం ప్రగతి పథం వైపు వెళుతుందని మన చరిత్ర చెప్పింది. దానిని మనం గుర్తుంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. వ్యవసాయ రంగం బాగుంటే, ఆర్థిక , వాణిజ్యం, వ్యాపార రంగం ఏదైనా సరే ముందుకు వెళుతుందన్న విషయం వాస్తవం . ఆ విధంగా మనం మాట్లాడతాము. ఈ సభలో ఎన్నో సార్లు దాదాపు 65 శాతం వ్యవసాయ రంగం మీద ఆధారపడి ఉన్నారని మనం మాట్లాడాము. ఈ నాడు మనకు ఉన్న కార్మిక సంఘటిత శక్తులన్నీ 65 శాతం వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నాయన్న దానిని గురించి మనం ఆలోచించాలి. భారతదేశం లోని వ్యవసాయం, వ్యవసాయ విధానం, ఏ పద్ధతులలో ముందుకు నడుస్తున్నదో ఈ రోజు మనం ఏ పరిస్థితులలో ఉన్నామో బడ్జెటులో చూస్తున్నాము. దీని మీద సభ్యులు అందరూ తమ అభిప్రాయాలు తెలియజేశారు. భారతదేశంలో ఎప్పుడయితే ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టామో , వ్యవసాయానికి ఇస్తున్న సబ్సిడీలు దేశ స్థాయిలో తగ్గుతున్న వేరియస్ పరిస్థితులను కూడా మనం గుర్తుంచుకోవాలి. ప్రపంచ వ్యాప్తంగా డబ్ల్యుటిఓ ఒప్పందాల భాగస్వామ్యంలో మనం ఉన్నాము, భారతదేశంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని బైట వేయడానికి పరిస్థితులను ఒకసారి గుర్తుంచుకోవాల్సి ఉంటుందని నేను కోరుతున్నాను. ప్రపంచ వాణిజ్య, వ్యవసాయ రంగాల స్థాయిలో భారత దేశ రైతాంగం ఎటు వుందో ఒకసారి మనం చూడాలి. ఎవరిని అడిగినా ఇటువంటి పరిస్థితులను మన దేశ, రాష్ట్ర రైతులు ప్రపంచ వ్యాప్తంగా తట్టుకునే పరిస్థితులు లేవని చెబుతారు. మనం అందరం దానిని ఒప్పుకోవాలి.
మ.12.20

ఈనాడు మనం చూస్తున్నాము. మన దేశంలో ప్రవేశపెట్టిన సరళీకృత ఆర్థిక విధానాలు, డబ్ల్యు.టి.ఒ. ఒప్పందాల ఫలితాలు ఈనాడు రాను రాను పెరుగుతుండగా, రాష్ట్రంలో కాని, దేశంలో కాని వున్న వర్షాభావ పరిస్థితులు, కరువు పరిస్థితులలో రైతులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ రోజు ఒక్క విషయాన్ని గుర్తుంచుకోవాలి. రైతులందరిదీ ఒకటే కులం. తమ బ్రతుకు తాము బ్రతుకుతూ, నలుగురు బ్రతకడానికి ఒక మార్గం చూపించే ఒక సామాజిక వర్గం ఒకటుందని అంటే అది మన రైతులేనని తెలియజేస్తున్నాను.

ఈ రోజు సంస్కరణల యుగంలో ఎటువంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నామనేది ఒకసారి మనమందరం ఆలోచించవలసిన అవసరం వుంది. మన వ్యవసాయమంతా వర్షాధార వ్యవసాయం. మన రాష్ట్రంలో వర్షాలు సరియైన

పరిస్థితులలో పడితే మన వ్యవసాయం ముందుకు వెళ్లడానికి ఆస్కారం వుంటుంది.  సరియైన సమయంలో వర్షం రాకపోతే మన వ్యవసాయ రంగం తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటుంది అన్న వాస్తవ పరిస్థితులను చూస్తున్నాము.

ఈ రోజు ఒక విషయాన్ని గురించి మనం ఆలోచించవలసిన అవసరం వుంది.  చాలా మంది గౌరవ సభ్యులు, వారి యొక్క బడ్జెట్ ప్రసంగాలలో చాలాసార్లు చెప్పారు.  గతంలో తెలుగుదేశం ప్రభుత్వం 9 సంవత్సరాలు అధికారంలో వుంటే, ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమని, రైతులకు వ్యతిరేకంగా పని చేసింది,  ఈ ప్రభుత్వం 9 సంవత్సరాల కాలంలో రైతుకు ఏమీ చేయలేదని, చాలా మంది సభ్యులు చాలా విషయాలు చెప్పారు.  నేను ఒక విషయం అడుగుతున్నాను.  తెలుగుదేశం ప్రభుత్వం 9 సంవత్సరాల కాలం అధికారంలో వుంది అంటే, మా ప్రియతమ నాయకులు నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో, 1999వ సంవత్సరంలో మేము ప్రజల ముందుకు పోయాము, తిరిగి ఆనాడు ప్రజలు ఎదుర్కొన్న పరిస్థితులను గుర్తుంచుకోవాలి. 1994 నుంచి 2004 వరకూ ఒకసారి ఆలోచిస్తే, .....

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

అధ్యక్షా, 1999లో కూడా మేము ఎన్నికలకు వెళ్లాము, 2004వ సంవత్సరంలో కూడా ఎన్నికలకు వెళ్లాము.  ప్రజలు ఏ విధమైన తీర్పు చెప్పారో మనం చూస్తున్నాము.

( ' మీకు బుద్ధి చెప్పారు ' అని ట్రెజరీ బెంచెస్ నుంచి వినవచ్చింది )

మీకు కూడా బుద్ధి చెప్పే రోజులు కొద్దిరోజులలోనే వస్తాయి, అది చూసుకోండి.  ప్రజలు మీకు ఇంత భారీ మెజారిటీ ఎందుకు ఇచ్చారో ఒకసారి ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.  1999 నుంచి 2004 సంవత్సరం లోపల మీరు ఇచ్చిన ఎకనామిక్ సర్వే రిపోర్ట్‌ను ఒకసారి చూస్తే, మన రాష్ట్రంలో ఏ విధమైన పరిస్థితులు వున్నాయో, ఏ విధమైన వర్షాభావ పరిస్థితులు వున్నాయో, ఏ విధమైన కరువు పరిస్థితులు వున్నాయో ఒకసారి మనం అవగాహన చేసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.

1994-1999 మధ్య కాలంలో, అందులోనూ కేవలం ఒక్క 1997-98 సంవత్సరంలోనే సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం పడిన పరిస్థితులు వున్నాయి.  ఆనాడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సాధారణ వర్షపాతం పడవలసింది, సౌత్ వెస్ట్ మాన్‌సూన్‌లో 634 వుంటే, అది 1997-98లో 520 వున్న పరిస్థితిని మనం గుర్తుంచుకోవాలి.  1999-2004 మధ్య కాలంలో, 4 సంవత్సరాల పాటు పడవలసిన సగటు వర్షపాతం కంటే ఈ రాష్ట్రంలో తక్కువ వర్షపాతం పడిన పరిస్థితులను గుర్తు చేస్తున్నాను. అట్లాగే, 1999-2000 సంవత్సరంలో, సౌత్ వెస్ట్ మాన్‌సూన్‌లో 15 శాతం వర్షపాతం తక్కువ పడింది.  నార్త్ ఈస్ట్ మాన్‌సూన్‌లో పడవలసిన దాని కంటే 35 శాతం తక్కువ వర్షపాతం పడింది.  2001-02లో సౌత్ వెస్ట్ మాన్‌సూన్‌లో రావలసిన దాని కంటే, 20 శాతం తక్కువగా ఈ రాష్ట్రంలోవర్షాలు పడ్డాయి.  అట్లాగే 2002-03 సంవత్సరంలో 33 శాతం తక్కువ వర్షపాతం మన రాష్ట్రంలో సౌత్ వెస్ట్ మాన్‌సూన్‌లో పడితే, నార్త్ ఈస్ట్ మాన్‌సూన్‌లో 31 శాతం తక్కువ పడిన పరిస్థితులను ఒకసారి అందరూ అవగాహన చేసుకోవాలి.

2003-04 సంవత్సరంలో 15 శాతం తక్కువ వర్షపాతం సౌత్ వెస్ట్ మాన్‌సూన్‌లో పడింది.  1999 నుంచి 2004 వరకూ చూస్తే, 5 సంవత్సరాల కాలంలో 4 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రం తీవ్రమైన వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొన్న మాట వాస్తవమని గుర్తు పెట్టుకోవాలి.  ఈ రోజు ఏదైతే అనుకుంటున్నామో, కాలానుగుణంగా వర్షాలు పడే పరిస్థితులు లేవు.  ఆ విధమైన

ఇబ్బందికరమైన పరిస్థితులనువ ఎదుర్కొంటున్నాము. వ్యవసాయం చేయాలి అంటే, నీరు లేనిదే ఏ రైతూ వ్యవసాయం చేయలేడు. అందువల్ల మనం ఎక్కువగా ఆధారపడిన ప్రాజక్ట్‌ల ద్వారా నీటిని ఇవ్వవలసిన అవసరం వుంది.

వర్షాధారంగా వ్యవసాయం చేసుకునే రైతాంగం వున్నారు. ఎటువంటి పరిస్థితులలోనూ పడవలసిన వర్షం పడకపోతే ఏ రైతూ వ్యవసాయం మొదలు పెట్టలేడనేది వాస్తవం. గత 4 సంవత్సరాలు వర్షాభావ పరిస్థితులు ఈ రాష్ట్రంలో వున్నపుడు, రైతాంగం ఏ ప్రాజక్ట్‌లు కాని -- అది కృష్ణా డెల్టా ఆయకట్ట కావచ్చు, సాగర్ ఆయకట్ట కావచ్చు, రాయలసీమ ప్రాంతంలోని ఆయకట్టలు కావచ్చు, 4 సంవత్సరాలలో తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల వల్ల ఎన్నో ఇబ్బందికరమైన పరిస్థితులను మనం ఎదుర్కొన్నాము.

ఈ రోజు నేను అడుగుతున్నాను. ఇందాక గౌరవ సభ్యులు చెప్పారు. ఈ రోజు ప్రజలు మీకు అధికారాన్ని ఇచ్చారు. వ్యవసాయ సీజన్ మొదలవుతోంది. ఇప్పటివరకూ ఈ ప్రాజక్ట్‌లలో వుండే నీటి విడుదల మీద స్పష్టమైన ప్రకటనను ఇంతవరకూ ఎందుకు చేయలేకపోయారని నేను అడుగుతున్నాను. కృష్ణా డెల్టా ఆయకట్టకు సంబంధించి, ప్రభుత్వ పరంగా సమావేశాలు పెట్టారు. గత సంవత్సరానికీ, ప్రస్తుత పరిస్థితులకూ ఏమైనా మార్పులు వచ్చాయా అని అడుగుతున్నాను. ఒక్క విషయాన్ని గురించి ఆలోచించవలసిన అవసరం వుంది.

కృష్ణా డెల్టాలోని రైతాంగం తీవ్రమైన ఆందోళనతో వున్నారు. వివిధ సందర్భాలలో ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తులు చేసాము. తక్షణమే నీటిని విడుదల చేసి, రైతాంగాన్ని ఆదుకోవలసిన అవసరం వుంది.

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

ఈ రోజు ఒక విషయం ఆలోచించాలి. గతంలో మీరు ఎన్ని రకాలైన ఆందోళనలు చేసారు ? రాస్తారోకోల వంటి అనేకమైన కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఏమి చేస్తున్నారు ? ప్రజలు ఇంత మంది శాసన సభ్యులను గెలిపించారు. డెల్టా ప్రాంతం నుంచి కాంగ్రెస్ శాసన సభ్యులు చాలా మంది ఎన్నికయ్యారు. రైతాంగం కోరుకునేది ఒక్కటే, వారికి నీరు కావాలి. కృష్ణా డెల్టాలోని రైతాంగం చాలా ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. తక్షణమే నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నాను. ఏ రైతైనా వ్యవసాయాన్ని మొదలు పెట్టాలంటే, నీటిని ఇవ్వవలసిన అవసరం వుంది.

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు): స్పీకర్ సర్, ఒక్క మాట ....

SRI D.NARENDRA KUMAR : Sir, I am not yielding. .... as a Member, I am not yielding.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

నేను చెప్పిన తరువాత ఆయన ఏదైనా చెప్పదలచుకుంటే చెప్పమనండి. నేను చెప్పినపుడు వారు వినాలి. వారు మాట్లాడేటపుడు కూడా మేమూ వినడానికి సిద్ధంగా వున్నాము.

అధ్యక్షా, అటువంటి పరిస్థితులలో ఈనాడు ఒకసారి ఆలోచించవలసిన అవసరం వుంది. ప్రజలు ఎన్నో ఆశలు మీ మీద పెట్టుకున్నారు. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత, రైతాంగం ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్య నీటి సమస్య. రైతాంగం

అటువంటి సమస్యను ఎదుర్కొంటున్న సమయంలో మనం రోజులు లెక్క పెట్టుకుంటూ కాలం గడుపుతున్న ఇబ్బందికరమైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నీటిని విడుదల చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

చాలా మంది సభ్యులు మాట్లాడారు. ఈ రోజు ఒక్క విషయాన్ని ఆలోచించవలసిన అవసరం వుంది. మన రాష్ట్రంలో వున్న వర్షాభావ పరిస్థితులను కాని, వ్యవసాయ విస్తీర్ణం కాని, రైతుకు .....

( మైకు కట్ చేయబడింది )

శ్రీ దేవినేని రాజశేఖర్ : సర్, గ త సంవత్సరం కృష్ణా డెల్టా గురించి పెద్దఎత్తున ఆందోళన చేసినప్పటికీ కూడా సెప్టెంబర్ వరకూ ఆ రోజున ప్రభుత్వం సరైన డెసిషన్ తీసుకోలేదు. వారి వల్ల గత సంవత్సరం కృష్ణా డెల్టా మొత్తం నాశనమైపోయింది . ఈ రోజు ఇప్పటికిప్పుడు చెబుతున్నారు. మేము జూన్ నుంచీ ముఖ్యమంత్రిగారికి చెబుతుంటే, ముఖ్యమంత్రిగారు అఖిలపక్ష నాయకులతో మాట్లాడుతున్నారు. దానిని సామరస్యంగా పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నారు. 3, 4 రోజులలో చర్య తీసుకుంటున్నామని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. వారి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గారి దగ్గర మాకు ఇంటర్వ్యూ కూడా దొరకలేదు.

లాస్ట్ టైమ్ ముఖ్యమంత్రిగారిని టైమ్ ఇవ్వాలని అన్ని పక్షాల నాయకులూ అడిగితే ఆనాడు ఇంటర్వ్యూ కూడా ఇవ్వలేని పరిస్థితి వుంది. కాబట్టి ఒకసారి ఆలోచించండి. ఈ రోజు అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని ముఖ్యమంత్రిగారు సరియైన నిర్ణయాన్ని తీసుకుంటారని అనుకుంటున్నాము. కాని వారు దీనిని రాజకీయం చేస్తున్నారు.
మ.12.30

శ్రీ డి. నరేంద్ర కుమార్: మాకు అర్థం కానిది ఏమిటంటే, హక్కు ఉందో లేదో ప్రజలు నిర్ణయిస్తారు. మీరు నిర్ణయించేది కాదు. ఇంకొక సమస్య ఉంది. రెండు నెలల కాలంలో జరిగింది ఏమీ లేదు. ఇందాక గౌరవ సహచర సభ్యులు మాట్లాడారు. పోయిన సంవత్సరం సెప్టెంబరులో వారంతా ఆందోళన చేస్తే, నీరు ఇచ్చామనుకుందాము. గతంలో మీరు ఏమీ చేశారో చూసి మేమూ చేస్తామనే విధంగా రోశయ్యగారు అంటూ ఉంటారు. అలా అయితే ఈ ప్రభుత్వం ఎక్కడికి పోతుందో అంటున్నాను. మీరు సెప్టెంబరులో నీరు ఇచ్చారు కాబట్టి సెప్టెంబరులోనే నీరు ఇస్తామంటే కాదు. గౌరవసభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారు రెండు, మూడు రోజుల్లో పరిశీలిస్తామని అన్నారని చెప్పారు. కానీ ఆ మాట ఎక్కడా ముఖ్యమంత్రిగారు అనలేదు. సమావేశం పెట్టినప్పుడు వారు చెప్పింది ఏమిటంటే, అందరి అభిప్రాయాలు తీసుకున్నాము. కాంప్రెహెన్సివ్‌గా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. రెండు, మూడు రోజుల్లో నీరు ఇస్తామనే మాట ఎక్కడయినా ప్రస్తావించి ఉంటే చెప్పమనండి. వారు చెప్పినమాటకు బద్ధులై ఉంటాము.

( అంతరాయం )

సభను తప్పుదోవ పట్టించేది నేను కాదు. ముఖ్యమంత్రిగారే పాపం చెప్పారు. అన్నీ ఆలోచించి కాంప్రెహెన్సివ్‌గా చేస్తామని చెప్పారు.

## సభా కార్యక్రమము

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః ఈ రోజు మధ్యాహ్నం 3 గంటలకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశాము. అన్ని పార్టీలకు సంబంధించిన అధ్యక్షులు, రాష్ట్రాలకి సంబంధించిన ముఖ్యులను రమ్మనడం జరిగింది. వారి పార్టీకి చెందిన అధ్యక్షులు వస్తారని ఆశిస్తున్నాము. వారి ఆలోచనలు తీసుకుంటాము. ఏమి చేయాలో చేస్తాము. వారు చెప్పినట్లు హక్కులు, అవసరాలు ఉన్నాయి. వారి వారి పార్టీల అభిప్రాయాలు తెలుసుకుంటాము. మొత్తం మీద దీనిని రాజకీయం చేయవలసిన అవసరం లేదు. ఉన్న పరిస్థితినిబట్టి ఏ విధంగా సర్దుబాటు చేసుకోవాలో చూసుకొని సొల్యూషన్ అనేది చేస్తాము. ఊరికే అనవసరమైన సెంటిమెంట్లు తీసుకురావద్దు. జాగ్రత్తగా అడ్జస్ట్ చేసుకోవాలి. మధ్యాహ్నం సమావేశానికి తప్పకుండా వారి పార్టీ అధ్యక్షులు వస్తారని అనుకుంటున్నాను. We will take a considered conscious decision.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః ముఖ్యమంత్రిగారు చెప్పినదాని మీద ఇటీవల పేపర్లో చూస్తున్నాము. ఆల్‌మట్టి నుండి నీరు వస్తుంది. అదే విధంగా మంత్రిగారు కూడా అక్కడికి వెళ్లి మాట్లాడారు. మాట్లాడిన తరువాత 10 టి.యం.సి. నీరు వదిలిపెడతామన్నారు. నిన్నా, మొన్నా కార్గె మాట్లాడుతూ, నీరు వదిలిపెట్టే పరిస్థితి లేదన్నారు. దీని పైన కృష్ణా డెల్టానే కాకుండా రాష్ట్ర రైతాంగం ఎంతో మంది ఉన్నారు. కనీసం కర్ణాటకకు పోయి వచ్చిన తరువాత మంత్రిగారుకానీ, ముఖ్యమంత్రిగారు కానీ కనీస బాధ్యతగా స్టేట్‌మెంట్ ఏమయినా ఇస్తే బాగుండేది. మ. 1.30 లోపల స్టేట్‌మెంట్ ఇస్తే బాగుంటుంది.

ఆ విధంగా ఇవ్వవలసిందిగా వారిని తమ ద్వారా అడుగుతున్నాను. ఆల్‌పార్టీ నిర్ణయం తీసుకుందాము. మన రాష్ట్రంలో అందరం కూర్చుందాము, చర్చిద్దాము. దానికన్నా ముఖ్యంగా కర్ణాటక నుండి నీరు ఇవ్వడం కోసం ఆల్‌మట్టి నుండి నీరు వదిలిపెట్టడం కోసం మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ సమస్య పరిష్కారం కావాలంటే వారి ప్రభుత్వమే అంటే కర్ణాటకలో కాంగ్రెస్ ఉంది. ఢిల్లీలో కెంగ్రెస్ పార్టీ ఉంది. వారు చేయవచ్చు. ఇక ఆత్మహత్యల విషయానికి వస్తే అనంతపురంలో ఆత్మహత్యలు జరిగినప్పుడు, వారు సోనియాగాంధీగారిని తీసుకువచ్చారు. ఈనాడు మన రాష్ట్రంలో వాటి సంఖ్య పెరిగాయి. తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే, వారిని మాతోపాటు ఢిల్లీకి రమ్మంటున్నాను.

మేమంతా సిద్ధంగా ఉన్నామంటున్నాను. ఆ విధంగా మనందరం 50 టియంసి నీరు మన రాష్ట్రానికి తెప్పిస్తే తప్ప ఆల్‌మట్టి నీరు రిలీజ్ చేస్తేతప్ప ఈ సమస్యకి పరిష్కారం లేదు. వారిని కోరేదేమంటే చొరవ తీసుకోమంటున్నాను. స్టేట్‌మెంట్ ఇవ్వమంటున్నాను. దీని మీద చర్చిద్దాము. యునానిమస్‌గా తీర్మానం పాస్ చేద్దాము. అందరమూ కలిసి ఢిల్లీకి వెళదాము. ఇటీవల కావేరి నీరు కావాలంటే వదిలి పెట్టారు. ఈ నాలుగైదు రోజులయిన తరువాత కర్ణాటక నుండి నీరు వదలవలసిన అవసరం లేదు. ఆటోమ్యాటిక్‌గా ఓవర్‌ఫ్లో అయి నీరు వస్తుంది. అది కాదు కావలసింది. కనీసం 50 టియంసి నీరు కర్ణాటక ఇస్తే, సమస్య పరిష్కారం అవుతుంది. దీనికి సిద్ధంగా ఉన్నారాఅని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

డా. వై. రాజశేఖరరెడ్డిః కర్ణాటక రాష్ట్రానికి మేజర్ ఇరిగేషన్ శాఖా మంత్రి లక్ష్మయ్యగారు వెళ్లడం జరిగింది. కనీసం ఇప్పుడున్న ఇబ్బందులను అధిగమించడం కోసం 20 టియంసి కోరారు. వారి పరిస్థితిని బట్టి We will come back to you, we will revert back to you అని చెప్పారు. అంతేకానీ, ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, 10 టియంసి ఇస్తామని వారన్నారు, మళ్లీ ఇవ్వములని చెప్పారని అన్నారు. పేపర్లో వచ్చినవన్నీ పట్టించుకొని ఇలా మాట్లాడడం ఏమిటి? 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ఇప్పుడిలా మాట్లాడం భావ్యంగా ఉందా?

ఛాన్స్ దొరికితే రాజకీయం చేయడం, అది కూడా కర్ణాటక నుండి 50 టియంసి రిలీజు చేయించండని అంటున్నారు. వారు వదిలితే 5౦ టియంసిసే కాదు, రెండు రిజర్వాయర్లలో ఆల్‌మట్టి, నారాయణ్‌పూర్‌లలో కలిసి ఈ రోజుకి 100 టియంసి నీరు బాగా ఉంది. కావాలంటే మొత్తం వదలమంటాం. కానీ లక్ష్మయ్యగారు ఇక్కడి నుండి అక్కడకి వెళ్లారో లేదో అక్కడి రైతు

సంఘాలన్నీ ఒక్క టియంసి కూడా వదలడానికి వీలులేదు, మన హక్కులు, మన కార్యక్రమాలు ముందు చూసుకోవాలని ఒక ప్రక్క వారి నుండి ప్రెజర్స్. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత మాత్రాన అక్కడున్నవారి లోకల్ ఫీలింగ్స్ కాదని నీరు వదలడానికి అవకాశం ఉంటుందా అని మాజీ ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

ఇంతకుముందు వారు ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దేవెగౌడ వారి సపోర్ట్‌తో అక్కడ ప్రధానిగా ఉన్నప్పుడు ఏమయింది? ఆల్‌మట్టి డ్యాం ఎత్తు పెంచడానికి వారు చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు, ప్రధాన మంత్రిగా దేవెగౌడ ఉన్నారు వారి పార్టీకి సంబంధించిన ప్రభుత్వం ఉందని నేను అన్నాను . చట్టానికి వ్యతిరేకంగా డ్యాం ఎత్తు పెంచే కార్యక్రమం ఉన్నప్పటికీ వారు అప్పుడు ప్రెషరైజ్ చేయగలిగారా? చంద్రబాబునాయుడుగారి అదృష్టం ఏమంటే, ఆయన ముఖ్యమంత్రి అయింది 1995లో. 1996లో ఎన్నికలు అయ్యాయి. 1996 నుండి మొన్నటివర కూ వీరి బలం మీద కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉంది. అప్పుడు వీరు ఏమేమి చేశారు? కొంచెం వెనక్కి తిరిగి ఆలోచన చేయమంటున్నాను. ఎన్నోసార్లు ఇదే సభలో ఏమి మాట్లాడారో చెప్పమనండి. మీరు రాజకీయాలు చేస్తున్నారు, మీరు రాజకీయాలు చేస్తున్నారు, మీరు రాజకీయాలు చేస్తున్నారనిఅంటూ రాజకీయాలకు అర్థమే వక్రభాష్యం చెప్పిన ఘనకీర్తి వీరికి ఉంది. వీరు ఇప్పుడు చేస్తున్నది ఏమిటి? మేమంతా అప్పుడు చేసింది రాజకీయం అయితే వీరు చేసింది ఏమిటి? చేస్తున్నది ఏమిటి?

ఛాన్స్ దొరికితే రాజకీయం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది పద్ధతి కాదు. ఆ రోజు సోనియాగాంధీగారిని పిలిచారుఅంటే, అవును, రైతుల ఆత్మహత్యల గురించి ఒకసారి కాదు, వారు రెండుసార్లు వచ్చారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, రైతాంగానికి మేలు చేయాలనే ఆలోచనతో ఈ విషయాలను మా పార్టీ అధ్యక్షురాలు ఆమె కాబట్టి ఆమె దృష్టికి తీసుకువెళ్లాము, ఆమె వచ్చారు. ఆ రోజుకన్నా ఎక్కువ ఆత్మహత్యలు జరుగుతున్నాయి, మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కువ అవుతున్నాయి, ఒకటిన్నర నెలల్లో ఎక్కువ జరుగుతున్నాయి, దీనికి మీరే కారణం అంటే ఏమిటి? ప్రతిపక్ష నాయకుడిగా ఉంటూ ఇలా మాట్లాడడం ఏమయినా భావ్యమా? ఈ ఒకటిన్నర మాసంలో మేము ఏమి చేసామని, ఎందుకు ఆత్మహత్యలు ఎక్కువ అయ్యాయో, ఒక్కసారి ఆలోచన చేసుకోమంటున్నాను. నిజమే మేము అధికారంలోకి వచ్చిన తరువాత రైతాంగానికి ఉచితంగా కరెంటు అన్నాము, కాబట్టి ఆత్మహత్యలు ఎక్కువ చేసుకుంటున్నారా, వారిని చెప్పమనండి. మేము అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు పూర్తిగా ఉచితంగా కరెంటు ఇవ్వడంతోబాటు వారిపై ఉన్న రు.1,300 కోట్ల బకాయి తొలగించాము కాబట్టి వారు ఎక్కువ ఆత్మహత్యలు చేసుకుంటున్నారా చంద్రబాబుగారిని చెప్పమనండి?

మ.12.40

చెప్పండి చంద్రబాబునాయుడుగారూ? సబ్సిడి విత్తనాలు ఇస్తున్నాము. సబ్సిడి విత్తనాలు ఇస్తున్నాము కాబట్టి రైతులు ఎక్కువమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారా? ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే, అప్పులవల్ల రైతులకు ఎవరైనా ఇబ్బందులు కలుగచేస్తుంటే కలెక్టర్‌గారిని కన్‌సల్ట్ చేయండంటూ ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో ఒక హెల్ప్‌లైన్ పెట్టాము. ఆ హెల్ప్‌లైన్ పెట్టాము కాబట్టి ఎక్కువమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారా? వచ్చే 5 సంవత్సరాల్లో ఇరిగేషన్‌పై ప్రత్యేకమైన శ్రద్ధపెట్టి రూ.47,000 కోట్లు ఖర్చుపెట్టి 30 ప్రాజెక్ట్‌లు పూర్తిచేయటానికి ప్రయత్నం చేస్తాము. అందులో రూ.20,000 కోట్లతో 26 ప్రాజెక్ట్‌లను తప్పనిసరిగా చేస్తున్నాము. ఈ 26 ప్రాజెక్ట్‌లకు సంబంధించి సుమారు రూ.27,000 కోట్లు టై అప్ కూడా చేసుకోగలిగాము. మరో నాలుగు మెగా ప్రాజెక్ట్‌లకు సంబంధించి రూ.20,000 కోట్లు మొబిలైజ్ చేయటానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పాము. ఆవిధంగా చెప్పాము కాబట్టి, ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు తొందరగా కడతామని చెప్పాము కాబట్టి, త్వరగా ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు కట్టటం ఇష్టంలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారా?

గతంలో పత్రికలకు, టి.వి.లకు ఏదో ఒకటి చెప్పాలి కాబట్టి మేఘమధనం చేస్తున్నామని అన్నారు. నిజానికి ఎక్కడా మేఘమధనం జరగలేదు. ఎప్పుడో ఒకసారో, అరసారో విమానాలు ఎగరను కూడా ఎగరలేదు. అసలు మేఘమధనం కోసం రాడార్ పెట్టాలనే ఆలోచన కూడా మీకు రాలేదు. ఈనాడు మేము అధికారంలోకి వచ్చిన తరువాత రాడార్ ఏర్పాటుచేసే కార్యక్రమాలు చేస్తూ మేఘమధనం కోసం రెండు విమానాలను సమకూర్చుకునే ప్రయత్నం చేస్తున్నాము. ఈరోజు కాకపోతే మరో వారం రోజులలోనైనా ఈ కార్యక్రమం జరుగుతుంది. ఆనాడు మీరు ముఖ్యమంత్రిగా ఉండి కూడా ఆగస్ట్ అయిపోయినా, సెప్టెంబర్ అయిపోయినా, అక్టోబర్ అయిపోయినప్పటికీ మేఘమధనం కార్యక్రమం చేయలేకపోయారు. ఈరోజు మేము చేస్తున్నాము కాబట్టి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారా? 1998వ సంవత్సరం జూన్ నెల ఆఖరు వరకు ఆత్మహత్యలు చేసుకున్నవారికి ప్యాకేజ్ ఇచ్చారు. లక్ష రూపాయల నష్ట పరిహారం ఇచ్చారు. ఆ లక్ష రూపాయల నష్టపరిహారం కోసం ఆత్మహత్యలు చేసుకుంటున్నారు కాబట్టి 1998 జులై ఒకటి నుండి ఆ లక్ష రూపాయలు ఇచ్చే కార్యక్రమం చేయమంటూ రైతుల ప్రాణాలకు వెలకట్టారు. మేము అక్కడ ఉండి, మీరు ఇక్కడ ఉన్నప్పుడు ఆరోజు కూడా మేము చెప్పాము. అయ్యా, ఇంత అన్యాయంగా మాట్లాడకండి, రైతంటే ఒక నాలుగు, అయిదు ఎకరాల భూమి ఉన్నవాడు. తన ఆస్తి విలువ రూ.50,000 లేక రూ.1,00,000 లేక రూ.1,50,000 ఉంటుంది. అటువంటి రైతు లక్ష రూపాయల కోసం ఆత్మహత్య చేసుకుంటున్నాడని అనటం చాలా అన్యాయమైన ఆలోచన అని, చాలా అన్యాయమైన భావన అని చెప్పటం జరిగింది. ఒకవేళ అదే నిజమైతే 1998 జులై ఒకటి నుండి నష్టపరిహారం ఇవ్వటం మీరు ఆపేశారు. మీరు ఆపేసిన తరువాత కూడా ఈ ఆత్మహత్యలు ఎందుకు కొనసాగుతున్నాయి? ఆత్మహత్యలకు కారణం మీరిచ్చే లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా కాదు. లక్ష రూపాయల కోసం ఎవరూ ఆత్మహత్యలు చేసుకోరు. ఈ ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయనేది పరిశీలించటానికి పెద్దయెత్తున ఒక మంచి కమిటి వేసి ఆ కమిటి ద్వారా ఎక్కడెక్కడ ఏయేవిధంగా రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది, సబ్సిడి విత్తనాలు ఇచ్చే విషయంలో ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా, విత్తనాలు స్పూరియస్‌వి వస్తున్నాయా లేక పెస్టిసైడ్స్ నకిలీవి వస్తున్నాయా, మొత్తం మీద రైతుకు ఎందుకు ఆర్థికంగా ఇబ్బందులు వస్తున్నాయో కారణాలను అన్వేషించే కార్యక్రమం ఎప్పుడైనా చేశారా?

1994వ సంవత్సరంలో గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్‌లో 25% వ్యవసాయంనుండి వస్తుంటే 2004వ సంవత్సరం వచ్చేసరికి అదే గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్‌లో13% మాత్రమే వ్యవసాయంనుండి వస్తుంటే అప్పుడైనా మీకు కనపడలేదా? ఎక్కడకు పోతోంది ఈ రాష్ట్రం, రాష్ట్రంలో రైతాంగం ఏమైపోతోంది, రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఎంతగా నాశనం అయిపోయిందో మీకు ఎప్పుడూ కనపడలేదా? అసలు ముఖ్యమంత్రిగా you wanted to close your eyes. అసలు రైతులు ఆత్మహత్యలు చేసుకోవటం లేదంటూ ''పిల్లి కళ్లు మూసుకుని పాలు త్రాగుతున్నట్లు'' కార్యక్రమాలు చేశారు. జరుగుతున్న అన్యాయంగురించి పట్టించుకోలేదు. ఎంతసేపు హైటెక్ విహారాలు తప్ప గ్రాస్ రూట్ లెవెల్‌లో ఏమి జరుగుతుంది, ఏమైపోతోందనే విషయాలు మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక్క రోజైనా అవగాహనకు, ఆలోచనకు వచ్చాయా? మీరు ఎవరినైనా పట్టించుకున్నారా? మీరు ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన రోజున నేను ముఖ్యమంత్రిని అవుతున్నాను, ఇక రైతులు ఆత్మహత్యలు చేసుకోకూడదని అన్నారు కదా? మీరు ఆ మాటలు అన్నప్పటికీ ఆత్మహత్యలు జరుగుతున్నాయే? మీరు ఆ మాట అన్నా కూడా ఆత్మహత్యలు జరుగుతున్నాయంటే తప్పు మీదే అంటారు. ఆత్మహత్యలు జరగటానికి కారణం 9 సంవత్సరాల తమరి పరిపాలన అనేది ఇప్పటికైనా మీ ఆలోచనకు వస్తోందా?

వ్యవసాయాన్ని నెగ్లెక్ట్ చేశారు. సేద్యపు రంగాన్ని నెగ్లెక్ట్ చేశారు. అసలు గ్రామాల్లో మనుషులు ఉన్నారనే ఆలోచనే మీకు రాలేదు. గ్రామాల్లోవారు మనుషులుగా కనపడ్డారా? ఎంతసేపైనా తెల్లతోలు ఉన్నవారు చాలా గొప్పగా కనపడ్డారు. పబ్లిసిటీతో బ్రతకాలని అనుకున్నారు. మేము చేస్తున్న పని అది కాదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఏమి చేశాము? రైతుల ఆత్మహత్యలపై we have appointed a Cabinet Sub-committee. ఆ కేబినెట్ సబ్-కమిటి చాలా రకాలుగా, చాలా విధాలుగా, చాలా డీటెయిల్డ్‌గా అధ్యయనం చేసింది. నిన్న, మొన్న వారు నాకు చెబుతున్నదేమంటే they wanted to make a

recommendation suggesting to appoint an Agricultural Commission. నిష్ణాతులైన సైంటిస్ట్‌లతో, ఈ ఫీల్డ్‌తో బాగా సంబంధం ఉన్న రైతుసంఘాలవారిని కలిపి ఒక అగ్రికల్చర్ కమీషన్‌ను ఏర్పాటుచేసి రైతులు ఇంత అన్యాయమైన పరిస్థితుల్లో చిక్కుకోవటానికి కారణం ఏమిటి, లాంగ్ టర్మ్ మెజర్స్ ఏవేవి తీసుకోవాలి, వారిని ఆర్థికంగా ఏవిధంగా ఆదుకోవాలనే పద్ధతిలో ఆలోచనలు చేయాలని భావిస్తున్నాము. 15 రోజులు, నెల రోజులు లేక రెండు నెలల్లో ఎక్కడెక్కడ తప్పులు ఉన్నాయో విచారించాలి. స్పూరియస్ సీడ్స్, స్పూరియస్ పెస్టిసైడ్స్‌తో ఎకరాలకు ఎకరాలు అన్యాయం అవుతుంటే పంటలు సరిగా పండకపోతోంటే, పెట్టుబడులు కూడా రాకపోతోంటే కనీసం సీడ్స్‌పై ఒక చట్టమైనా తీసుకురావాలనే ఆలోచన మీకు వచ్చిందా? స్పూరియస్ సీడ్స్, స్పూరియస్ పెస్టిసైడ్స్ సరఫరాచేసే వారికి వ్యతిరేకంగా ఒక చట్టం తీసుకువచ్చి రైతులను మోసంచేసే అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలనే ఆలోచనైనా మీకు వచ్చిందా? దాచిపెట్టాలనేది మా ఆలోచనైతే కాదు. మీరు అధికారంలో ఉన్న 5,6 సంవత్సరాల్లో సుమారు 3,000 మంది రైతుల ఆత్మహత్యలు జరిగితే మేము అధికారంలోకి వచ్చిన తరువాత ................

డా. ఎన్. జనార్దనరెడ్డి: హౌస్‌లో పెట్టమనండి. 3,000 మంది ఎక్కడ ఉన్నారు?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఈరోజు మేము అధికారంలోకి వచ్చిన తరువాత మా లెక్కల ప్రకారం 165 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని చెబుతున్నాము. 500, 600, 700 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని వారు అంటున్నారు. 500 మంది అయినా, 600 మంది అయినా దానికి బాధ్యత మాది కాదు, మీదే. You are squarely responsible for that. దాచిపెట్టుకోవలసిన అవసరం మాకు లేదు. 165 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని నేను అంటున్నాను, 500 మంది అని మీరు అంటున్నారు. I am ready for any sort of Committee. ఒక హౌస్ కమిటి ఏర్పాటుచేద్దామన్నా, జుడిషియల్ కమిషన్ వేద్దామన్నా సిద్ధమే. గతంలో ఆత్మహత్యలు ఎన్ని జరిగాయి, మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్ని ఆత్మహత్యలు జరిగాయి అనే విషయంలో ఇండివిడ్యువల్‌గా విచారిద్దాము. They can go to every house. Let them come with an answer. వారికి ఉన్న పరిస్థితులను చక్కబెట్టాలంటే ఏమి చేయాలనేది ఆలోచిద్దాం. ఇప్పుడు ఆత్మహత్యలు చేసుకున్న వారి సంఖ్య ఎంత, అంతకుముందు ఆత్మహత్యలు చేసుకున్నవారి సంఖ్య ఎంత అనేది గమనిద్దాం. మీ హయాంలో 3,000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారంటే మీ ప్రక్కన ఉన్నాయన విపరీతంగా అరిచాడు.

డా. ఎన్. జనార్దనరెడ్డి: నా పేరు తీసుకున్నారు, నాకు అవకాశం ఇవ్వాలి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అది మూడు వేలో, మూడు వందలో లేక ముగ్గురో అనే విషయాన్ని అధికారులు చూస్తున్నారు. కేస్ బై కేస్ చూస్తున్నారు. ఆర్.డి.ఓ. లెవెల్లో ఒక కమిటి ఏర్పాటుచేశాము. ఆ కేసులకు సంబంధించినంతవరకు డీటెయిల్డ్‌గా చూస్తున్నాము. ఈ నెలాఖరుకల్లా డీటెయిల్డ్‌గా చెబుతాము, పేర్లతో సహా చెబుతాము. ఈనాడు జరుగుతున్న ఆత్మహత్యలను దాచిపెట్టవలసిన అవసరం లేదు. ప్రధానమంత్రిని ఇక్కడకు తీసుకువచ్చి చూపించాము. రెండు జిల్లాల్లో ప్రధానమంత్రిగారు పర్యటించారు. ప్రధానమంత్రిగారే నేరుగా వారితో మాట్లాడారు. కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల్లో చాలామంది చాలాచోట్ల ప్రధానిని కలిసి మాట్లాడారు.

మ. 12.50

బోర్ వెల్స్‌లో నీళ్లు రాకపోవడం మూలంగా కర్నూలు, మహబూబ్ నగర్ ప్రాంతాలలో రైతులు చాలా ఇబ్బందులను ఎదుర్కోవలసి రావడమే కాక నష్టాలలో కూరుకు పోవడం మూలంగా తమ భర్తలు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని రైతుకుటుంబాల వారు అంటున్నారు. తమరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు , ఇటువంటి సందర్భాలలో వాల్ట్ యాక్టును చేయాలని ఆనాడు గంటలు గంటలు ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. మీరు యాక్టు చేయాలన్నారు. మరి ఆ వాల్ట్ యాక్ట్‌ను

మీరు ఇంప్లిమెంట్ చేశారా? చేయ లేదు. ఆరోజు ఆత్మహత్యలు జరిగితే యాక్టు అన్నారు. అంతేకాదు మీకు సంబంధించిన ప్రధాన మంత్రి తే ఆరోజు కేంద్రంలో ఉన్నారు. మరి ఆ పరిస్థితులలో మీరు వారిని ఇక్కడకు తీసుకు వచ్చి పరిస్థితులను చూపించారా? తీసుకు వచ్చారా? మీకు అలాంటి ఉద్దేశ్యం రాదు ఎంతసేపూ మీరు జరుగుతున్న విషయాలను దాచి పెట్టకునే ప్రయత్నం చేశారు . మేము అలా దాచిపెట్టము. We have a transparent Government . మాకు ఏ విధంగా ఎక్కడా దాచవలసిన అవసరం లేదు. ప్రధానమంత్రిని తీసుకు వస్తే he was really moved. చాలా బాధపడ్డారు. ఆత్మహత్య చేసుకొన్న రైతులపై బడి వారి భార్యలు విపరీతంగా ఏడుస్తూ ఉంటే, ప్రధాన మంత్రి చూసి చాలా మూవ్ అయ్యారు. ఎంత మూవ్ అయ్యారంటే ఆయన అన్న మాటలను బట్టి మనం అర్థం చేసుకోవచ్చు. అంత బాధ పడ్డారు. ఆయన అన్నారు. ' నాకు ఈ రోజు రాత్రి నిద్ర పట్టదు. నేను నిద్రపోలేను ' అన్నారు. ప్రధాన మంత్రి గారు ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను గురించి మాట్లాడుతూ, వారికి నేను ఇస్తున్న రూ. లక్షన్నర చాలావనీ, ఇంకొక 50 వేల రూపాయలను ఇస్తామనీ అన్నారు. He has increased the relief amount in addition to whatever we are giving. మేము రిలీఫ్‌గా ఇస్తున్న దానిని ఎంతో ఆలోచించి ఇస్తున్నాము. వారి అప్పులు లిక్విడేట్ చేయడానికి టోటల్‌గా రూ. లక్షన్నర కాకుండా మరో 50 వేల రూపాయలను కూడా ఇస్తామన్నారు. ఎమ్. ఆర్.ఓ ప్లస్ వితంతువు పేర్లతో జాయింట్ అకౌంటు వేసి వారు మళ్లీ వ్యవసాయాన్ని లైనప్ చేసుకునేందుకు గాను, దానిమీద పెట్టేందుకు ఆ కార్యక్రమం వారు ఏర్పాటు చేశారు. అందువల్లనే , మరొక 50 వేల రూపాయలను ఇవ్వాలని చెప్పారు. ఆ విధంగా బ్యాంకులను ఆదేశించారు.

ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాల వారు 3 వేల మంది రైతులని మీరు లెక్కలు చెబుతున్నారు. అవి ఏ విధంగా వచ్చిన లెక్కలో మాకు తెలియదు. ఎంక్వైయిరీ వేస్తే తెలుస్తుంది. మేం కూడా 3 వేల మంది అని అన్నాం. మీరు ఏ విధంగా పేపర్లు చూసి లెక్క చెబుతున్నారో, అదే విధంగా మేముకూడా అన్నాం . పేపర్లలో చూడటం కాదు. Unless proved otherwise, అది అవునా కాదా? ఆలోచిస్తే తెలుస్తుంది. ఆ రోజు మూడు వేలని మేము చెప్పాము. ఎంక్వయిరీ చేయమని కూడా చెప్పాము. ఎంక్వయిరీ చేసే ధైర్యం మీకు ఉందా? మీకు లేదు. మీరు అసలు లేదు అంటున్నారు. మీరు ' కళ్లు మూసుకుని ఉన్నారు ' . మేము ఆ విధంగా లేనే లేము. తప్పని సరిగా ప్రతి విషంలో చాలా క్యాటగారికల్‌గా , ట్రాన్స్‌పరెంట్‌గా వ్యవహరిస్తున్నాం . మాకు ఏ విధమైన ఇబ్బంది లేదు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న ఆత్మహత్యలకు కారణం మేమా? మీరా?

( తెలుగు దేశం పార్టీ నుంచి అంతరాయం )

ఈ ఒక్క దానికి మీరు జవాబు చెప్పండి. మీరు జవాబు చెప్పరు. ఇంతకు ముందు జరిగిన ఆత్మహత్యలకు, మేము అధికారంలోకి రానప్పుడు జరిగిన ఆత్మహత్యల గురించి, మేము ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత జరిగిన ఆత్మహత్యల గురించి డీటెయిల్డ్ ఎంక్వయిరీ చేయడానికి ఒక జ్యుడిషియల్ కమిటీని వేద్దాం. ఈ విషయంలో ఎంక్వయిరీ చేయిద్దాం. మీరు అంటున్నది 500 లేక 600 రైతులు ఆత్మహత్యలు జరిగాయని. మేము 165 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అంటున్నాం. ఈ ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాల వద్దకు మనం వెళదాం . వెళ్లి ఆ రైలులు ఆత్మహత్యలు చేసుకునేందుకు కారణం మేమా? మీరా అన్ని విషయాన్ని తేలుద్దాము. ప్రతిపక్ష నాయకుడు ' మీరు అందుకు సిద్ధమా ' అని అడుగుతున్నాను.

( అంతరాయం )

అధ్యక్షా, We are very transparent. We are absolutely transparent. I am leaving the choice to the Opposition Party. Let the Leader of the Opposition come out with the answer. I am ready for any sort of Committee to be appointed. Either a House Committee or a judicial Committee to go into the details of

all those people who have committed suicides. Thousands of people have committed suicides in the past nine years in the State. వారి దగ్గర వారికి మిగిలిన కారణాలతోబాటు, ఈ డీటెయిల్స్‌తోబాటు దీనిని కూడా టరెమ్స్ ఆఫ్ రెఫెరెన్స్ .. ఈ ఆత్మ హత్యలకు కారణం ఇంతకు ముందున్న టిడిపి ప్రభుత్వమా, లేకపోతే గడచిన రెండు నెలల నుంచి ఈ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కారణమా అని ' ఈ టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లో ' పెడదాం. అలాచేసేందుకు మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. వాళ్లకు ఏ విధమైన సహాయం చేయాలో వాళ్లను చెప్పమనకు. మీరు ఒక హైలెవెల్ అగ్రికల్చర్ తెస్తున్నామని అన్నారని వాళ్లు కూడా చెబుతారు. కాబట్టి ఈ విషయాన్ని తెలుసుకునేందుకుగాను ఈ హౌస్ కమిటీ గానీ, జ్యుడిషియల్ కమిటీ గానీ, let them also come with answers. We will definitely look into all those things. ఈ అన్ని రకాలా ఈ రాష్ట్రంలో రైతాంగాన్ని , రైతాంగం అంటే రైతులే కాదు, గ్రామాలను, లేబర్‌ను కూడా గమనించాలి. రైతు కూలీలు తమకు కూలీ దొరకడం లేదనీ చాలా అగచాట్లు పడుతున్నామని చెబుతున్నారు. వారు చాలా బాధలు పడుతున్నారు. గోదావరి , కృష్ణా జిల్లాలలో రైతు కూలీలు తమకు కనీసం 30 లేక 35 రూపాయలు గానీ, 20 నుంచి 25 రూపాయలు కూడా కూలీ పని దొరకడం లేదని చెప్పుకుని బాధపడుతున్నారు. ఇలాంటి విషయం ఇదివరలో ఎప్పుడైనా విన్నామా? That is the state of affairs in rural Andhra Pradesh. ఇక చేతి వృత్తుల వారి గురించి చెప్పవలసిన పని లేదు. వారికి బ్రతకడానికే అవకాశం లేకుండా ఉంది. ' చాకలి, కమ్మరి, కుమ్మరి, మంగలి, వడ్రంగి, నేత, గీత కార్మికులు ' వీరంతా కూడా తాము బ్రతకడానికే అవకాశం లేని భయంకరమైన పరిస్థితులలో ఉన్నారు. ఈలాంటి భయంకరమైన పరిస్థితులకు కారణం ఎవరు? మేము ఏదో అనడం కాదు, గత 9, 10 సంవత్సరాలుగా ముఖ్య మంత్రిగా పని చేసిన పెద్ద మనుషులు ఈ విధంగా మాట్లాడటం ' తగదు. Have some introspection. మీరు మాట్లాడాలి. మీ మాటలు ఎలా ఉన్నాయో ఆలోచించండి? ఏదో ఒకటి చెబుతారు. ఈ రోజు మీరు ఓడి పోవడానికి మీదే తప్పని ఎప్పుడూ, ఇప్పటికీ మీరు అనుకోవడం లేదు. ప్రజల తప్పు చేశారని అంటున్నారు. వాళ్లు తప్పు చేసి మిమ్మల్ని ఓడించారని అనుకుంటున్నారు. చంద్ర బాబు నాయుడు గారూ, మీరు కొంచెం ఆలోచించుకోండి . People will be always right. వాళ్లకు ఉన్న పద్ధతి వాళ్లకు ఉన్న ఇబ్బందులు తప్ప ఎప్పుడైనా రిఫ్లెక్ట్ అవుతారా? వాళ్లు తప్పు చేశారని మీరు అనుకోవడం అన్నది .. సరిగ్గా ' పిల్లి కళ్లు మూసుకుని పాలు త్రాగినట్లుగా ' ఉంటుంది. ఆ విధంగా కాదు. I want the Leader of the Opposition to respond.

శ్రీ ఎన్. చంద్ర బాబు నాయుడు : అధ్యక్షా, గత 9 సంవత్సరాలలో 'గౌ. దేవె గౌడ గారు' ముఖ్య మంత్రిగా ఉండగా మేము ఏమి చేశామని వారడిగారు. 'గౌ. దేవె గౌడ గారు' ముఖ్య మంత్రి గా ఉన్నపుడు ' ఆల్ మట్టి ' పై గట్టిగా మేము ఫైట్ చేయడం జరిగింది. ఆల్ పార్టీ....

( అంతరాయం )

మీ గౌరవం కోసం మేము కూర్చున్నాము. అదే గౌరవం వాళ్లు కూడా పాటించాలి. ఆ నాటి ప్రధాన మంత్రి దేవె గౌడ గారి వద్దకు మేము పోవడం , రిప్రెజెంట్ చేయడం జరిగింది. అక్కడితో ఆగలేదు. యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్‌లో ఒక ఐదుగురు సభ్యులతో కమిటీని వేయడం జరిగింది. జ్యోతి బసు గారి ఆధ్వర్యంలో కమిటీ వేసి మన రాష్ట్రానికి, కర్ణాటకకు సంబంధం లేకుండా ఐదుగురు సభ్యులని వేయడం, వారంతా కూర్చుని మొత్తం విషయాన్ని ఎగ్జామిన్ చేసి ఇంజినీర్స్‌ను ఆయా రాష్ట్రాల నుండి తెప్పించుకుని 'ఆల్‌మట్టి ' డ్యాం ను 524 మీటర్స్ కడతామని వారంటే కాదని 519 మీటర్స్‌కే పరిమితం కావాలని చెప్పి ఆరోజు నిర్ణయించడం జరిగింది. అది చేసింది టిడిపి ప్రభుత్వమే. అది హిస్టరీ . దానిపైన కర్ణాటక గవర్నమెంట్ కోర్టుకు వెళ్లింది. కోర్టుకు వెళ్లినప్పటికీ , ఫైవ్ మెంబర్ కమిటీలో గౌ. జ్యోతి బసు, కరుణానిధి, మూపనార్ వంటి పెద్దపెద్ద వ్యక్తులే ఉండటం, దానిపైన చాలా స్పష్టంగా ఉండటం, కర్ణాటకకు వ్యతిరేకంగా వారు డిస్కషన్స్ చేసిన విషయం మీరు మరచిపోతున్నారు. ఆ విధంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఆ రోజూ, ఈ రోజూ టిడిపి ప్రభుత్వం పని చేసిందని చెబుతున్నాను.

( అంతరాయం )

అధ్యక్షా, నేను ఈల్డ్ అవడం లేదు. సభా నాయకుడు ఏమి చెప్పినా, ముఖ్యమంత్రి గారు ఏమి చెప్పినా మేము విన్నాం . వాళ్లకు మా మాటలు వినే ఓపిక ఉండాలి. అప్పుడే ఈ సభ హుందాతనంగా ఉంటుంది. వారు చెప్పింది మేము వినాలి. మేము చెప్పింది వినరు, వినకూడదు అనుకుంటే అది కరెక్టు కాదు.

మ.1.00

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, కమిటిని బెంగుళూరు దిగనీయలేదు. బెంగుళూరు వస్తే ఊరుకోమన్నారు. మీ కమిటికి లీగల్ శాంక్టిటి లేద ని ఆ రోజున హౌస్‌లో చాలా క్లియర్‌గా చెప్పాము. ఆ కమిటికి మీరు ఛైర్మన్‌గా ఉన్నారు ఫైట్‌చేసి ఆపించగల్గితే ఆపించండి లేకపోతే సుప్రీం కోర్టుకు వెళ్లమని చెప్పాము. ఆ రోజున ఎంత చెప్పినా కూడా జ్యోతిబాస్‌గారు సమస్యను పరిష్కారం చేస్తారని అన్నారు. జ్యోతిబాస్‌గారిని, కమిటిని కూడా ఆల్‌మట్టి డ్యామ్ దగ్గరకు వస్తే ఒప్పుకోమని కర్నాటక వాళ్లు ఎదురు తిరిగితే వదిలివేశారు. వదిలి వేసిన తరువాత ఆఖరికి ఈ హౌస్‌లో కాంగ్రేస్ పార్టీ తరుపున సుప్రీం కోర్టుకు వెళ్లమని చాలా డిమాండ్ చేశాము. అన్నీ పార్టీలను తీసుకొని డిల్లీ వెళ్లేముందే దేవెగౌడ్‌గారు జి.ఒ. ఇచ్చారు. అన్నీ పార్టీల వాళ్లను తీసుకొని డిల్లీ వెళ్లారు. తెలుగుదేశం పార్టీ తరుపున కేంద్రంలో 4 మంత్రులు అక్కడ ఉన్నారు. మేము ఆల్‌మట్టి డ్యామ్ దగ్గరకు వెళ్లి వచ్చి అప్పుడు శాసన సభ్యులుగా ఈ హౌస్‌లో రైజ్ చేశాము. అప్పటి దాకా మీరు అసలు ఆల్‌మట్టి డ్యామ్ గురించి పట్టించుకున్న సందర్భం కూడా లేదు. సుప్రీం కోర్టులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున సరైన సమాచారం ఇవ్వలేదని చెప్పి కేసు కొట్టివేశారు. మీరు కావాలంటే జడ్జిమెంటు తెప్పించి చూడడండి ఇంత కన్నా షేమ్‌ఫుల్ ఇంకొటి ఏమి ఉన్నది. మేము పట్టించుకున్నామని చెబుతున్నారు. మీరు కావాలంటే జడ్జిమెంటు కాపిని మేము తీసుకొని వస్తాము మీరు చూడండి. ఈ రకంగా రాష్ట్రంలో ఉన్న రైతులను గాలికి వదిలివేసి ఇప్పుడు మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా వుంది. అంత కన్నా ఇంకొకటి లేదని చెబుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మేము చాలా సైలంటుగా ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు మాట్లాడితే అన్ని విన్నాము. వారు చెప్పిన, మేము చెప్పిన వాళ్లు వింటే మళ్లీ డిస్కస్ చేయవచ్చు. చరిత్రను ఎవరం మార్చ లేము, ఇవి అన్నీ రికార్డ్సు ఉన్నాయి. ఆల్‌మట్టీ డ్యామ్ కట్టింది కూడా కాంగ్రేస్ పార్టీ పిరియడ్‌లో కట్టారు. తరువాత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి సమాచారం వస్తే ఈ హౌస్‌లో డిస్కస్ చేసిన తరువాత పోరాడాము. ఇటీవల అనంతపురం జిల్లాలో నాగలమడుగు, అప్పర్ తుంగ ఇలాంటివి 4,5 ప్రాజెక్టులు ఇల్లీగల్‌గా కట్టారు. అపుడు సిడబ్ల్యూసి, ప్రధాన మంత్రికి, వాటర్ రిసోర్సెస్ మంత్రికి చెప్పాము. అందరికి రిప్రజంటేషన్ ఇవ్వడం కోసం ఆల్‌పార్టీ మీటింగ్ ఒకటి పెట్టి అందరం కలసి ఢిల్లీకి వెళ్లాము. ఢిల్లీలో అందరి దగ్గరకు వెళ్లాము కాని సోనియాగాంధీని కలవడానికి ఇంటర్వ్యూ కూడా ఇవ్వలేదు. ఆరోజు ప్రతిపక్ష నాయకులు రాజశేఖరరెడ్డిగారు , ఆమె బిజీగా ఉన్నారు వేరే రోజు అయినా కలవ వచ్చు అన్నారు. మళ్లీ అడిగాము, మాకు ఏ రోజైనా టైము ఇప్పించండి మేము వస్తాము అని ప్రతిపక్షనాయకులు రాజశేరరెడ్డిగారిని అడిగితే మళ్లీ సమాధానం చెప్పలేదు. అనంతపూర్‌లో ఆత్మహత్యలు జరిగితే సోనియాగాంధీగారిని తీసుకొచ్చారు. అదే జిల్లాకు అన్యాం జరిగితే కనీసం మేము రిప్రజంటేషన్ ఇస్తామంటే ఇంటర్వ్యూ ఇప్పించలేని ఈ రోజు నీతులు చెబితే ఎవరు నమ్ముతారు ఆలోచించవలసిందిగా నేను మిమ్ములను కోరుతున్నాను. ఇంకొక విషయం ఆలోచించాలి కాంగ్రేస్ పార్టీ ఇదే హౌస్‌లో ఉండి బయట మీరు చూస్తే మాకు అధికారం ఇప్పించండి కర్నాటక నుంచి నీరు తెప్పిస్తామని మీరు చెప్పారు. ఆ రోజు మీరు చెప్పిన మాటలు రికార్డ్సులో ఉన్నాయి. ఆ మాట ఎందుకు తప్పుతున్నారు ఆలోచించమని రాష్ట్ర ప్రజలందరిని ఆలోచించమని నేను కోరుతున్నాను. ఈ రోజు ప్రజలు అనుకుంటూన్నారు మేము అధికారంలో వుంటే మిమ్ములను ఇబ్బంది పెట్టాలని ఆ రోజు నీరు ఇవ్వవద్దని మీరు చెప్పారని, ఆ రోజు ఆ విధంగా చెప్పారు కాబట్టి ఈరోజు నీరు ఇవ్వమని మీరు అడిగినా వాళ్లు ఇచ్చే పరిస్థితిలో లేరని ప్రజలు అనుకుంటున్నారు. నేను చెప్పడం కాదు

ఇది వాస్తవం . మీకు నీరు ఇప్పించే సిన్సియారిటి వుంటే మీ నాయకురాలైన సోనియాగాంధీగారిపైన ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదని అడుగుతున్నాను. మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక విషయాలలో మా మీద అనేక ఆరోపణలు చేశారు. ఆ రోజు చెప్పిన మాటలు ఏమయ్యాయి? ఈ రోజు మీరు మాట్లాడుతూ అక్కడ అసోషియేషన్సు ఉన్నాయి, రైతు సంఘాలు ఉన్నాయి, అపోజిషన్ పార్టీలు ఉన్నాయి కాబట్టి నీరు రావని మీరు మాట్లాడుతున్నారు అంటే మీరు రాష్ట్ర ప్రయేజనాలు కాపాడే ఉద్దేశ్యం మీకు ఉందాని నేను అడుగుతున్నాను. ఈ సంవత్సరం కరువు వస్తే రెండు నెలలో పంటలకు నీరు ఇవ్వడం లేదని ఎక్కడ చూసిన ఆంధోళన జరుగుతున్నాయి. 9 సంవత్సరాలలో ఆలోచన చేసి నీరు మీరు కార్యక్రమం పెట్టి 4 సంవత్సరాల కంటే ముందు మన రాష్ట్రం లోపల వర్షం నీరు భూగర్భలాలలుగా మార్చాలని అనుకున్నాము. మీరు 5 సంవత్సరాలలో 240 కోట్లరూపాయలు ఇరిగేషన్‌కు ఖర్చు పెడితే, 11,500 కోట్ల రూపాయలు ఇరిగేషన్‌కు ఖర్చు పెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికే దక్కింది. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు 4 బీ సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెబుతున్నారు. మేము దాని గురించి ఏమి మాట్లాడడం లేదు. మీరు చేయండి, చేసి చెప్పండి ఆ రోజు అభినందిస్తాము తప్ప మీరు చెప్పిన మాటలతో మేము మిమ్ములను అభినందించే పరిస్థితి లేదు. పోలవరం ప్రాజెక్టు 4 సంవత్సరాలలో పూర్తి చేసి మాట నిలబెట్టుకోండి, మీరు అధికారంలో ఉంటారు, ఇదే హౌస్‌లో బ్రహ్మాండంగా మీకు సన్మానం చేయమన్నా చేసే దానికి మా పార్టీ సిద్ధంగా వుందని మీకు తెలియచేసుకుంటున్నాను. 2001 సంవత్సరంలో 160 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలుప్రొడ్యూస్ చేశాము. 9 సంవత్సరాలలో చూస్తే 5 సంవత్సరాలు అగ్రికల్చర్ లో హయ్యస్ట్ ప్రొడక్షన్ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో వచ్చింది. రికార్డ్సు మీ దగ్గర ఉన్నాయి అవి మీరు చూసుకోవలసిందిగా మిమ్ములను కోరుకుంటున్నాను. ఈ రోజు వారు మాట్లాడుతూ ఆత్మహత్యలు ముందే జరుగుతున్నాయని వారు చెబుతున్నారు. నేను చెప్పడం కాదు మీ కోయిలేషన్ ప్రభుత్వంలో ఉన్న శరద్‌పవర్ మొన్న పార్లమెంటులో చెబుతూ ఆంధ్రప్రదేశ్‌లో 1999లో 151 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని, 2000లో 34 మంది, 2001లో 62 మంది, 2002లో 36 మంది, 2003 జూన్ నాటికి 8 మంది అని ఆయన చెప్పారు. మూడు వేల మందని ఊరు ఊరుపోయి చెప్పారు. పేపర్లో వచ్చిందని ఇప్పుడు అంటున్నారు. ఏ పేపర్లో వచ్చిందని నేను అడుగుతున్నాను. ఒక గ్లోబల్ ప్రచారం చేశారు, అసత్య ప్రచారం చేశారు. ప్రజల్ని రెచ్చగొట్టే ప్రయత్నంలోభాగంగా మీరు చేసే ఈ మూడు వేల మంది పేర్లు చెప్పమంటే కమిటి వేశాము, కమిటి వాళ్ల పేర్లు ఇస్తారు, ఊరూరా పోతున్నారు, చనిపోయిన వాళ్ల అందరి పేర్లురాసుకొని తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో మూడు వేల మంది చనిపోయారని ఎస్టాబ్లిష్ చేయడానికి మీరు ప్రయత్నం చేస్తున్నారు. అది కూడా మాకు సంతోషం . కాంగ్రేస్ పార్టీ మూడు వేల మందికి రెండు లక్షలరూపాయలు ఇస్తారని, అది కూడా మాకు ఆనందం . ఎవరైతే పేద వాళ్లు ఉన్నారో కనీసం ఈ నెపంతో అయినాసరే 60 కోట్ల రూపాయలు ఇస్తారు, దానిని నేను స్వాగతిస్తున్నాను. మూడు వేల మంది కాదు 5 వేల మందికి ఇవ్వండి మేము సంతోష పడతాము తప్ప వద్దనడం లేదు. మీరు ముఖ్యమంత్రి అయినపుడు ఈ రోజు నుంచి రాష్ట్రంలో ఆత్మహత్యలు జరగడానికి వీలులేదని, జరగనివ్వమని చెప్పారు. రాజశేఖరరెడ్డిగారు అన్నారు ఆత్మహత్యలు జరగవేమో, మొత్తం ఆగిపోతాయని మేము అనుకున్నాము. ఇంతవరకు రాష్ట్రంలో దేశంలో ఎక్కడ ఇవ్వని విధంగా లక్షా 50 వేలరూపాయలు ఇస్తామన్నారు. 50 వేలరూపాయలతో అన్నీ లోన్సు సెటిల్ చేస్తామని అన్నారు. లక్ష రూపాయలతో వ్యవసాయ ఆపరేషన్ అన్నారు. మేము చాలా స్పష్టంగా ఆత్మహత్య చేసుకొన్న చేనేత కార్మికులు, రైతులు, ఆకలి చావులు మొత్తం 704 మందితో ఊరు, పేరు, అడ్రస్ అన్ని ఇచ్చాము. ఉరి వేసుకున్న వారు, లేకపోతే పాయిజన్ తీసుకున్నావారు కూడా ఇచ్చాము. మీరు 160 మందని అంటున్నారు, ఇంకొటి ఇదే హౌస్‌లో ముఖ్యమంత్రిగారు మిగిలిన వాళ్లు కూడా చెప్పారు.

మ.1.10

ఇదే హౌస్‌లో ముఖ్యమంత్రిగారు, మిగిలినవారుచెప్పారు. ఆత్మహత్యలు చేసుకునే ఇంటెన్షన్ ఉండేవారి కోసం హెల్ప్‌లైన్ పెడుతున్నామని, రైతులను ఇమ్మీడియెట్‌గా ఫోన్ చేయండని చెప్పారు. ముఖ్యమంత్రిగారు డెమాన్‌స్ట్రేట్ చేశారు. వారి నియోజకవర్గంనుండి నారపరెడ్డిగారు వస్తే ఆయన్ను ఇంటర్వ్యూ చేశారు. ముందు పాలసీ ఎనౌన్స్‌చేసి తరువాత డెమాన్‌స్ట్రేట్

చేశారు. నారపరెడ్డిగారిని ఎంత బాకీ ఉందని అడిగితే రూ.3 లక్షల బాకీ ఉందని చెప్పారు. బస్సు ఛార్జీలు ఇచ్చి పంపిస్తూ , నారపరెడ్డిగారూ, మీరు భయపడవద్దు, బాధపడవద్దు, మా ఎమ్.ఆర్.ఓ. మరియు ఆర్.డి.ఓ.లు వస్తారు, మీ రూ.3 లక్షల బాకీని వారే కట్టేస్తారని చెప్పారు. వ్యవసాయానికి కూడా ఒక లక్ష రూపాయలు ఇప్పిస్తామని చెప్పారు. వారిని లక్షణంగా ఉండమన్నారు. ఆ హెల్ప్‌లైన్ ఈరోజు హెల్ప్‌లెస్ లైన్‌గా తయారైనది. ఇది వాస్తవం అవునా, కాదా అని అడుగుతున్నాను. అసలు హెల్ప్‌లైన్ పనిచేస్తుందా అని అడుగుతున్నాను. అది హోప్‌లెస్ లైన్‌గా తయారైనది. ఆవిధంగా ఎందుకు తయారైనదని అడుగుతున్నాను. మీరు ఒక పాలసీ ఇచ్చారు. నేను ఆ పాలసీనే అడుగుతున్నాను. మీరు ఇచ్చిన పాలసీ మీరు నిలబెడతారా, లేదా? ఆ పాలసీని ఈనాడు మీరు అమలుచేస్తారా, లేదా? హెల్ప్‌లైన్‌ద్వారా ఎన్ని వేలమంది మిమ్మల్ని సహాయం అడిగితే మీరు ఎన్ని వేలమందికి సహాయం చేశారు? రేపే దీనిపై చర్చ పెట్టండి. ఇప్పటివరకు ఎంతమంది చనిపోయారు, వారి పేర్లేమిటి, హెల్ప్‌లైన్‌ద్వారా ఎంతమంది వచ్చారు, వారికి మీరేం చేశారు, వారిని ఆదుకున్నారా, లేదా అనే వివరాలు మీరు చెప్పాల్సిన అవసరం ఉంది.

మేము 1995 వరకు ఒక లక్ష రూపాయలు ఇచ్చామని వారు చెప్పారు. ఆనాడు కాటన్‌లో పెస్ట్ రావటంవల్ల చాలామంది దెబ్బతిన్నారు. అటువంటివారికి ఒన్ టైమ్ సెటిల్‌మెంట్ క్రింద ఒక లక్ష రూపాయలు ఇచ్చాము. అంతేకాకుండా రూ.600 కోట్లతో రైతులకు ఒక ప్రత్యేకమైన ప్యాకేజ్ ఇచ్చాము. గత సంవత్సరం రూ.160 కోట్లతో విత్తనాలకు సబ్సిడి ఇచ్చాము. 75% నుండి 90% సబ్సిడి కూడా ఇచ్చాము. ఒక్కొక్కసారి విపరీతంగా వర్షాలు వచ్చి పంట నాశనమైపోతే రెండవసారి కూడా ఇచ్చాము. రాష్ట్రంలో మీరు ఎంత సబ్సిడీ ఇస్తున్నారని నేను అడుగుతున్నాను. వేటివేటికి ఇస్తున్నారని అడుగుతున్నాను. గ్రౌండ్‌నట్, సోయాబీన్‌లకు తప్ప వేటికీ సబ్సిడీ ఇవ్వమని మీరు చెప్పారు. విత్తనాలు కూడా అందుబాటులో లేవు. దీనిపై మీరు ఏమి చెబుతారని అడుగుతున్నాను. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రాస్ రూట్ లెవెల్లో ఏమి జరుగుతుందో నాకు తెలియదని మాట్లాడారు. నీరు-మీరు కార్యక్రమాన్ని ఆనాడు దూరదృష్టితోనే పెట్టాము. అదేమాదిరిగా డ్రిప్ ఇరిగేషన్, మైక్రో ఇరిగేషన్‌ల క్రింద పెద్దయెత్తున ఇది చేశాము. ఎలక్ట్రిసిటి విషయంలో బలవంతపు వసూళ్లు చేయకుండా ఒక పద్ధతి ప్రకారం వెళ్లాము.

ఛైర్మన్: మీరు ఈ బడ్జెట్‌పైనే మాట్లాడుతున్నారు కదా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఆయన ఏమి మాట్లాడారు? ముఖ్యమంత్రిగారు ఏమి మాట్లాడారు? ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నప్పుడే మీరు చెప్పాలి. అధ్యక్షా, వారికి ఇది చెప్పి ఉంటే, వారు బడ్జెట్‌పైనే మాట్లాడి ఉంటే నేను మాట్లాడేవాడిని కాదు. ముఖ్యమంత్రిగారే అడిగారు. వినండి అధ్యక్షా. ఆయన ఒక మాట అన్నారు. నన్ను అడిగారు. ప్రతిపక్ష నాయకులు సమాధానం చెప్పాలని అడిగారు. ఏ ఎంక్వైరీ కావాలో చెప్పాలని వారు అడిగారు.

ఛైర్మన్: ప్రతిపక్ష నాయకుడు సమాధానం చెప్పడు. ఈ సభలో ఎప్పుడూ ప్రభుత్వమే సమాధానం చెబుతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఆయన అడిగారు, నేను చెప్పలేదు.

ఛైర్మన్: ప్రతిపక్షం అడుగుతుంది. అంతేగాని, సమాధానం చెప్పదు. మీరు ఏమైనా అబ్జక్షన్స్ ఉంటే అడగవచ్చు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మీరు వినండి. మీరు కొంచెం వినాలి. ఎందుకంటే వారు కొన్ని ఆరోపణలు నా మీద పెట్టి ఆరోజు ముఖ్యమంత్రిగా నేను ఉన్నానుకాబట్టి దానికి నేను సమాధానంచెప్పాలని ముఖ్యమంత్రిగారు అడిగారు. మీరు రికార్డ్స్ చూడండి. ఏమీ తొందర లేదు. హౌస్ ఎడ్‌జర్న్ చేయండి. 10 నిమిషాలు రికార్డ్స్ చూద్దాం, మరలా వద్దాం.

ఛైర్మన్: నరేంద్రకుమార్‌గారు మాట్లాడినప్పుడు వారు రెయిజ్‌చేసిన విషయాలకు ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు. మీపైన ఆరోపణలు చేశారని నేను అనుకోను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: నో, నో, అంతే వచ్చింది. అధ్యక్షా, ఇది రెండవసారి. మీరు కొన్ని కన్వీనియంట్‌గా మర్చిపోయారు. మీరు మర్చిపోయారు. నేను out of ఎక్కడా మాట్లాడటంలేదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మేము మాట్లాడకపోతే మాట్లాడలేదని అంటారు. మాట్లాడితే ఏమి చెప్పాలో మీకు దిక్కుతోచదు. నేను ప్రతిపక్ష నాయకున్ని అడిగింది ఒక్కటే. దీనిపై ఎంక్వైరీ చేద్దాం, జుడిషియల్ ఎంక్వైరీ కావాలంటే జుడిషియల్ ఎంక్వైరీ వేద్దాం, హౌస్ కమిటి కావాలంటే హౌస్ కమిటి వేద్దామని చెప్పాను. ఎటువంటి కమిటి కావాలో చెప్పండని అడిగాను. ఛాన్స్ దొరికింది కదా అని మరలా ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: వారు 45 నిమిషాలు మాట్లాడారు. వారి మాదిరిగా నేను అనలేనుగాని వారు ఏ దంపుడు ఉపన్యాసం ఇచ్చారో నాకు తెలియదుగాని వారైతే 45 నిమిషాలు మాట్లాడారు.

ఛైర్మన్: గవర్నమెంట్‌పై జవాబు చెప్పే బాధ్యత ఉంటుంది. సభద్వారా గవర్నమెంట్ ప్రజలకు జవాబు చెప్పాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ప్రతిపక్షానికి అడిగే హక్కు ఉంటుంది.

ఛైర్మన్: మీరు అడగమంటే ఉపన్యాసం చెబుతున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, అదే అడుగుతున్నాను. వారు స్పెసిఫిక్‌గా అడిగారు. వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేశామని మాట్లాడారు. నేను దీనిపైనే చెప్పాను. ఆరోజు పెద్దయెత్తున నీరు–మీరు చేశాము, పెద్దయెత్తున ఇరిగేషన్‌కు ఖర్చు పెట్టాము, పెద్దయెత్తున్న మైక్రో ఇరిగేషన్ చేపట్టాము. రూ.160 కోట్లతో విత్తనాలు ఇచ్చాము. ఎరువులకు సబ్సిడీలు ఇచ్చాము. రూ.600 కోట్లతో ఒక స్పెషల్ ప్యాకేజ్ ఇచ్చాము. పెద్దయెత్తున్న ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టి లోఓల్టేజ్ లేకుండా చేసి రైతులకు మెరుగైన కరెంట్ ఇచ్చాము, రెగ్యులరైజ్ చేశాము. ఈ పనులన్నీ పెద్దయెత్తున చేసినప్పటికీ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఏదీ చేయలేదని చెప్పారు. ఆనాడు వర్షాలు పడకపోవటంవల్ల కరువు వచ్చింది. అయినప్పటికీ ఆనాడు మేము బ్రహ్మాండంగా స్ట్రీమ్‌లైన్ చేశాము. ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్‌నుండి రూ.1200 కోట్ల ఋణాలు రైటాఫ్ చేశారు. ఉచిత కరెంట్ అన్నారు తప్ప దానికి డబ్బు ఇచ్చే పరిస్థితిలో మీ ప్రభుత్వం లేదు. ఇది వాస్తవం అవునా, కాదా? ముఖ్యమంత్రిగా ఉండి తెల్ల తోలు అని మాట్లాడటం సభా సాంప్రదాయం కాదని నేను అనుకుంటున్నాను. ముఖ్యమంత్రిగా ఉండి అవన్నీ మాట్లాడకూడదు. ఇది అగౌరవపరచడమే అవుతుంది. ఇప్పుడు ఈయన కూడా వారి దగ్గరకే పోతున్నాడు. ఈ ముఖ్యమంత్రి వారి దగ్గరకే వెళ్లి డబ్బు ఇవ్వమని అడగటం కోసం రేపు 10 వ తేదీన మరొక దేశం పోతున్నారు. అధ్యక్షా, ప్రపంచం మొత్తం ప్రదక్షిణలు చేస్తూ మీరు వారినే తిట్టే పరిస్థితికి వస్తూంటే మీ గౌరవం ఏవిధంగా పెరుగుతుంది? మన రాష్ట్ర గౌరవం ఏవిధంగా పెరుగుతుంది? ఒక ముఖ్యమంత్రిగా బాధ్యతతో మీరు ప్రవర్తించాలి. బాధ్యతారహితంగా మీరు ప్రవర్తిస్తే ఈ విషయం ప్రపంచం మొత్తం తెలుస్తుంది. అప్పుడు మిమ్మల్ని కాదు, మన రాష్ట్రాన్ని చిన్నచూపు చూస్తారు.

స్పూరియస్ సీడ్స్, స్పూరియస్ పెస్టిసైడ్స్ అన్నారు. మేము దీనిపై పోరాడాము. ఇది కాన్‌కరెంట్ లిస్ట్‌లో ఉంది. దీనిపై పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలి. అది రావాలి. ఈరోజు చట్టం తీసుకువస్తామని అంటున్నారు. కాన్‌కరెంట్ లిస్ట్‌పై కూడా

సెంట్రల్ గవర్నమెంట్ అధికార పరిధి ఉంటుంది. సెంటర్‌లో కూడా మీ గవర్నమెంట్ ఉంది కాబట్టి దానిని త్వరగా పాస్ చేయమనండి. అప్పుడు ఉపయోగపడుతుంది. ఏమీ చేయలేదని మాట్లాడటం న్యాయం కాదు. ఈరోజు ప్రధానమంత్రిగారిని ఇక్కడకు తీసుకువచ్చామని, శాంక్షన్స్ తెచ్చామని గొప్పగా చెప్పుకుంటున్నారు. పార్లమెంట్‌లో పాసైన బడ్జెట్ కేటాయింపులలో మన రాష్ట్రానికి ఎంత కేటాయించారో ఒక్కసారి ఆలోచించాలి. బీహార్‌కు రూ.3,500 కోట్లు మరియు తమిళనాడుకు రూ.1,000 కోట్లతో స్పెషల్ ప్యాకేజ్ తీసుకువచ్చారు. మన రాష్ట్రం నుండి మీ తరపున 36 మంది ఎమ్.పి.లు, ఆరుగురు మంత్రులు ఉన్నారు. మీరు చేసింది ఏమిటి? ఎన్ని వేల కోట్ల రూపాయలు తెచ్చారు? ఎన్ని స్పెషల్ ప్యాకేజెస్ తెచ్చారు? రూ.50,000 ఇస్తే సరిపోతుందా? అందుకనే ఆలోచించుకోవాలి. గతంలో 291 ఆత్మహత్యలు జరిగితే మీరు అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లో ఆ సంఖ్య 704కు పెరిగింది. మాకేమి అబ్జక్షన్ లేదు. మా పాలసీలు ఏవిధంగా ఉన్నాయో, మీ పాలసీలు ఏవిధంగా ఉన్నాయి, ఈ రాష్ట్రంలో ఆత్మహత్యలు ఎందుకు పెరుగుతున్నాయి, అసలు ఈ ఆత్మహత్యలు దేనికి జరుగుతున్నాయి అనే విషయాలు టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో పెట్టి ఈ రాష్ట్రంలో ఆత్మహత్యలు ఎందుకు జరిగాయో, అప్పుడు ఎన్ని ఆత్మహత్యలు జరిగాయో, ఇప్పుడు ఎన్ని ఆత్మహత్యలు జరిగాయో తెలుసుకునేందుకు ఒక జుడిషియల్ ఎంక్వైరీ వేస్తే మాకేమి అభ్యంతరం లేదు. మేము 704 ఆత్మహత్యలు జరిగాయని అంటున్నాము. కాదు, 160 మాత్రమే జరిగాయని వారు అంటున్నారు. వారు ఊరూరు తిరిగి ఎన్ని ఆత్మహత్యలు జరిగాయో నిర్ణయిస్తారు. ఆ 3,000 మందికి సంబంధించిన విషయాన్ని కూడా వీరు పరిశీలిస్తారు. అది కూడా టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో చేర్చండి. రాబోయే రోజుల్లో ఈ ఆత్మహత్యలను నివారించటానికి చర్యలు తీసుకుని ఏవిధంగా ముందుకుపోవాలో ఆలోచించుకోవాలని మనవిచేస్తున్నాను. జుడిషియల్ ఎంక్వైరీ వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను
మ.1.20

శ్రీ ఎన్. నర్సింహయ్య: అధ్యక్షా, నేను వివాదాల జోలికి పోదలచుకోలేదు. బీ ఏ సీ లో కూర్చొని మనం అనుకున్న ప్రకారం ఈ రోజు వ్యవసాయానికి సంబంధించిన డిమాండ్ల మీద చర్చ నడుస్తుందని ఆశించాము. అ విధంగానే డిమాండ్ల మీద మాట్లాడుతూ మాట్లాడుతూ క్రిష్ణా డెల్టా మీదికి చర్చను మళ్లించారు. వీళ్లు మాట్లాడారని వాళ్లు దానికి సమాధానం చెప్పారు. వాళ్లు మాట్లారని మళ్లీ వీళ్లు కూడా సమాధానం చెప్పారు. ఈ విధంగా చర్చ వేరేదారుల్లో నడుస్తుంటే ముఖ్యమంత్రి గారుదానికి సమాధానంగా వారి బాధ్యతతో వారు మాట్లాడారు. ఈ విధంగా చర్చంతా పక్కదారి పట్టింది.

(తెలుగు దేశం సభ్యులవైపు నుండి అభ్యంతరాలు)

అధ్యక్షా, ఇందుకు నేను వీళ్లను దూషించడం లేదు. వాళ్లను పొగడడం లేదు.

చైర్మన్: డిమాండ్లపై చర్చ జరుగుతున్నప్పుడు చంద్రబాబు నాయుడు గారుమధ్యలో లేచి వాళ్ల సభ్యుడు నరేంద్ర కుమార్ గారు డిమాండ్లపై మాట్లాడనివ్వకుండా వాళ్ల సభ్యుని టైమ్‌ను వృథా చేయడం జరిగింది.

శ్రీ ఎన్. నర్సింహయ్య: చాలా థాంక్స్ అధ్యక్షా, నేను కూడా అదే చెప్పబోతున్నాను……తమరి అనుమతితో ముఖ్యమంత్రి గారు ఒక స్పష్టమైన వివరణ ఇచ్చారు. ఎందుకంటే ఆయన గతంలో అపొజిషన్ లీడర్‌గా వున్నప్పుడు ఈ రైతు సమస్యల గురించి, వారి ఆత్మహత్యల గురించి ఈ సభలో అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. కాబట్టి ఆ విషయాలన్నీ ఆయనకు బాగా తెలుసు. చంద్రబాబు నాయుడు గారు కూడా ఇప్పుడు న్యాయ విచారణకు సిద్ధమని అంటున్నారు. కాని ఎవరైతే రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారో దానికి సంబంధించన వాస్తవాలు అందరికీ తెలుసు. ఎందుకంటేవాళ్లన్నట్లే ప్రజలు ఎప్పుడూ వాచ్ చేస్తుంటారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పట్టుమని 60 రోజులు కూడా కాలేదు. కాని వాళ్లు అధికారంలో వున్న తొమ్మిది సంవత్సరాల్లో ఏమన్నారో ఒకసారి గుర్తుకు తెచ్చుకోమనండి. వ్యవసాయానికి సెకండ్ లేదా థర్డ్ ప్రయారిటీ వుంటుందని అన్నారా

లేదా? ఒకసారి రికార్డ్స్ చూసుకోమండి. ఆ రోజున మీరు ప్రయారిటీస్ ఎంచుకోవడంలోనే పొరపాటు చేశారు. ఇది వారు ఆలోచించుకోవలసిన అవసరముంది.కాని వ్యవసాయానికి సంబంధించి నూతన ప్రభుత్వం తగిన విధంగా స్పందించి అన్ని రకాలుగా ఆదుకునే ప్రయత్నాలు చేస్తున్నది. ఒకవేళ ఫెయిల్యూర్స్ వచ్చినప్పుడు మేమే అడగానికి ముందుంటాము. ఈ ప్రభుత్వం వచ్చి ఇప్పటికి రెండు నెలలు కూడా కాలేదు. రెండు నెలలకు ఆఖరికి పెసలు కూడా పండవు. కాబట్టి ఈ చర్చకు ఇంతటితో ఫుల్‌స్టాప్ పెట్టి ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు జుడిషియల్ ఎంక్వయిరీ వేయడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. దానిని మేము స్వాగతిస్తున్నాము. ఎందుకంటే గతంలో వేసిన హౌస్ కమిటీ రిపోర్టులకు ఏమి గతి పట్టిందో అందరికీ తెలిసిందే. కాబట్టి ఈ విషయంలో జుడీషియల్ విచారణే సరియైనదని మా అభిప్రాయం. అదేవిధంగా ఈ వ్యవసాయానికి సంబంధించి ఒక కమీషన్‌ను ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి గారు ఒప్పుకున్నారు. పర్‌ఫెక్ట్ నిపుణులతో ఈ కమీషన్‌ను వేస్తే ఈ ఆత్మహత్యల వెనక వున్న కారణాలు కూడా తెలుస్తాయి. రాజశేఖర రెడ్డి గారు ఇప్పుడు ముఖ్యమంత్రిగా చెప్పడం లేదు. గతంలో అప్పటి హోమ్ మినిస్టర్ గారు పార్లమెంటులో మాట్లాడుతూ దేశంలో రైతుల ఆత్మహత్యలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే హయ్యస్ట్ అన్నారు. ఆ మాటనే మేము అప్పుడు ఇదే శాసన సభలో చెప్పి ఎక్స్‌గ్రేషియా ఇవ్వమని చెబితే కాంగ్రెస్ అధికారంలో వున్న కర్నాటకలో ఇవ్వలేదు కదా మమ్మల్ని ఎందుకు ఇవ్వమంటున్నారని అప్పుడు మమ్మల్నందర్నీ బైటికి గెంటేశారు. సెస్పెండ్ కూడా చేశారు. అప్పుడు పులిని చూసినక్క వాత పెట్టుకున్నట్లు చేశారు. ఈ రైతుల ఆత్మహత్యల వెనకాల రకరకాల కారణాలున్నాయి. అందులో కల్తీ విత్తనాలు కూడా ఒకటి. ఈ కల్తీ విత్తనాలతో రైతులను అప్పటి ప్రభుత్వం దగా చేసింది.అప్పుడు మనరాష్ట్రంలో బోల్‌గార్డ్ కంపెనీ విత్తనాలను నిషేధించినప్పటికీ మళ్లీ రెండు రోజులకే ప్రత్యక్షమయ్యాయి. ఈ సీడ్స్ అనేవి ఎవరిఆధ్వర్యంలో పని చేస్తున్నాయో వారికి వాటిని కంట్రోల్ చేసే పవర్ వున్నప్పటికీ ఆ అగ్రికల్చర్ శాఖ అధికారులు ఎక్కడా కనపడడం లేదు. అసలు వీళ్లు మండలాలలో ఎక్కడైనా కనిపిస్తున్నారా? వీళ్లు ఎమ్ పీ డీ ఓ ఆఫీసుల్లో వుంటున్నారా లేక గాలిలో తేలియాడుతున్నారా అన్నది ఎవరికీ అంతుపట్టని విషయం .ఈ కల్తీ విత్తనాల విషయంలో తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. లేకపోతే మళ్లీ చరిత్ర పునరావృతం అవుతుంది. ఇప్పుడు తప్పు మీదంటే మీదని వాగ్వివాదం ఎందుకు? గతంలోజరిగిన పొరపాట్లను మళ్లీ జరగకుండా చూసుకోండి. గతంలో మా తాతలు నేతులు తాగారు కావాలంటే మా మూతులు వాసన చూసుకోండి అని ఇప్పుడు అంటే ఎలా? కాబట్టి గతంలో జరిగిన పొరపాట్లను వెలికి తేయాల్సిందే. తప్పకండా ఈజుడీషియల్ ఎంక్వయిరీని మేము స్వాగతిస్తున్నాము.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డిః అధ్యక్షా, సభా సమయం వృథా అయిపోతున్నదని మనం బీ ఏ సీ లో చర్చించుకు న్నాము. దాని వల్ల డిమాండ్స్ మీద చర్చ జరగకుండా పోతున్నది. క్వశ్చన్ అవర్‌లో వాదోపవాదాలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు జరుగుతున్నందువల్ల డిమాండ్స్ పైన మాట్లాడడానికి అవకాశం రావడం లేదు. డిమాండ్స్ పైన మాట్లాడేటప్పుడు కూడా అనవసర విషయాలు మాట్లాడకుండా, సబ్జెక్ట్ డీవియేట్ కాకుండా అందరూ మాట్లాడవలసిన అవసరముంది. ఆరోపణలు చేయడానికి తగిన ఆధారాలుంటేనే నిర్దిష్టమైన ఆరోపణలు చేయాలి తప్ప అనవసరంగా సభా సమయాన్ని వృథా చేస్తూ ఆరోపణలు, వాదోపవాదాలు చేయడం మంచిది కాదు. గత ప్రభుత్వం వ్యవసాయం దండగ మారిదని, అక్కరకు రానిదని చెప్పిన మాట అందరికీ తెలిసిందే. కాబట్టి ఈ వ్యవసాయానికి సంబంధించి గత ప్రభుత్వం చేసిన తప్పులపైన పదే పదే ఎంక్వయిరీలు చేయడం కంటే అన్నింటిపై జుడీషియల్ ఎంక్వయిరీ చేయించడానికి మా పార్టీ తరఫున స్వాగతిస్తున్నాము. దానపైన సుదీర్ఘమైన చర్చ జరగడం వల్ల ఫలితాలు వస్తాయని నేను భావించడం లేదు. సబ్జెక్ట్‌ను డీవియేట్ కాకుండా మాట్లాడితే బాగుంటుంది కాని అనవసరమైన ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకున్నంత మాత్రాన సమస్యలు పరిష్కారం కావు. కాబట్టి ఈ విషయాలపై జుడీషియల్ ఎంక్వయిరీ వేయడం సమంజసమని నేను భావిస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, రైతుల ఆత్మహత్యల మీద న్యాయ విచారణకు గౌరవ ముఖ్యమంత్రి గారు అంగీకరించడం జరిగింది. ఈ రోజున జరుగుతున్న రైతుల ఆత్మహత్యలు అటు కేంద్ర ప్రభుత్వానికి గాని, ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి కాని ఒక సవాలు

వంటిది. ఇవి జరగకుండా చూడడానికి మనందరం నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వవలసిన అవసరముంది. దీని కారణం మీరంటే మీరని ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకున్నంత మాత్రాన సమస్య పరిష్కారం కాదు. ఈ రోజున కూడా పది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు పేపర్లలో వార్తలొచ్చాయి. అసలు ఈ రైతుల ఆత్మహత్యల గురించి వస్తున్న వార్తలలో నిజమెంత వున్నదో తెలుసుకోవలసిన అవసరముంది. అందులో తప్పుడు వార్తలు వచ్చినట్లయితే ఆ పేపర్లపైతగిన చర్య తీసుకోవలసిన బాధ్యత మన మీద వుంది. నిజంగా ఇన్ని ఆత్మహత్యలు జరగడం లేదని ముఖ్యమంత్రి గారే చెప్పారు. తప్పుడు వార్తలు రాస్తున్న పేపర్లపై మనం ఎందుకు చర్యలు తీసుకోకూడదు? కారణాలు ఏమైనప్పటికీ ఈ రైతుల ఆత్మహత్యల పాపం మనందరిదీ. 20 ఏళ్ల క్రితం నేను ఒరిస్సాలోని కలహండికి వెళ్లడం జరిగింది. అప్పుడు అక్కడ కూడా ఈ విధంగానే ఆకలి చావులు సంభవించడం జరిగింది. అప్పుడు తీసుకున్న చర్యల గురించి కూడా ఒకసారి ఆలోచించి ఆ తరహాలో చర్యలు తీసుకునే విషయం కూడా ఆలోచించాలి. ఇప్పుడు ఈ ఆత్మహత్యల విషయంలో న్యాయ విచారణ జరపడం వల్ల సమస్యకు పరిష్కారం దొరకదని నా అభిప్రాయం.దీనివల్ల అసలు సమస్య పక్కదారి పడుతుంది.ఈ సమస్యపై ప్రచారం కోసం కాకుండా పరిష్కారం కోసం కృషి చెయ్యాల్సిన అవసరముంది. అందువల్ల సమస్య పరిష్కారం కోసం మండల స్థాయిలో అఖిల పక్ష కమిటీలను వేసి ప్రతి 15 రోజులకొకసారి రెగ్యులర్‌గా సమావేశాలు నిర్వహించి రైతు సమస్యలపై చర్చించినట్లయితే రైతులలో ఒక కాన్ఫిడెన్స్ఏర్పడుతుంది. తద్వారా ఆయా సమస్యలకు పరిష్కార మార్గాలు దొరికే అవకాశాలున్నాయి. అందువల్ల ఈ విషయంలో మండల స్థాయి అఖిల పక్ష కమిటీలను ఏర్పాటు చేసి రెగ్యులర్‌గా సమావేశాలను ఏర్పాటు చేయవలసిన అవసరముందని మా భారతీయ జనతా పార్టీ తరఫున కోరుతున్నాను.

మ.1.30

శ్రీ పి. జనార్థన్ రెడ్డి(ఖైరతాబాద్) : అధ్యక్షా, చంద్రబాబు నాయుడుగారు మాట్లాడుతూ ఇంతకు ముందు ఆలమట్టి డ్యాము గురించి చెప్పారు. ఆరోజుల్లో మేము అక్కడ వుంటే వారు ఇక్కడ వుండిరి . వారు అక్కడ వున్నపుడు రైతుల ఆత్మహత్యల గురించి, కరవు గురించి జ్యోతిష్యం చెప్పారు. ఆలమట్టి హైట్ పెరిగితే అన్నపూర్ణగా వున్న ఆంధ్రప్రదేశ్ అంధేరీ ప్రదేశ్ గా, ఎడారి ప్రదేశ్‌గా మారిపోతుందని చెప్పడం జరిగింది. దేవెగౌడ గారు అప్పుడు యునైటెడ్ ఫ్రంట్‌కు కన్వీనర్‌గా చేసి తర్వాత ప్రైమ్ మినిస్టర్ అయ్యారు. మేము సిఎల్‌పి తరపున 26.6.96 నాడు ఆలమట్టి డ్యాము దగ్గరకు ఒక డెలిగేషన్‌గా వెళ్లాం, మా వెంట ప్రెస్ వాళ్లను కూడా తీసుకెళ్లి చూపించడం జరిగింది. ఆలమట్టి డ్యామును సందర్శించి సిటీకి తిరిగి వచ్చిన తర్వాత – ఇంకా క్రస్ట్ గేట్స్ కట్టడం లేదు, ఈ దశలో గనుక ప్రభుత్వం ఇంటరెస్ట్ తీసుకుంటే డ్యాము ఎత్తు పెరగకుండా ఆపుజేయ వచ్చని మేము చెప్పడం జరిగింది. తర్వాత బిజెపి, సిపిఐ, సిపిఎం ఫ్లోర్ లీడర్స్ అందరినీ పిలిపించి, ఇలా కర్ణాటక ప్రభుత్వం వాళ్లు ఆల మట్టి డ్యాము ఎత్తు పెంచుతారు, దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు, చంద్రబాబు ప్రభుత్వం పట్టించు కోవడం లేదని మేము చెప్పడం జరిగింది. ఈ విషయంపై చంద్రబాబును కలుద్దామని చెప్పి వారందరూ కొంత టైము తీసుకున్నారు. ఆ తర్వాత మేము, బోడెపూడి వెంకటేశ్వరరావుగారు, పువ్వాడ నాగేశ్వరరావు గారు, విద్యాసాగర్‌రావు గారు కూడా ఇక్కడే వున్నారు, అంతా కలిసి ఈ విషయమై చంద్రబాబు నాయుడుగారి దగ్గరికి వెళితే ఆయన మమ్ములను అడిగారు – ఎందుకు వచ్చారని? గాఢ నిద్రలో వున్న మిమ్ములను మీ సెక్రటేరియట్ తలుపు తట్టి నిద్ర లేపడానికి వచ్చాం, నిద్ర లోంచి లేచి ఆలమట్టి డ్యాము ఎత్తు తగ్గించడానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా? అని మేము అడగడం జరిగింది. అధికారులు కూడా అక్కడే వున్నారు. దీనిమీద కొంత చర్చ జరిగిన తర్వాత మేము ఆయనతో ఏమి చెప్పామంటే, ఈ విషయానికి సంబంధించి మీరు ప్రైమ్ మినిస్టర్ దేవెగౌడ గారితో ఒక మీటింగ్ ఏర్పాటు చేయమని అడగడం జరిగింది. తర్వాత ఆగస్ట్ తొమ్మిదిన ఇక్కడుండే ఫ్లోర్ లీడర్స్ అందరినీ తీసుకెళ్లి ఢిల్లీలో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఈ మీటింగు ఏర్పాటు చేయక

ముందే క్రస్ట్ గేట్స్‌కు సెంట్రల్ గవర్నమెంట్ పర్మిషన్ ఇచ్చింది. కాని అక్కడ వున్న ఇరిగేషన్ మినిస్టర్ మిశ్రాగారు ఎటువంటి పర్మిషన్ ఇవ్వలేదని రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి జూలై 4 న లెటర్ వ్రాశారు. అధ్యక్షా, ఈ విషయానికి సంబంధించిన మొత్తం ఫైల్ కావాలంటే మీకు సబ్‌మిట్ చేస్తాను. ఆ లెటర్ చూపించి కర్ణాటక వాళ్లకు ఇంకా పర్మిషన్ ఇవ్వలేదనే ఆలోచనలోనే వున్నారు. అదే రోజు ప్రధాన మంత్రిగారితో మీటింగ్ ఏర్పాటు చేసి మమ్ములను పిలిచారు. మీటింగ్‌కు వెళ్లి నేను కాంగ్రెస్ పార్టీ తరపున ప్రధాన మంత్రిగారికి క్రస్ట్ గేట్స్‌కు పర్మిషన్ వుందని చెప్పే లెటర్‌ను ఇవ్వడం జరిగింది. ఆ లెటర్ ఎక్కడి నుంచి వచ్చిందో ఆయనకు కూడా తెలియదు, అది చూసి ఆయన అక్కడ వున్న అధికారులను పిలిచి అడగడం జరిగింది. ఆ విషయంపై మా సిఎల్‌పి నాయకులను ఆయన అభినందించడం జరిగింది. ఆ మీటింగులో ప్రధాన మంత్రితో కర్ణాటక చీఫ్ మినిస్టర్, ఇరిగేషన్ మినిస్టర్, వేరే మంత్రులు , అక్కడి అపోజిషన్ లీడర్స్, మేము పాల్గొనడం జరిగింది. మీటింగులో డ్యాము విషయంపై డిస్కషన్ జరిగిన తర్వాత మేము ఇచ్చిన లెటర్‌పై దేవెగౌడగారు స్పందిస్తూ, ఇది నాకు తెలియకుండా వచ్చిందని చెప్పి మళ్లీ దీనిపై మాట్లాడతానని చెప్పారు. ఈ ఆలమట్టి డ్యాము పెరిగితే అన్నపూర్ణగా వున్న ఆంధ్రప్రదేశ్ అంధేరీ ప్రదేశ్‌గా, ఎడారిగా మారిపోతుందని ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటనే మేము ఆరోజు కాంగ్రెస్ పార్టీ తరపున చెబుతూ ప్రొటెస్ట్ చేయడం జరిగింది. ఆలమట్టి డ్యాము ఎత్తు పెరిగితే రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు, ఆకలిచావులు జరుగుతాయని ఎంత చెప్పినా చంద్రబాబు ఆరోజు ఏమీ మాట్లాడకుండా వుంటే, మేము వారిని నిద్ర నుంచి లేపి ఢిల్లీకి తీసుకెళ్లి మాట్లాడిన తర్వాత ముఖ్యమంత్రుల కమిటీ వేయడం జరిగింది. దానికి జ్యోతిబసు గారు ఛైర్మన్‌గా వున్నారు. మిగతా కొద్ది మంది మెంబర్స్‌గా వున్నారు. స్టేట్ ఆఫీసర్స్‌ను, వాటర్ వర్క్స్ వాళ్లను, ఇరిగేషన్ సెక్రటరీని తదితరులను వెళ్లి ఆలమట్టి డ్యాము గురించి స్టడీ చేయమని చెబితే, వాళ్లను అక్కడికి రానీయమని చెబితే వాళ్లు వెళ్లలేదు. చంద్రబాబు గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు కనీసం ఒక్క సారైనా ఆలమట్టి డ్యాము దగ్గరకు వెళ్లారా? వెళ్లలేదు. ఈ ఆలమట్టి డ్యాము విషయంపై కోర్టుకు పోయింది కూడా గవర్నమెంటు తరపున కాదు. క్రిష్ణయ్య అనే బి.సి. నాయకుడు రామచంద్రరావు అనే అడ్వకేటును పెట్టుకుని కోర్టుకెళితే దాని మీద జడ్జిమెంట్ రావడం జరిగింది. అంతే గాని అప్పుడున్న ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోలేదు, కావాలంటే అధ్యక్షా, మీరు రికార్డు చూసి రివ్యూ చేయండి. ఆలమట్టి డ్యాము మీద ఎంతైతే లీగల్ ఎక్స్‌పెండిచర్ ప్రభుత్వం వాళ్లు చేశారో దాంతో ఒక చిన్న ఆలమట్టి డ్యాము కట్టగలుగుతామని మనవి చేస్తున్నాను. అక్కడ వున్న అడ్వకేట్స్‌కు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. చంద్రబాబుగారు తొమ్మిది, పది సంవత్సరాలు అధికారంలో వున్నారు. అధికారం పోయిన తర్వాత అతనికి ఏమీ తోచడం లేదు. తొమ్మిది సంవత్సరాలలో ఆయన చేయని పనికి తొమ్మిది మాసాలు కూడా అవకాశం ఇవ్వకుండా , రెండు మాసాలలోనే ఈ ఆకలి చావులకు మీరే కారణమని చెప్పడం చాలా సిగ్గుచేటని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈరోజు రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలకు, కార్మికుల ఆకలి చావులకు కారణం ఎవరంటే – దానికి చంద్రబాబు నాయుడు గారే కారణమని మనవి చేస్తున్నాను. ఆరోజు చెప్పాం, ఈరోజు కూడా చెబుతున్నాం . ఆరోజు మేము ఈ మాటంటే, మీరు అధికారంలోకి రారని చెప్పారు, కాని మేము అధికారంలోకి రావడం జరిగింది. వాస్తవాలను తెలుసుకోవడానికి ప్రజలకు సమయం పట్టింది. ఈ సమయంలో ప్రజలు తెలుసుకున్నారు . అధ్యక్షా, ఈయన చేసిన అవకతవకలు ఒక్కటి కాదు. చాలా వున్నాయి, రూ. 500 ల దొంగ నోట్లు ప్రింట్ చేయించారు .

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

కనకదుర్గమ్మ వారి నగలు దొంగతనం జరిగితే, నకిలీ నగలు చేయించి పెట్టారు, అసలు నగలు ఎక్కడికి పోయాయో అడ్రస్ తెలియదు . ఆరోజు వరంగల్‌లో ఆకలిచావులు జరిగితే సోనియాగాంధీగారు వచ్చారు. ఆనాడు ప్రైమ్ మినిస్టర్‌గా దేవెగౌడ గారున్నారు, సోనియా గాంధీ ఏమీ చేయడం లేదన్నారు. ఈ ఆలమట్టి డ్యాము పెరగడం, రాష్ట్రంలో జరుగుతున్న ఆత్మహత్యలకు కారణం చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వమని మరొకసారి మనవి చేస్తున్నాను.

*శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డిః అధ్యక్షా, ఈ సభలో మా పార్టీ మూడవ పెద్ద పార్టీ . మమ్ములను మాట్లాడ మనకుండా వేరే వాళ్లను ముందు మాట్లాడమంటే ఎలా సార్? అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల సమస్య ఎపుడు చర్చకు వచ్చినా మాజీ ముఖ్యమంత్రిగారు ఈ బాధ్యత తనది కాదన్నట్లుగా మాట్లాడతారు. చర్చకు వచ్చిన ప్రతిసారీ ఇన్ని కోట్లు ఖర్చు పెట్టాం, అన్ని కోట్లు ఖర్చు పెట్టాం, దానికి పెట్టాం, దీనికి పెట్టామని చెబుతారే తప్ప అసలు జరిగిన దాన్ని నిజాయి తీగా అంగీకరించడంలో తప్పేముంది? ఎంతసేపూ మేము ఇది పెట్టాం, ఇంత దంచాం, అంత దంచామనే లెక్క. చెబుతారే గాని వారు బుక్కిన లెక్క ఎప్పుడైనా చెప్పారా? దంచిన తెక్క చెపుతున్నారుగాని బుక్కిన లెక్క చెప్పటంలేదు.
మ.1.40

నీరు-మీరు కార్యక్రమంక్రింద ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చుచేశారు. అందులో మీరు, మీ పార్టీవారు బుక్కింది ఎప్పుడైనా లెక్క చెప్పారా? మాటమాటకీ అదే మాట్లాడవలసిన అవసరం లేదు. చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన కారణంగా రైతులు చనిపోతున్నారు. ఈ విషయం నిజాయితీగా ఒప్పుకుంటే చంద్రబాబునాయుడుగారినిగాని, వారి పార్టీవారినిగాని ఉరితీస్తారా? అందులో తప్పేముంది? మనందరం కుటుంబసభ్యులం కామా? జరిగింది ఇది. ఒక్కొక్కసారి పొరపాట్లు జరుగుతాయి. తప్పుడు ప్రయారిటీస్ కారణంగా ఇది జరిగిందనేది ఒప్పుకోక ఊరికే లొల్లి ఎందుకు? దీనిపై సభాసంఘాన్ని వేయటానికి సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రిగారి అంటున్నారు. సభాసంఘం ఎందుకు వేస్తున్నారు? మనకు ఏమీ పనిలేదా? ఈ సభకు ఏమీ పనిలేదా? ఇది అందరికి ఎరుకున్నదే కదా! కోడిగుడ్డు మీద పరిశోధనలు చేసినట్లుగా ఉంది. కోడిగుడ్డు మీద ఎందుకు పరిశోధన చేస్తున్నావని ఒకడు అంటే కోడిగుడ్డు లోపల గాలి ఉండదు, వెలుతురు ఉండదు, అయినప్పటికీ గుడ్డులో పిల్ల ఎట్లా బ్రతికి ఉందో నేను కనిపెడతానని వాడు అన్నాడట. నువ్వేమి చేస్తున్నావని రెండవ వాడిని అడిగితే నేను కూడా కోడిగుడ్డు మీదనే పరిశోధన చేస్తున్నాను, గుడుఎను పగలగొట్టుకొనే కదా కోడిపిల్ల బయటకు వచ్చేది? అసలు కోడిగుడ్డు పగలకుండా ఈ పిల్ల లోపలికి ఎట్లా పోయిందో పరిశోధ చేస్తున్నానని అన్నాడట. ఇది చాలా స్పష్టమైన విషయం. గత పదేళ్లలో రైతాంగ వ్యతిరేక పాలన ఇక్కడ జరిగింది. పాపం గత ముఖ్యమంత్రిగారికి రైతుల మీద కోపం లేదు. వారు కూడా రైతుబిడ్డే, నాకు తెలుసు. వారి ఊరిలో కూడా నాకు స్నేహితులు ఉన్నారు. వారు రైతుబిడ్డే. వారికి కొన్ని తప్పుడు సలహాలు ఇచ్చారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజి, ఆన్‌లైన్ కనెక్టివిటి, వీడియో కాన్ఫరెన్స్‌ల మీదపడి అసలు బువ్వ పెట్టే వ్యవసాయం సంగతిని మరచిపోయారు. బి.వి. మోహనరెడ్డిగారిని నమ్ముకుని ఆనాడు ఎన్.టి. రామారావుగారు మోసపోయారు. ఇప్పుడు వీరు కూడా మోసపోయారు. డబ్బాలు విప్పకముందే ఆయన చెప్పాడు. మే నెల12వ తేదీనాడు 12 గంటలకో లేక ఒంటిగంటకో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తాడని ఆయన ముహుర్తం పెట్టాడు. ఆయన జ్యోతిష్యం నమ్ముకునే పాపం వారు అట్లా చెడిపోయారు. జ్యోతిష్యం చెప్పిన ఆయనే ఓడిపోతున్న సంగతి ఆయనకు ఖబర్ లేదు. ఇన్ని చేసినా, ఇంత ఇన్ఫర్మేషన్ టెక్నాలజి ఉన్నా సాక్షాత్తు ఎనిమిది కోట్లమంది ప్రతినిధి అయిన ముఖ్యమంత్రి ముడ్డి క్రింద బాంబులు పేలేదాకా ఖబర్ లేదు. ఏమి టెక్నాలజి? ఎక్కడకు పోయింది అదంతా? కాబట్టి వారు దురుద్దేశ్యంతో చేయలేదు. చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం దురుద్దేశ్యంతో చేసిందని నేను అనటంలేదు. ప్రయారిటీస్‌ను ఎన్నుకోవటంలో, ప్రాధాన్యతా క్రమాన్ని నిర్ణయిం చుకోవటంలో ఆయన ప్రభుత్వం తప్పు చేసింది. దురుద్దేశ్యంతో చేసిందని మాత్రం నేను అనటంలేదు. గత ప్రభుత్వం ఎంచుకున్న ప్రయారిటీస్ ఈనాడు వ్యవసాయ రంగ దుస్థితికి దారితీసి ఆత్మహత్యలు తప్ప మరొక దారి లేదని రైతులు అనుకుంటున్నారు. ఊరికే ఈ సమస్యను మాటమాటకీ రానీయకుండా ఒక్కసారి మీరు ఒప్పుకుంటే సరిపోతుంది. ప్రతిసారీ దీనిపై ఈ పంచాయితీ ఎందుకు?

డా. ఎన్. జనార్దనరెడ్డి: గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారూ, మేము ఒకటి అనుకున్నాము. మన రాష్ట్రంలో రాజీవ్ పల్లెబాట, ఢిల్లీలో సోనియా బాట, ఇక్కడ మాటలు మొత్తం రోశయ్యగారికి వదిలిపెట్టారని అనుకుంటున్నాము. కాని ఈరోజు

* An asterisk before the name indicates confirmation by the Member.

ముఖ్యమంత్రిగారు నోరుతెరిచి మాట్లాడినందుకు చాలా సంతోషంగా ఉంది. సత్యనారాయణరెడ్డిగారు అన్నీ మాట్లాడారు. ఆలమట్టి ఎత్తు పెంచుతామని వారి నాయకుడు చెబుతున్నారు.

శ్రీ మందాడి సత్యనారాయణరెడ్డి: అవును ఇప్పటికీ అంటున్నాము.

డా. ఎన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, ఇప్పటికి కూడా అంటున్నారట. రెండు పార్టీల మిశ్రమ ప్రభుత్వం ఇక్కడ ఉన్నది. ఆలమట్టి ఎత్తు పెంచాలని ఇక్కడే డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో రాజశేఖరరెడ్డిగారు ఏ స్టాండ్ తీసుకుంటారో, వారికి ఏమి సమాధానం చెబుతారో చెప్పాలి. మా ముఖ్యమంత్రిగారు ప్రయాణిస్తుంటే బాంబులు పేలాయని అన్నారు. ఒకొక్కసారి జరుగుతుంటాయి. ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీగారు ఉన్నప్పుడు ఆమె సొంతవారే ఆమెను చంపారు. అటువంటివి జరుగుతాయి. అటువంటి సంఘటనలను తీసుకుని మొత్తం ఫెయిల్ అయినదని అనటం సరికాదు. ఇంటలిజెన్స్ ఫెయిల్యూర్ కొంత ఉండి ఉండవచ్చు. ఫెయిల్యూర్ లేదని మేము అనటంలేదు. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఓల్డ్‌సిటీలో 300 మందిని ఊచకోత కోశారు. అవన్నీ జరుగుతాయి. అటువంటివి జరగకుండా ఉండవు. మూడు వేలమంది, మూడు వేలమంది అని ఊరికే అరిగిపోయిన రికార్డ్ మాదిరిగా అనకుండా ఈ సభ ముగిసే లోపు ఆ మూడు వేలమంది లిస్ట్ సభ ముందు ఉంచుతారా అని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె. రత్నాకరరావు(బుగ్గారం): అధ్యక్షా, ఒక్కటే నిమిషం తీసుకుంటాను. ఎక్కువసేపు మాట్లాడను. గత శాసనసభకు మేము వచ్చినప్పుడు సభలోకి రాకముందు మా నాయకుడు డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు సభలో ఒక్క మాట కూడా మాట్లాడవద్దని చెప్పారు. ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలి కాబట్టి దాదాపు 6 మాసాలదాకా ఎవ్వరూ మాట్లాడవద్దని చెప్పారు. మేము దానికి కట్టుబడి ఉన్నాము. ఇప్పుడు 60 రోజులు కూడా కాలేదు. అధ్యక్షా, ఇప్పుడు వీరు ఎన్ని నిందలు మోపుతున్నారో చూస్తున్నారు. అధ్యక్షా, ఒక్క మాట చెబుతాను. గతంలో చంద్రమోహనరెడ్డి, బియ్యంరెడ్డిగార్లు ఇద్దరూ రాజశేఖరరెడ్డిగారు లేచి నిలబడి మాట్లాడితేనే కలెబెట్టేవారు. ఈ కలెబెట్టే కార్యక్రమం అప్పుడు ఆ ఇద్దరు మంత్రులు చేశారు. ఇప్పుడు కూడా అదే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఇది మంచి సాంప్రదాయం కాదు. బియ్యంరెడ్డిగారు ఏదో చెబుతున్నారు. వారి ఇంట్లో బియ్యం బస్తాలు వేసుకున్నారు. ఫర్నిచర్ తీసేసి అన్నీ బియ్యం బస్తాలే వేసుకున్నారు. అధ్యక్షా, పండుకోవటానికి కూడా బియ్యం బస్తాలే వాడుతున్నారు. ఈరోజు వారు ఇక్కడకు వచ్చి ప్రతి నిమిషానికి ఒకసారి మాట్లాడుతున్నారు. బియ్యం మంత్రి, బియ్యం మంత్రి అని ఇంతమంది అన్నప్పటికీ ''బర్రె మీద వానపడ్డట్లుగా'' ఉంది. అందులో ఎటువంటి ఫరక్ లేదు. దయచేసి ఇప్పటికైనా సాంప్రదాయాలను కాపాడాలని, మంచిగా మాట్లాడే ఆలోచన చేయమని వారికి నమస్కారాలు చెబుతూ తెలియచేస్తున్నాను.

(అంతరాయం)

ఛైర్మన్: దయచేసి ఒకరు మాట్లాడండి. అల్లరిపెడితే ఏమి తెలుస్తుంది? దయచేసి మీరంతా కూర్చోండి.

డా. ఎన్. జనార్దనరెడ్డి: పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

శ్రీ ఎమ్. సత్యనారాయణరెడ్డి: అధ్యక్షా, .................(అంతరాయం)

మ.1.50

డా. యన్. జనార్థన రెడ్డి : అధ్యక్షా, మీరు కూడా మా జిల్లా నుండి వచ్చారు.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

( అంతరాయం )

డా. యన్. జనార్థన రెడ్డి : నేను కూడా పాయింట్ ఆఫ్ ఆర్డర్ మీదే వున్నాను నర్సింహయ్య గారు. అధ్యక్షా,ఇచ్చట 284 పర్సనల్‌గా వారు మాట్లాడడం ఎందుకు, నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ మీదే మాట్లాడుతున్నాను. నేను కూడా వరుసగా మూడవసారి సభకు ఎన్నికయ్యాను. గతంలో ఒకసారి ఎన్నికయ్యాను. ఈ రోజున పెద్దలు రత్నాకర్ రావు గారు మాట్లాడుతూ నన్ను ఏదో బియ్యం మంత్రి, బియ్యపు రెడ్డి అని అంటున్నారు.

ఛైర్మన్ : మిమ్ములను అని ఎందుకు అనుకుంటారు.

డా. యన్. జనార్థన రెడ్డి : అధ్యక్షా, దానిలో క్లియర్‌గా వుంది. ఘడియ, ఘడియకూ అంటే అర్థం చేసుకోలేనంతగా ఎవరూ లేరు. ఈ రోజున ముఖ్యమంత్రి గారు కూడా సభలో వున్నారు. ముఖ్యమంత్రిగారిని ఒక్కటే కోరుతున్నాను. నా నియోజక వర్గములో ఒకవేళ పనులు జరిగి ....

( అంతరాయం )

అధ్యక్షా, ఒక్క మాట వినండి. నా నియోజక వర్గములో జరిగిన ప్రతి పనినీ పర్యవేక్షించమని, వెరిఫై చేయించమని ప్రభుత్వానికి చెప్పాను. పనిచేసిన మా కార్యకర్తలకు డబ్బు ఇవ్వవలసి వుంటే, ఇవ్వమని చెప్పాను. నేను నిన్న కూడా వెరిఫై చేయించాను. నాగర్ కర్నూల్ నియోజక వర్గములో 10 నుండి 20 శాతం తక్కువ పేమెంట్ చేయించారు. మీరు కూడా ఈ రోజున మా జిల్లా నుండి వచ్చిన శాసనసభ్యులు. ఏమైనా నా జిల్లాలో పొరపాట్లు జరిగివుంటే శిక్షించమని చెప్పండి. ఆ రోజున నాకు ఈ పేరు పెట్టింది ఎవరంటే ఆ రోజున ప్రతిపక్షంలో కూర్చున్న రాజశేఖర్ రెడ్డి గారు. నేను ఆ రోజునే చెప్పాను మిమ్ములను బాంబుల రెడ్డి అనాలా లేక రాజశేఖర్ రెడ్డి అనాలా అని అన్నాను. ఈ రోజున వారు ఈ సభలో ఈ విధంగా మాట్లాడుతుంటే మేము ఎందుకు ఒప్పుకుంటామని మిమ్ములను అడుగుతున్నాము. ఈ రోజున ఆయనను బాంబుల రెడ్డి అని పిలవాలా, లేక రాజశేఖర్ రెడ్డి అని పిలవాలా? నేను అవినీతి ఎక్కడా చేయలేదు. అధ్యక్షా, ఆ విధంగా అంటే మీరు ఊరుకుంటారా? నేను ఒక డాక్టర్‌గా రోజూ కొన్ని వందల మంది పేషెంట్స్‌ను చూసి పేద ప్రజలకు ఉచితంగా సేవ చేశాను. ఈ రోజున పెద్దలు రత్నాకర్ రావు గారు మాట్లాడుతుంటే నా హృదయం గాయపడుతున్నది. నేను ప్రజలకు ఉచితంగా సేవ చేశాను. రోజుకు ఒక్క జొన్నరొట్టె మాత్రమే నేను తింటాను. అడవులకు వెళ్లినా నాకు జరుగుతుంది. నేను ఒక మంచి కుటుంబం నుండి వచ్చాను. దానాలు చేసేటటువంటి కుటుంబం నుండి వచ్చాను. నేను ఎక్కడా అవినీతి చెయ్యలేదు. నా జీవితం ఒక మంచి రికార్డుగా వుంది. మీ ముఖ్యమంత్రిగారు వారి తోటకు రోడ్డును వేసుకున్నారు. బియ్యం డబ్బుతో తోటకు రోడ్డును వేసుకున్నారు. నేను ఆ విధంగా కూడా వేసుకోలేదు. కాని నేను ఆయనను బియ్యపు రెడ్డి అని అనలేదు. కాని వారు నన్ను ఆ విధంగా ఎందుకు మాట్లాడుతారు? దయచేసి రత్నాకర్ రావు గారికి, సభ్యులకు విజ్ఞప్తి చేసేదేమిటంటే ఏదైనా పొరపాటు నా వలన జరిగితే, నా ప్రమేయం వున్నట్లయితే ఏ శిక్షకైనా నేను సిద్ధంగా వున్నాను. ఇక నన్ను బియ్యపు రెడ్డి అంటే నేను సహించను. ఆ విధంగా నన్ను అంటే వాళ్ల నాయకుడిని కూడా బాంబుల రెడ్డి అని పిలుస్తామని చెప్పి మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ క్రింద నా సబ్‌మిషన్ ఏమిటంటే దయచేసి సభ్యులందరూ గమనించాలని నా విజ్ఞప్తి. పెద్దలు రత్నాకర్ రావు గారు మాట్లాడినటువంటి మాట, ఉదహరించినటువంటి మాట ఆ పేరు వున్న శాసనసభ్యులు 294 మందిలో లేరు. నాకు ఇప్పుడు ఏమీ అర్థం కాలేదు. "" A Member may with permission of Speaker make a personal explanation although there is no question before the House, but in this case no debatable matter may be brought forward " నా సబ్‌మిషన్ ఏమిటంటే ఇక్కడ మాట్లాడిన పెద్దలలో ఎవరో, ఏదో నిక్‌నేమ్ పెట్టుకొని that left to them only కాని అనవసరంగా ఒక గౌరవప్రదంగా వున్నచోట ఇక్కడ పేరు పెట్టి రత్నాకర్ రావు గారిని మీరు ఏదేదో అన్నారు. మిమ్ములను పేరు పెట్టి ఎవరైనా, ఏదైనా అంటే వినడానికైనా సొంపుగా వుండేది. ఇది ఎవరి పేరు పెట్టి, ఎవరికి సంబంధించి రత్నాకర్ రావు గారు ఈ విధంగా అన్నారో ఇది ఉచ్చరించడానికి నేను సిద్ధముగా లేను. ఫలానా వ్యక్తి బియ్యపు రెడ్డి అని పేరు చెప్పలేదు. నా బాధ ఏమిటంటే గుమ్మడి కాయల దొంగ ఎవరంటే భుజాలు దులుపుకోకండి. మీ నీతి, నిజాయితీ గురించి ఎవరూ శంకించలేదు. మిమ్ములను అవమానపరచడానికి ఎవరూ సిద్ధముగా లేరు. సభా సమయం వృథా కాకుండా చూడండి. అనవసరమైన ఎట్రిబ్యూషన్స్ చేయవద్దని నా మనవి.

డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, మిత్రుడు జనార్థన రెడ్డి గారు బాగా హర్ట్ అయినట్లుగా ఫీలింగ్ ఇచ్చారు. వారి పాతివ్రత్యాన్ని నిరూపించుకోడానికి రేపు జ్యుడీషయల్ కమిటీ వేసే కార్యక్రమం వుంది. ఆ కమిటీలో ప్రత్యేకమైన రిఫరెన్స్ కూడా పెడదాము.

( అంతరాయం )

ఈ హౌస్ హుందాతనాన్ని నిలబెట్టండి. ఆయన పాతివ్రత్యాన్ని నిరూపించేందుకు తప్పకుండా terms of reference ÌZ with specific reference to the allegations against so and so వాటికి సంబంధించిన ప్రత్యేకమైన ఎంక్వయిరీ చేయమని కూడా terms of referenceలో చెప్పాము. దానికి ఏమీ ఇబ్బంది లేదు. మరి ఆయన డైరెక్ట్‌గానో, ఇండైరెక్ట్ గానో నా గురించి మాట్లాడారు. నేను దాని గురించి ఏమీ మాట్లాడదలచుకోలేదు. After all I only believe మహాత్మా గాంధీ లాంటి వారిని చూసి మనం నేర్చుకోవలసిందేమిటంటే .....

( అంతరాయం )

మీలాంటి వారో, మాలాంటి వారో 10సార్లు పుట్టినా ఆ లెవెల్‌కు పోలేము. We cannot go to that level. వారు చెప్పిన మాటలు కొంచెం కాకపోయినా కొంచెమైనా ఫాలో చేయడం నేర్చుకోవాలి, అంతే. మహాత్మా గాంధీ గారు అన్నారు My life is my message అని. అధ్యక్షా, ఆయన లెవెల్‌కు మళ్లీ పదిసార్లు పుట్టినా పోలేము కాని ఒక్కటేమిటంటే నేను కూడా ఎంతో కొంత ఫాలో కావాలనే ప్రయత్నం అయితే వుంది. నా సొంత తండ్రిని చంపిన వారు, చంపిన మూడవరోజునే వారు ముఖ్యమంత్రితో ఫోటోలు తీయించుకున్నా నేను ఏమీ మాట్లాడలేదు. దాని గురించి అసెంబ్లీలో కూడా ఎక్కడా నేను ఏమీ మాట్లాడలేదు. దాని తరువాత 5,6 సార్లు కోర్టులో కేసు జరిగి, వారు అధికారంలో వుండగానే కోర్టులో కేసు వీగిపోయిందంటే ఆ అడ్మినిస్ట్రేషన్ ఎంత చక్కగా ప్రాసిక్యూషన్‌లో వ్యవహారాలు జరిగాయో తేటతెల్లం అయింది. అయినా ఈ కేసు వీగిపోయిన తరువాత కూడా వాళ్లు ఆనందముగా తిరుగుతున్నారు. నేను వేరే ఆలోచన చేసే వాడిని అయితే ఈ విధంగా జరిగి వుండేదా? లేదా? చట్టమో, న్యాయమో, దేవుడో, దెయ్యమో, భక్తి అనే విషయాలు తప్ప నాకు కక్షలు లేవు అని చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలు. ఆయన మాట్లాడిన దానికి, వేరే దానికి నేను ఎప్పుడూ తలచుకోలేదు.

( అంతరాయం )

ఛైర్మన్ : మీరు కూర్చోండి జనార్ధన రెడ్డి గారు. I am not permitting.

డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారు : అధ్యక్షా, ఆల్మట్టి డ్యాం విషయంలో 509 లెవెల్ కాకుండా 519 లెవెల్ వరకు కర్నాటక రాష్ట్రం వాళ్లు కట్టడానికి, అటువంటి అవకాశాలు ఇవ్వడానికి కారణం ఎవరు? ఏవిధంగా జరిగింది అనే విషయంలో జనార్ధన రెడ్డి గారు, కన్నా లక్ష్మీనారాయణ గారు చాలా విశదంగా చెప్పారు. నేను ఆ డీటైల్స్‌కు పోకుండా ఒక్కటి చెప్పదలచుకున్నాను. ఒక ప్రక్కన ఆల్మట్టి డ్యాం కడుతుంటే, అది కట్టిన తరువాత కూడా కృష్ణా డెల్టాకు నీళ్లు వచ్చే దానికి చాలా ఇబ్బందిగా వుంది. I am not going into any other thing. అయినప్పటికీ కూడా ఆల్మట్టిని కడుతున్నా వారు కనీసం ఆ సమయంలోనైనా పులిచింతల కట్టాలనే ఆలోచన ఇంతకు ముందు వున్న ప్రభుత్వానికి కలుగలేదు.

మ.2.00

అధ్యక్షా, సేద్యపు నీటి రంగానికి, వ్యవసాయ రంగానికి వాళ్లు తక్కువ ప్రాధాన్యత చూపించారు. ఇది ఒక చిన్న మచ్చుతునక మాత్రమే, ఇంకా చాలా ఉన్నాయి. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది, సోనియా గాంధి గారు అధ్యక్షత వహించారు, ఆమెతో ఎందుకు చెప్పలేదని వారు అన్నారు. గతంలో దేవగౌడ గారు ఉన్నప్పటికీ కర్నాటకను నిలువరించలేకపోయారనే విషయాన్ని చాలా సార్లు చెప్పాను. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహబూబ్ నగర్, కర్నూలు జిల్లాలకు సంబంధించిన శాసనసభ్యులు ఇదే నీటికి సంబంధించి గొడవ పడితే దానిని వారు నివారించలేకపోయారు. కత్తులు పట్టుకొని యుద్ధానికి వెళ్లారు కాని ఆ సమస్యను నివారించలేకపోయారు. Water is a very sensitive issue. నేను ఎవరిని తప్పు పట్టడం లేదు. నీళ్ల గురించి పోయిన సంవత్సరం సమస్యను మనం చూశాం. అనంతపురం జిల్లాలో రాయదుర్గంలో అన్నదమ్ములు నీళ్ల కోసం కొట్టుకుని చంపుకున్నారు. ఈనాడు నీళ్లు ఇవ్వదగిన పరిస్థితి ఉందని ఆ ప్రభుత్వానికి తెలుసు. ప్రాజెక్టులు నిండుతున్నాయి. 10 టి.యం.సిల నీళ్లు ఇవ్వదగిన పరిస్థితి ఉన్నప్పటికీ రైతు సంఘాల నుండి అబ్జక్షన్స్ వస్తున్నాయి కాబట్టి వాళ్లు ఇవ్వలేమంటున్నారు. దేవుడు దయతలచి ఆల్మట్టి నిండిన తరువాత కాని మనకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదని అర్ధం అవుతుంది. కాబట్టి ఇక్కడ సోనియా గాంధి గారు పేరు మరొకరి పేరు తీసుకురావలసిన అవసరం లేదు. రాష్ట్రానికి సంబంధించిన ఇంట్రస్ట్‌లో ఈ రాష్ట్రానికి సంబంధించిన అన్ని పార్టీల యొక్క అభిప్రాయం ఒకటిగానే ఉంటాయి కాని ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది, అక్కడ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కదా అని వాళ్ల ఇంట్రస్ట్స్ పక్కన పెట్టి మనకు చేస్తారు అనుకోవడం అనవసరం. దీనిగురించి గడచిన పది సంవత్సరాలలో చాలాసార్లు మాట్లాడుకున్నాం.

అధ్యక్షా, నీరు, మీరు గురించి వారు చెప్పారు. దానికి 3200 కోట్లు ఖర్చు చేసామని చెప్పారు. అంత డబ్బు ఖర్చు పెట్టినప్పుడు ఏ మేరకు భూగర్భజలాలను పైకి వచ్చాయి, బయటకు ఎంతమేరకు కనబడుతున్నాయి? నిజంగా డబ్బు సక్రమంగా వినియోగించినట్లయితే ఇంత అన్యాయం జరిగి ఉండేది కాదు కదా! సూసైడ్స్ గురించి మాట్లాడారు. పవార్ గారు స్టేట్‌మెంట్ కాని అంతకు ముందు జూలై 25న అద్వాని గారు ఇచ్చిన స్టేట్‌మెంట్స్ కాని బై అండ్ లార్జ్ అన్ని రాష్ట్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్ట్స్ మేరకే సమాచారం ఉంటుంది. ఆ రోజు అద్వాని గారు ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం a total number of 541 suicides by farmers were reported from 2000 to 2002. District-wise details are given below- అన్నారు. రెండు సంవత్సరాలలో ఐదు వందల పైచిలుకు ఆత్మహత్యలు జరిగాయి. అది వాళ్లు ఒప్పుకున్నదే. ప్రతి నాలుగు ఆత్మహత్యలు చేసుకున్న రైతులలో మూడు ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిన వాళ్లు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆత్మహత్యలు ఐదు వేలు జరిగాయా, మూడు వేలు జరిగాయా, రెండు వేలు జరిగాయా, ఒకటి జరిగిందా అనే

విషయానికి వస్తే, మళ్లీ ఇప్పుడే వారు క్లారిఫికేషన్స్ అడిగినప్పుడు కూడా  అన్నారు.  కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం, ఇక ఆత్మహత్యలు జరగడానికి వీలు ఉండదన్నా ఎందుకు జరుగుతున్నాయని వారు అన్నారు.  ఇది ఒక ప్రయత్నం మాత్రమే!  రైతుల కోసం ఉన్న ప్రభుత్వమని,  రైతుల ఆలోచనా విధానాలు మారాలని, ధైర్యంగా ఉండడని, అధైర్యపడొద్దని  అంటే వారికి ఈ ప్రభుత్వం అండ ఉందని అర్థం. అంతేకాని, ఆత్మహత్యలు జరగడానికి వీలు లేదంటే, నా దగ్గర ఏమైనా మ్యాజిక్ వ్యాపడ్  ఉందా? మంత్ర దండంతో తిప్పితే ఆగిపోతాయా?  ఎన్నో రోజుల నుండి వచ్చిన పాప ఫలం.  మేము తెల్ల వాళ్ల గురించి, తెల్ల తోలు ఉన్న వారి గురించి లెక్కలేనట్లు ఉన్నామని  అంటున్నారు.  బయట దేశాల గురించి ఎక్కువ ప్రాధాన్యతలు ఇచ్చారనే విషయాన్ని క్యాజువల్‌గా రిఫర్ చేసాము తప్ప  మరొకటి కాదు.  I have got no disrespect for anyone.   ఏ దేశానికి సంబంధించి డిస్‌రెస్పెక్ట్ కాని మరొకటి కాని మాకు లేదు.

అధ్యక్షా, ప్రాధాన మంత్రి గారు రాష్ట్రానికి వచ్చారు కదా ఏమి జరిగిందని వారు అడిగారు.  కేంద్రప్రభుత్వం నూటికి నూరు పాళ్లు రైతుల బాష మాట్లాడుతున్నారు. నూటికి నూరు పాళ్లు భారతదేశంలో గ్రామాల భాష మాట్లాడుతున్నారు. ప్రధాన మంత్రి గారు ఇక్కడికి వచ్చారు,చూసారు ఏమి చేసారని అడిగారు.   Agriculture is a national priority  అని చెప్పడం జరిగింది. కేంద్ర బడ్జెట్ 2004లో  కొన్ని ప్రధానమైన అంశాలు  చెబుతున్నాను.  రైతు రుణాలు మూడేళ్లలో రెట్టింపు, తక్కువ వడ్డీకి రుణాలు, వ్యవసాయ పరిశోధనకు వెయ్యి కోట్ల రూపాయలు అంటే  ప్రొడక్టివిటి పెంచడం కోసం ఇంకొక రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కి, సేద్యపు బీమాకి కొత్త రూపు,  వ్యవసాయ మరియు పశు సంపద పై బీమా, ఆహార  ఎరువుల సబ్సిడీ బీమా, ట్రాక్టర్స్ పై ఎక్సైజ్ సుంకం రద్దు, ఫార్మ్స్ అండ్ పౌల్ట్రీ రంగాలకు బీమా సౌకర్యం, సహకార బ్యాంకింగ్ పై టాస్క్ ఫోర్స్ ఏర్పాటు, హార్టికల్చర్ మిషన్ ఏర్పాటు, జాతీయ నీటి అభివృద్ధి ప్రాజెక్టుకు వెయ్యి కోట్లు, దేశ వ్యాప్తంగా నీటి అభివృద్ధి పథకాలు, ఐదు జిల్లాలలో నీటిపారుదల పైలేట్ ప్రాజెక్టులకు వంద కోట్లు, వ్యవసాయ పరికరాల సత్వర నీటిపారుదల అభివృద్ధి పథక బహిష్కరణ కోసం 2800 కోట్లు, వాతావరణ బీమా పథకం, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి క్రింద 8 వేల కోట్ల రూపాయల కార్పస్ ఫండ్ ఏర్పాటు, వ్యవసాయాదారిత పరిశ్రమలకు పన్ను రాయితీ. Actually it is an irrigation benefit programme.

(అంతరాయం)

అధ్యక్షా, ప్రాధాన మంత్రి గారు వచ్చారు కదా, ఏమి చేసారని ప్రతిపక్ష నాయకులు అన్నారు.  అన్నింటికీ ప్యాకేజీలు ఇచ్చారు, మీకు ప్యాకేజీలు రాలేదు అన్నారు. ప్యాకేజీలు అవసరం లేదని చెబుతున్నాను.  మాకు కావలసింది గోదావరి నదీ జలాల మళ్లింపు కోసం  మాకు చాలా పెద్ద ఎత్తున  ప్రాజెక్టులు ఉన్నాయి. 20 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులు.   అప్పులు తీసుకోడం పెద్ద కష్టమేమి కాదు.  మేము ఆ ప్రాజెక్టుల కోసం ప్రత్యేకంగా అప్పులు తీసుకోవడానికి  పర్మిషన్  అడగడం జరిగింది,  దానికి ఒప్పుకున్నారు. 100 శాతం చేస్తామన్నారు. ఇంత ధైర్యంగా చెబుతున్నానంటే,  కేంద్రంలో ఒక రైతు ప్రభుత్వం ఉంది, గ్రామాలను ముందుకు  తీసుకురావాలనే ప్రభుత్వం ఉంది.

మ.2.10

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. మన్‌మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా, సోనియా గాంధీగారి ఆధ్వర్యంలో  ప్రభుత్వం జరుగుతోంది. కాబట్టి ధైర్యంగా చెప్పగలుగుతున్నాను. ప్రతిపక్షనాయకులు గారు అన్నారు. ఒక జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చెయ్యాలని అన్నారు. రెండు ఆప్షన్స్ ఇచ్చాము. హౌస్ కమిటీ లేదా జ్యుడిషియల్ కమిషన్. We will appoint a Judicial Committee to go into the details of total number of farmer related suicides in the past two years in the State.  గడచిన రెండు సంవత్సరాలలో ఎంత మంది రైతులు ఆత్మహత్యచేసుకున్నారు అందుకు అగ్రి రిలేటెడ్ కారణాలా, అదే విధంగా గడచిన 7, 8 సంవత్సరాల నుంచీ ఈ రోజు వరకూ కూడా ఎన్ని జరిగాయి, నెంబర్ ఎస్టాబ్లిష్ చెయ్యడం, రీజన్స్ ఎస్టాబ్లిష్

చెయ్యడం, ఎందుకు ఆత్మహత్యలు చేసుకున్నారు, కారణాలు ఏమిటి అనేది కూడా స్పెసిఫిక్ రిఫరెన్స్‌గా ఉంటుంది. ఆత్మహత్యలు చేసుకోడానికి తెలుగు దేశం పార్టీ కారణమా లేక ఈ నాడున్న కాంగ్రెస్ పార్టీ కారణమా అనేది కూడా టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లలో పెడతాము. అదే కాక, ఈ కమిషన్ కాకుండా, ఒక ఎక్స్‌పర్ట్ కమిషన్ ఆన్ అగ్రికల్చర్ ఏర్పాటు చేస్తున్నాము. దానిలో ఎక్స్‌పర్ట్స్ ఉంటారు. ఆత్మహత్యలు చేసుకున్న వాటి గురించి కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ కూడా చూస్తారు. మళ్లీ మళ్లీ అటువంటివి జరగకుండా ఉండడానికి ఏ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అనే విషయంలో సరైన పాజిబుల్ కారణాలతో పాటు, ఏ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి, పరిష్కారం ఆలోచించాలి అనే విషయాలలో డీటెయిల్డ్‌గా ఎనలైజ్ చెయ్యడానికి, రిపోర్ట్ ఇవ్వడానికి Expert Commission on Agricutlure consisting of farm experts and Ryot Sangham Representatives రైతు సంఘాల ప్రతినిధులను కలిపి , ఏర్పాటు చేస్తాము. అల్టిమేట్‌గా ఈ రాష్ట్ర ప్రభుత్వం నూటికి నూరు శాతం గ్రామాలలో అర్థికి వ్యవస్థ బాగు చెయ్యడానికి పూర్తి స్థాయిలో కట్టుబడి ఉంది. గ్రామాలు బాగు పడిన రోజునే రాష్ట్రం బాగుపడుతుంది. దేశం బాగు పడుతుంది అనే సంపూర్ణ విశ్వాసం, నమ్మకం మాకు ఉంది. 70 నుండి 80 శాతం మంది గ్రామాలలో నివసిస్తున్నారు. ఆర్థికంగా ఇబ్బంది పడితే ఓర్చుకునే పరిస్థితి దేశానికీ, నాగరిక సమాజానికి ఉండకూడదు. పెర్ క్యాపిటా ఇన్‌కం పట్టణాలలో ఉన్న దానిలో సగం కూడా గ్రామాలలో లేదు. ఇందుకు మనందరం సిగ్గుపడాలి. ఈ పరిస్థితుల నుంచి తప్పకుండా రాష్ట్ర ఆర్థిక విధానాలు, స్థితిగతులు మారుస్తామనే విషయం చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్: సభ రేపు ఉదయం గం. 8.30 వరకూ వాయిదా వేస్తున్నాను.

( సభ తిరిగి 13.7.2004 ఉదయం గం.8.30 నిమిషములకు సమావేశమగుటకు గాను మధ్యాహ్నం గం.2. 02 నిమిషములకు వాయిదా పడినది.)